మన సమగ్ర **ప్రజావాణి** తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 27.07.2026 | సంపుటి : 01 | సంచిక : 206 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 27.07.2026 | Volume : 01 | Issue :206 | Pages : 12 | Cost : 2/- |



Wanted Reporters

తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా

విలేఖరులు కావలెను

( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )

Ph: 9440032006


# దేశ భవిష్యత్‌కు యువశక్తే పునాది

## - జై జవాన్ - జై కిసాన్ -జై యువ అని నినదించండి

**● లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తి వయస్సు 21 ఏండ్లకు తగ్గించాలి ● తీర్మానాన్ని ఉభయ సభల్లో అమోదించి కేంద్రానికి పంపిస్తాం ● ఢిల్లీ ఉద్యమ బాధిత కుటుంబాలకు సాయం అందించాలి : జాతీయ మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, జూలై 26:** యువశక్తే దేశ భవిష్యత్‌కు పునాదిగా నిలుస్తుందని, అందుకే 'జై జవాన్ – జై కిసాన్ – జై యువ' అని నినదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్ నిర్మాణంలో యువతను మరింత భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభ్రిపాయపడ్డారు. శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తుల కనిష్ఠ వయోపరిమితి ని 25 ఏండ్ల నుంచి 21 ఏండ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. జాతీయ మీడియా ప్రతినిధులు ఆదివారం హైద రాబాద్‌లో ఆయనను కలిసిన సందర్భంలో పలు విషయాల పై స్పందించారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో నాయకత్వ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్న యువతకు, అదేస్థాయిలో రాజకీయ వ్యవస్థలోనూ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇటీవల నిర్వహించిన సీబీఎస్ఈ, నీట్, నెట్ తదితర జాతీయ స్థాయి పరీక్షల మిగతా2లో...

# వీర జవాన్ల త్యాగం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం: ప్రధాని మోడీ



**హైదరాబాద్, జూలై 26:**కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు ఘన నివాళులర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ప్రధాని మోడీ స్పందించారు. "కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారతదేశాన్ని రక్షించడంలో మన వీర సైనికులు చూపిన అసాధారణ ధైర్యసాహసాలకు, అంకితభావానికి దేశం యావత్తూ కృతజ్ఞతలు తెలుపుతోంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ మిగతా2లో...

# కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి బాధ్యతల స్వీకారం



**న్యూఢిల్లీ, జూలై 26:** కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. నీట్ పేపర్ లీక్ కు వ్యతిరేకంగా 36 రోజులుగా విద్యార్థుల చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామా చేసిన కాసేపట్లోనే ప్రహ్లాద్ జోషికి ఈ శాఖను అప్పగించారు. ఆదివారం బాధ్యతలు మిగతా2లో...



# బాలకృష్ణను పరామర్శించిన బాబు..

**హైదరాబాద్, జూలై 26:** నగరంలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఎఐజి) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రముఖ నటుడు, హిందూపురం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణను ఎపి సిఎం చంద్రబాబు ఆదివారం పరామర్శించారు. గత వారం సినిమా షూటింగ్‌లో గాయపడిన బాలకృష్ణకు మిగతా2లో...

# కొమురవెల్లిలో రైల్వే హాల్ట్ స్టేషన్

**● ప్రారంభించిన కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి ● వచ్చే ఏడాది కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభం ● ట్రిపుల్‌ఆర్‌పై త్వరలోనే మోడీ శుభవార్త ● హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**




# సర్ ఫారం తిరిగివ్వకుంటే ఓటు గల్లంతే!

**ఎన్యూమరేషన్ పత్రాల పూరింపులో ఇక్కట్లు**

**కొనసాగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియ**

**శాశ్వత వలస, మరణించిన వారి ఓట్ల తొలగింపు**

**ఆగస్టు 3లోగా పూర్తి చేసేందుకు ఈసీ కసరత్తు**



**హైదరాబాద్, జూలై 26:** ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి ఎన్నికల సంఘం నియమించిన బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓ) తిరిగివ్వకుంటే ఓటు గల్లంతు కానుంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఫారాల పూరింపును కొంత సడలించింది. వివరాలు నింపేందుకు ఏవైనా సమస్యలున్నట్లయితే కేవలం మూడో మిగతా2లో...



# ఆదిలాబాద్ ఎయిర్‌ఫీల్డ్‌కు గ్రీన్ సిగ్నల్

**రూ.2,278.14 కోట్లతో 2,009.23 ఎకరాల్లో ఏర్పాటు :**

**ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**హైదరాబాద్, జూలై 26:** ఉత్తర తెలంగాణకు గేమ్‌చేంజర్‌గా మారనున్న ఆదిలాబాద్ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌కు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా పరమైన అనుమతి ఇచ్చిందని రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రూ.2,278.14 కోట్లతో నిర్మించనున్న ఎయిర్‌ఫీల్డ్‌కు అవసరమైన 2,009.23 ఎకరాల భూమిని సేకరించనున్నట్టు పేర్కొన్నారు. ఇందులో 1,609.23 ఎకరాలు భారత వైమానిక దళం (ఐఏఎఫ్) అవసరాల కోసం, 400 ఎకరాలు సివిల్ ఏవియేషన్ ఎన్‌క్లేవ్, ఎంఆర్ఓ కార్గో టెర్మినల్, హ్యాంగర్లు, భవిష్యత్ విస్తరణ అవసరాల కోసం కేటాయించనున్నట్టు మిగతా2లో...

# రానున్న 3 రోజుల్లో తెలంగాణలో విస్తారంగా వర్షాలు..



**హైదరాబాద్,జూలై 26:** వాయవ్య బంగాళాఖాతం దానికి ఆనుకొని ఉన్న ఉత్తర ఒడిశా–పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాలపై ఏర్పడిన అల్పపీడనం ఆదివారం వాయుగుండంగా మారిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల మిగతా2లో...




# ఇది ఆరంభమే...

**ఈ పోరాటం ఇక్కడితో ఆగిపోదు**

**బొద్దింకలు శాంతియుతంగా ఉద్యమించాయి**

**అండగా ఉన్న వారందరికీ ధన్యవాదాలు : సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే**

# ఆరోగ్య రంగానికి ప్రధాని మోడీ పెద్దపీట: రాంచందర్ రావు



**హైదరాబాద్, జూలై 26:**ఆరోగ్య రంగానికి ప్రధాని నరేంద్ర మోడీ పెద్ద పీట వేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. వైద్యులు సమాజానికి అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, రోగికి చేసే వైద్యం ఒక వ్యక్తికే కాకుండా సమాజానికి, దేశానికి చేసే సేవగా భావించాలని ఆయన తెలిపారు. బిజెపి డాక్టర్స్ సెల్ మిగతా2లో...

# దేశ భవిష్యత్‌కు యువశక్తే పునాది

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణలో తలెత్తిన సమస్యలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు, వారి కుటుంబాల ప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆందోళనల సందర్భంగా నమోదైన కేసులను సమీక్షించడంతో పాటు నష్టపోయిన కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. నేటి యువత 21 ఏండ్ల వయస్సులోనే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా సేవలందిస్తోందని, స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు నిర్వహిస్తోందన్నారు. ప్రపంచస్థాయి సంస్థలకు సైతం నాయకత్వం వహిస్తోందని వెల్లడించారు. సాంకేతిక, పరిపాలనా, వ్యాపార రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్న యువతకు చట్టసభల్లోనూ తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18 ఏండ్లకు తగ్గించిన విషయాన్ని, 73వ, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయస్సును 21 ఏండ్లకు సవరించిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు. అదే స్ఫూర్తితో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయస్సును 25 నుంచి 21 ఏండ్లకు, శాసనమండలి, రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయస్సును 30 నుంచి 25 ఏండ్లకు తగ్గించాలని ప్రతిపాదించారు. ఈ అంశంపై సమగ్ర చర్చ నిర్వహించేందుకు ఆగస్టు నెలలో తెలంగాణ శాసనసభ, శాసనమండలి సంయుక్త సమావేశాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. అన్ని రాజకీయ పక్షాల అభిప్రాయాలను స్వీకరించిన అనంతరం పోటీ వయోపరిమితి తగ్గింపును కోరుతూ అధికారిక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన, పార్లమెంట్ సీట్ల పెంపుదల, మహిళా రిజర్వేషన్ వంటి అంశాలతో పాటు ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయోపరిమితి తగ్గింపు అంశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత పాత్రను మరింత విస్తరించడం దేశ

# కొమురవెల్లిలో రైల్వే హాల్ట్ స్టేషన్

**కొమురవెల్లి, జూలై 26:**తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మోడీ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి తెలిపారు. ఆదివారం కొమురవెల్లి పుణ్యక్షేత్రంలో రైల్వే హాల్ట్ స్టేషన్‌ను కిషన్‌రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇది ఒక చారిత్రాత్మకమైన ఘట్టమన్నా రు. రెండేండ్లలో ఈ స్టేషన్‌ను నిర్మించి స్వామి వారి సన్నిధిలో భక్తులకు అంకితం చేస్తున్నామని.. దూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనా నికి వచ్చే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. హైదరాబాద్ నుంచి కేవలం రూ.20తో ఇక్కడికి రావచ్చన్నారు. ప్రస్తుతం డీజిల్‌తో నడుస్తున్న ఈ లైన్‌ను త్వరలోనే రూ.300 కోట్లతో విద్యుద్దీకరిస్తామన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 31తేదీ లోగా సిరిసిల్లకు రైలు ప్రారంభిస్తా మన్నారు. వచ్చే ఏడాది వేములవాడ, 2029లోగా కొత్తపల్లి వరకు ఈ రైల్వేలైన్ పనులు పూర్తి చేస్తామన్నారు.

హైదరా బాద్ నుంచి యాదాద్రి వరకు రూ.500 కోట్లతో నిర్మించ బోయే ఎంఎంటీఎస్ రైలుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇవ్వాల న్నారు. రూ.3500 కోట్లతో పాండురం గాపురం, భద్రాచలం పనులు పూర్తి చేయబోతున్నా మని, తెలంగాణలో ఏకకాలంలో 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐదు వందేభారత్ ట్రైన్లను తెలంగాణకు ఇచ్చిందన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందనీ.. వచ్చే ఏడాది దాన్ని ప్రారం భించుకోబోతున్నామన్నారు రూ.5 లక్షల కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు బుల్లెట్ ట్రైన్ల ద్వారా జరుగుతోందని.. తెలంగాణ అభివృద్ధిలో బుల్లెట్ ట్రైన్లు గేమ్ చేంజర్ కాబోతు న్నాయన్నారు. ట్రిపుల్ ఆర్కు సంబంధించి త్వరలోనే మోడీ శుభవార్త అందిస్తారన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. లక్షలాది మంది మల్లన్న భక్తులు అనేక ఏండ్లుగా రైల్వే స్టేషన్ కావాలని కోరిన ట్లు తెలిపారు.

ప్రభు త్వం వారి కోరికను నెరవేర్చిం దన్నారు. అంతకుముందు కొము రవెల్లి మల్లన్న ఆల యాన్ని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీలు మాధవనేని రఘునందన్‌రావు, చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగా మ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు పింగళి శ్రీపాల్ రెడ్డి, అంజిరెడ్డి, రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఆలయ అధికా రులు, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.


# సర్ ఫారం తిరిగివ్వకుంటే ఓటు గల్లంతే!

(మొదటి పేజీ తరువాయి)

కాలంలో ప్రస్తుత చిరునామా రాసి ఇవ్వాలని సూచిస్తోంది. అసంపూర్తి వివరాలకు సంబంధించి ఎన్నికల సంఘం ఇచ్చే నోటీసుకు నిర్దేశించిన ఏదేని ఐడీ కార్డుతో బదులివ్వడం ద్వారా ఓటు హక్కును ఇక్కడే ఉంచుకునే అవకాశం ఉంటుంది. వివరాలను నింపలేక ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి ఎన్నికల సంఘం నియమించిన బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌ఓ) తిరిగివ్వకుంటే ఓటు గల్లంతు కానుంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఫారాల పూరింపును కొంత సడలించింది. వివరాలు నింపేందుకు ఏవైనా సమస్యలున్నట్లయితే కేవలం మూడో కాలంలో ప్రస్తుత చిరునామా రాసి ఇవ్వాలని సూచిస్తోంది. అసంపూర్తి వివరాలకు సంబంధించి ఎన్నికల సంఘం ఇచ్చే నోటీసుకు నిర్దేశించిన ఏదేని ఐడీ కార్డుతో బదులివ్వడం ద్వారా ఓటు హక్కును ఇక్కడే ఉంచుకునే అవకాశం ఉంటుంది. వివరాలను నింపలేక ఎన్యూమరేషన్ ఫారాన్ని ఇంట్లోనే ఉంచుకుంటే మాత్రం ఓటు రద్దవుతుందనే విషయాన్ని అధికారులు గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓటరు నమోదు పత్రాలు నింపడానికి సహాయ పడేందుకు ఎన్నికల సంఘం కొత్తగా మరిన్ని హెల్ప్‌లైన్లను ఏర్పాటు చేసింది. **బీఎల్‌ఓల ఇక్కట్లు....** ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో బాగంగా పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ పత్రాలను తిరిగి సేకరించేందుకు పలుచోట్ల బీఎల్‌ఓలు అవస్థలు పడుతున్నారు. చిరునామాలు మారడం, పట్టణాల్లో ఓటు హక్కు ఉన్నవారికి గ్రామాల్లోనూ ఉండడం వంటి కారణాలతో ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఆరా తీస్తున్నా, కొందరి ఓటర్ల ఆచూకీ లభించడం లేదు. రెండు ప్రాంతాల్లో ఓట్లు ఉన్నవారు పట్టణాల్లో ఓటును వదిలిం చుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే వారు స్వగ్రా మాల్లో ఎన్యూమరేషన్ పత్రాలను తీసుకున్నారు. దీంతో వారు తిరిగి బీఎల్‌ఓలకు పత్రాలను సమర్పించడం లేదు. మృతులు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లను తొలగిస్తున్నారు. గ్రామాలను వదిలి వెళ్లిన జాబితాను ప్రత్యేకంగా తయారు చేస్తున్నారు. అందుబాటులో లేని ఇంటి ఓనర్లను ఫోన్లో సంప్రదిస్తున్నారు. కొంతమంది సమయం ఉంది కదా! అని దాట వేస్తుండగా, మరికొందరి ఫోన్లు పని చేయక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పక్కింటి వారితో మాట్లాడి స్థానికంగా ఉండటం లేదని వివరాలు నమోదు చేసుకుం టున్నారు. ఆగస్టు 3తో గడువు ముగుస్తుండటంతో అధికార యంత్రాంగం పూర్తిగా సర్ ప్రక్రియపైనే దృష్టి పెట్టింది. **తేల్చుకోని డబుల్ ఓటర్లు** హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో నివసిస్తున్న వారిలో కొంతమందికి గ్రామాల్లోనూ ఓట్లున్నాయి. అక్కడే ఉంచుకోవాలా? ఇక్కడ కొనసాగించాలా? అనే మీమాంసలో ఉన్నారు. గ్రామాల్లో భూములు, ఇండ్లు ఉన్నవారు అక్కడి జాబితాల్లోనే పేర్లు ఉంచేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు సమాచారం. వీరందరికీ నగరంలో ఎన్యూమరేషన్ ఫారాలు అందించగా తిరిగి అప్పగించాలని కోరుతున్నప్పటీ పట్టించుకోవట్లేదు. సంబంధిత బీఎల్‌వోలకు అప్పగించి ఎక్కడ నమోదు చేసుకున్నారో చెబితే ఆ విషయాన్ని 'సర్'లో నమోదు చేస్తామని ఎన్నికల సంఘం చెబుతున్నా పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఫారాల అందజేత కార్యక్రమం నగరాల్లో మందకొడిగా సాగుతోంది. **బూత్‌ల వారీగా డిజిటలైజేషన్...** రాష్ట్ర వ్యాప్తంగా బూత్‌ల వారీగా బీఎల్‌ఓలు ఓటర్లకు సంబంధించిన వివరాలను డిజిటలైజ్ చేస్తున్నారు. ప్రతి రోజు తమకందిన ఎన్యూమరేషన్ ఫారాలను నమోదు ఎన్నికల సంఘం వెబ్‌సైట్లో నమోదు చేసి వివరాలను పై అధికారులకు నివేదిస్తున్నారు. అందుబాటులో లేని, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన, మృతిచెందిన వారి వివరాలను పొందుపర్చి, తొలగింపు జాబితాలో చేరుస్తున్నారు. ఓటర్లు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో తిరిగి సమర్పించకపోవడంతో డిజిటలైజేషన్ ప్రక్రియ మందకొడిగా సాగుతోంది.

# ఎపిలో రోజురోజుకూ పెరుగుతున్న కరోనా కేసులు..

**హైదరాబాద్, జూలై 26:**ఎపిలో కరోనా వైరస్ పాజిటివ్ కేసులు రోజు రోజుకూ ఎక్కువవుతున్నాయి. ఇప్పటి వరకూ అందని అధికారిక లెక్కల ప్రకారమే 39 కేసులు నమోదయ్యాయి. అయితే అనధికారికంగా మరికొన్ని కేసులుండవచ్చు. ఎపిలో రోజురోజుకు పెరుగుతున్న కరోనా కేసులు పెరుగుతుండటంతో జనంలో ఆందోళన వ్యక్తమవుతుంది. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా మరో ఏడు కరోనా కేసులు నమోదు కావడంతో కరో నా వైరస్ వేగంగా విస్తరిస్తుందని వైద్య నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ వేరియంట్ అంత ప్రమాదకరం కాదని, భయపడా ల్సిన అవసరం లేదని, అనవసర ఆందోళన చెందవద్దని సూచిస్తున్నారు. ఒమిక్రాన్ వేరియంట్ వైరస్ కావడంతో జలుబు, దగ్గు, జ్వరం, గొంతు నొప్పితో బాధపడుతున్నారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి కోవిడ్ పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు సూచి స్తున్నారు. ఇక కరోనా వైరస్ వ్యాప్తితో ప్రభుత్వం




అప్రమత్తమయింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోవిడ్ ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు. అయితే చాలా మంది ఇన్ పేషెంట్లుగా చేరడం లేదని, హోం ఐసొలేషన్ లో చికిత్స పొందుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఈ వేరియంట్ అంత ప్రమాదకరం కాదని అంటున్నారు. మృతి చెందిన నలుగురు దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారేనని అన్నారు. అయితే దీర్ఘకాలిక రోగులున్న వారు మాత్రం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలికాలం కావడంతో వైరస్ వేగంగా విజృంభించడానికి అవకాశాలను కొట్టి పారేయలేమని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందుకే బయటకు వెళ్లినప్పుడు విధిగా మాస్క్ లను ధరించాలని, బయట నుంచి వచ్చిన తర్వా త చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచిస్తున్నారు.

## వీర జవాన్ల త్యాగం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం: ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

వారు ప్రదర్శించిన సాహసం ప్రతి భారతీయుడికి గర్వకారణం. వారి అచంచలమైన దేశభక్తి, కర్తవ్యనిష్ఠ భావితరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని ప్రధాని పేర్కొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి బాధ్యతల స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

స్వీకరించిన అనంతరం ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియాలో స్పందించారు. 'కేంద్ర విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాను. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు. వినయంతో, కర్తవ్య నిష్టతో ఈ బాధ్యతను స్వీకరిస్తున్నాను' అని పేర్కొన్నారు. కర్నా టకకు చెందిన ప్రహ్లాద్ జోషి ధార్వాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలుపొందారు. గతంలో పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల శాఖల మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ పునరుత్పాదక ఇంధన శాఖల మంత్రిగా ఉన్నారు. ఇక నుంచి విద్యా శాఖ అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తించనున్నారు.

## బాలకృష్ణను పరామర్శించిన బాబు..

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల మోకాలికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిగిన విషయం విదితమే. ఈ సందర్భంగా చంద్రబాబు తన బావమరిది అయిన బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన ఎంత వేగంగా కోలుకుంటున్నదీ వాకబు చేశారు.అనంతరం వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి బాలకృష్ణకు అందిస్తున్న చికిత్స, తదుపరి పునరావాస ప్రణాళికల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ ఆరోగ్యం నిలకడగా ఉందని, నిపుణుల బృందం పర్య వేక్షణలో ఉన్నారని పేర్కొన్నాయి. మరికొన్ని రోజుల పాటు విశ్రాంతి అవసరమని వైద్య బృందం స్పష్టం చేసిం ది. వైద్యుల సూచనల మేరకు త్వరలోనే బాలకృష్ణ డిశ్చార్జ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. సంపూర్ణ ఆరోగ్యంతో బాల కృష్ణ తిరిగి ఇంటికి చేరుకోవాలని, మళ్లీ ఎప్పటి లాగే షూటిం గ్‌లలోనూ, ప్రజా సేవలోనూ వేగంగా పాల్గొనాలని అభిమానులు సామాజిక మాధ్య మాల వేదికగా ఆకాంక్షిస్తున్నారు.

## ఆదిలాబాద్ ఎయిర్‌ఫీల్డ్‌కు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. రహదారుల మళ్లింపు, 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ల తరలింపు, వాగుల మళ్లింపు, మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ల మార్పు, విద్యుత్ స్తంభాల తొలగింపు వంటి అన్ని అనుబంధ పనులకు అవసరమైన నిధులను కూడా పరిపాలనా అనుమతిలో భాగంగా కేటాయించినట్టు తెలిపారు. భారత వైమానిక దళం, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా అభివృద్ధి చేయనున్న ఈ ఎయిర్‌ఫీల్డ్ వల్ల ఉత్తర తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులు, కార్గో రవాణా, పర్యాటకం, రక్షణ రంగాలకు ఊతం లభించడంతో పాటు వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. భూసేకరణతో పాటు రహదారులు, విద్యుత్ లైన్లు, ఇతర మౌలిక వసతుల మార్పిడి పనులను ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్టు వెంకటరెడ్డి తెలిపారు.

## రానున్న 3 రోజుల్లో తెలంగాణలో విస్తారంగా వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. ఇది రాబోయే 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. ఈ వాయుగుండం సోమవారం పారాదీప్-సాగర్ ద్వీపాల మధ్య ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలను దాటుతుందని వెల్లడించింది.

దీని ప్రభావంతో 31వరకు రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, పిడుగులతోపాటు కూడిన వర్షాలు కురుస్తాయని వివరించింది. కాగా, జూలైలో రాష్ట్రంలో 43% లోటు వర్షపాతం నమోదైనట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొన్నది. సాధారణ సగటు వర్షపాతం 227.4 మి.మీ కురువాల్సి ఉండగా, 109.7 మి.మీ కురిసిందని తెలిపింది.

## ఇది ఆరంభమే...

**న్యూఢిల్లీ, జూలై 26:** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 'కాక్రోచ్ జనతా పార్టీ'(సీజేపీ)గత 37 రోజులుగా నిర్వహిస్తున్న దీక్షను విరమించింది. అనంతరం సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆదివారం ఉదయం ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. తనకు టైఫాయిడ్ సోకడంతో పాటు జ్వరం 101 డిగ్రీలకు చేరడంతో చివరిరోజు నిరసనకారులను వ్యక్తిగతంగా కలువలేకపోయానని, ఇందుకు క్షమించాలని కోరారు. దేశం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకూ, మద్దతుదారులకూ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విమర్శల వల్లే మరింత మెరుగయ్యామని, ఇది ఆరంభం మాత్రమేనని, సీజేపీ ప్రయాణం ముందుకు సాగుతుందన్నారు. సీజేపీ ముఖ్యప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ ఢిల్లీతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు.

## ఆరోగ్య రంగానికి ప్రధాని మోడీ పెద్దపీట: రాంచందర్ రావు

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జాతీయ భావంతోనే దేశాభివృద్ధి సాధ్యం అని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను కేటాయిస్తోందని ఆయన చెప్పారు. జిల్లా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానాలలో అవసరమైన మందులు, పరికరాలు, సిబ్బంది జీతాల వరకు మెజారిటీ నిధులను కేంద్రమే అందిస్తోందని ఆయన తెలిపారు. కోవిడ్ సమయంలో భారత్ బయోటెక్ స్వదేశీ వ్యాక్సిన్ రూపొందించడానికి ప్రధాని మోడీ అందించిన ప్రోత్సాహమే కారణమని కొనియాడారు. స్వచ్ఛ భారత్ పరిసరాల పరిశుభ్రతకే కాక 'స్వస్థ భారత్' సాధనకు పునాదిగా నిలిచిందని తెలిపారు. ఖేలో ఇండియా, అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా ప్రతి ఒక్కరిలో ఆరోగ్యంపై అవగాహన పెరిగిందన్నారు. సోషల్ మీడియా (వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్)లో వచ్చే అనధికారిక వైద్య సలహాలు, చిట్కాలను నమ్మి ఆరోగ్యం పాడు చేసుకోవద్దని, తప్పని సరిగా అర్హులైన డాక్టర్ల సలహాలు మాత్రమే పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. **కార్గిల్ యోధుల త్యాగాలు స్మరణీయం:** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దేశ సరిహద్దులను కాపాడేందుకు ప్రాణ త్యాగం చేసిన అమర వీరులకు ఆయన ఘన నివాళులర్పించారు. అంతకు ముందు ఆయన పరేడ్ గ్రౌండ్ ఆవరణలోని స్థూపం వద్ద కార్గిల్ యోధులకు నివాళి అర్పించారు. యువతలో జాతీయ భావం పెంపొందాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. రాష్ట్రీయతతోనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఇజ్రాయెల్ వంటి చిన్న దేశాలు శత్రువుల మధ్య ఉన్నప్పటికీ, జాతీయ భావం, పక్కా పరిశోధనలు, సైనిక శిక్షణ, అధునాతన వైద్య విధానాల వల్ల ప్రపంచంలోనే శక్తివంతంగా ఎదిగాయని గుర్తు చేశారు. సోషలిజం, కమ్యూనిజం, క్యాపిటలిజం కంటే 'నేషనలిజం' (రాష్ట్రీయత) ద్వారానే దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని రాంచందర్ రావు తెలిపారు. సమాజ ఆరోగ్య రక్షణలో భాగస్వాముల వుతున్న వైద్యులందరికీ రాంచందర్ రావు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామంలో విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల ఉత్సవాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.



**ప్రజావాణి / ఇల్లంతకుంట:**ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామంలో విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల ఉత్సవాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పిస్తూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో డప్పు చప్పుళ్ల నడుమ భక్తులు ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో విశ్వకర్మ మనుమయ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలు, సమృద్ధిగా వర్షాలు కురవాలని పోచమ్మ తల్లిని ప్రార్థించారు. ఉత్సవాలు భక్తిపారవశ్యంతో ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

## హనుమాన్ మందిరంలో భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు



**ప్రజావాణి ప్రతినిధి, నక్క సునీల్ కుమార్, జూలై 26:**సిర్పూర్ (టీ): తొలి ఏకాదశి సందర్భంగా సిర్పూర్ టీ మండలం పారిగాం గ్రామంలోని హనుమాన్ మందిరంలో ఆదివారం ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు, పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదమంత్రోచ్చారణల నడుమ విశేష పూజలు నిర్వహించగా, ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో మార్మోగింది. అనంతరం మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు, ప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేపట్టగా, కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఈ సందర్భంగా అందరు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## గూడెం ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులు పరిశీలించిన

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్



**బెజ్జంకి,జూలై 26 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గూడెం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.అనంతరం ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ, విద్యార్థుల భద్రతతో పాటు వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలకు రూ.20 లక్షలతో ప్రహరీ గోడ, రూ.6 లక్షలతో కిచెన్ షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గూడెం గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం బెజ్జంకి మండల అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, యూత్ ప్రెసిడెంట్ కర్రావుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారినికలిసిన రాయి గూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు...!



**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి జూలై 26 ఆదివారం:** నూతనంగా వచ్చిన ఖమ్మంజిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) వినోద్ కుమార్ ని రాయిగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను డిపిఓ కు వివరించారు.

## ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని రెడ్డి సంఘం మహిళల ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలు

- సంప్రదాయాలను భావితరాలకు అందించడమే లక్ష్యం: రెడ్డి సంఘం మహిళలు



**నంగునూరు, జూలై 26 (ప్రజావాణి):**ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని నంగునూరు మండల కేంద్రంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మహిళలు గోరింటాకు పండుగను సంప్రదాయ బద్ధంగా, అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుంటూ ఆషాఢ మాస విశిష్టతను చాటిచెప్పారు. మహిళల సందడి, సాంప్రదాయ వస్త్రధారణ, జానపద గీతాలతో కార్యక్రమం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణంలో సాగింది.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, ప్రకృతి సహజంగా లభించే గోరింటాకు ఆకులను సేకరించి, వాటిని శుభ్రపరిచి స్వయంగా రుబ్బి గోరింటాకు తయారు చేసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో లభిస్తున్న రసాయనాలతో కూడిన గోరింటాకుకు బదులుగా సహజసిద్ధమైన గోరింటాకును ఉపయోగించడం వల్ల ఆరోగ్యపరంగా ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారమని, గోరింటాకు చల్లదనాన్ని కలిగించి చర్మానికి మేలు చేయడంతో పాటు వివిధ రకాల చర్మవ్యాధులు రాకుండా కాపాడుతుందని పెద్దలు చెప్పేవారని గుర్తు చేశారు. ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం శుభప్రదమని, మహిళల ఆరోగ్యానికి, ఆనందానికి సంకేతంగా భావిస్తారని తెలిపారు.ఇలాంటి సంప్రదాయ వేడుకల ద్వారా నేటి యువతకు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వల్లపురెడ్డి స్వప్న, చౌడుచర్ల మమత, మెతుకు మాధవి, వల్లపురెడ్డి రమ, పప్పు నవనిత, వల్లపురెడ్డి శశికళ, ముత్తయ్యగారి కవిత, తుమ్మకోలు మాధవి తదితరులు పాల్గొని గోరింటాకు పండుగను ఉత్సాహంగా నిర్వహించారు.

# యూరియా సంక్షోభం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రైతాంగం ఆగ్రహం




**చెన్నూరు,జూలై26,ప్రజావాణి:**రాష్ట్రంలో వానాకాలం సాగు పనులు ముమ్మరంగా సాగుతున్న వేళ, క్షేత్రస్థాయిలో ఎరువుల కొరత రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా ప్రధాన పంటలైన వరి, పత్తి సాగుకు అత్యంత కీలకమైన యూరియా సకాలంలో లభించక రైతులు సొసైటీలు, ప్రైవేటు దుకాణాల ముందు గంటల తరబడి క్యూ కడుతున్నారు. అయితే ఈ తీవ్ర యూరియా కొరతకు అటు కేంద్ర ప్రభుత్వ సరఫరా లోపాలు, ఇటు రాష్ట్ర ప్రభుత్వ ముందస్తు ప్రణాళికా రాహిత్యం , క్షేత్రస్థాయి నిర్వహణ వైఫల్యాలే కారణమని విపక్షాలు, రైతు సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వ పంపిణీ వైఫల్యాలు -- యాప్ తిప్పలు

యూరియా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టడానికి , పారదర్శకంగా పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన డిజిటల్ వ్యవస్థలు రైతులకు శాపంగా మారాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ యాప్‌లో నిమిషాల వ్యవధిలోనే స్టాక్ నిండుకుంటోందని, సర్వర్ సమస్యల వల్ల గంటల తరబడి వేచి చూసినా బుకింగ్ కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లు లేని నిరుపేద, వృద్ధ రైతులకు కనీస అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ విఫలమైందనే ఆరోపణలు వస్తున్నాయి.

అంతేకాకుండా, జిల్లా కేంద్రాల నుంచి మండల, గ్రామ స్థాయి ప్రాథమిక సహకార సంఘాలకు (PACS) సకాలంలో లారీ ర్యాక్‌ల రవాణాను పర్యవేక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరించిందని, క్షేత్రస్థాయిలో ప్రైవేటు డీలర్ల కృత్రిమ కొరతను, నకిలీ నిల్వలను అదుపు చేయడంలో నిఘా లోపించిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కోటాల కోత.. కేంద్రం పెడచెవి!

మరోవైపు, తెలంగాణ ప్రభుత్వం ఈ సాగు సీజన్ కోసం 11.50 లక్షల టన్నులలి యూరియా కావాలని కోరగా, కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ కేవలం 10 లక్షల టన్నులకేలి అనుమతి ఇచ్చింది. పెరిగిన సాగు విస్తీర్ణానికి ఈ కోటా ఏమాత్రం సరిపోదని రాష్ట్రం చెబుతోంది. రాష్ట్రానికి రావాల్సిన ఏప్రిల్, మే నెలల నెలవారీ కోటాలలో కేంద్రం భారీగా కోత విధించిందని, బఫర్ స్టాక్ సగానికి పడిపోయేలా చేసిందని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపిస్తోంది.అయితే, కేంద్ర ప్రభుత్వం మాత్రం పార్లమెంట్‌లో భిన్నమైన వాదన వినిపిస్తూ, తెలంగాణకు ప్రొ-రౌటా అవసరం కంటే ఎక్కువే సరఫరా చేశామని, రాష్ట్రంలో ఎక్కడా కొరత లేదని చెప్పడం ద్వారా బాధ్యత నుండి తప్పుకుంటోందని విమర్శలు వస్తున్నాయి.

అంతర్జాతీయ సంక్షోభం -- స్థానిక అక్రమాలు

పశ్చిమాసియా యుద్ధ వాతావరణం, ఎర్రసముద్రం (Red Sea) మార్గాల్లో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల విదేశాల నుంచి రావాల్సిన రసాయన ముడిసరుకుల దిగుమతులు నిలిచిపోయాయి. దీనికి తోడు, తెలంగాణకు ప్రధాన దిక్కైన రామగుండం ఫెర్టిలైజర్స్ (RFCL) ప్లాంట్‌లో తరచూ సాంకేతిక లోపాలు రావడం ఉత్పత్తిని దెబ్బతీసింది.

2026 లో ధరల భారం: సబ్సిడీలు ఉన్నా అదనపు వడ్డన!

కేంద్ర ప్రభుత్వం యూరియా, డీఏపీల (DAP) పై సబ్సిడీ ఇస్తూ అధికారిక ధరలను నియంత్రణలోనే ఉంచినప్పటికీ (డీఏపీ బస్తా ?1,350), మార్కెట్లో సప్లై లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ వ్యాపారులు ఒక్కో డీఏపీ బస్తాను 1,600 నుండి 1,700 పైగా అమ్ముతూ రైతులను నిలువునా దోచుకుంటున్నారు. మరోవైపు, ఇతర కాంప్లెక్స్ ఎరువుల ధరలను కంపెనీలు భారీగా పెంచేయడంతో రైతులకు అదనపు భారం తప్పడం లేదు.

ప్రస్తుత మార్కెట్ సగటు ధరల పట్టిక (50 కేజీల బస్తాకు):

NPK 20:20:0:13:2,150


NPK 10-26-26: 1,814

MOP (పొటాష్): 1,710

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపం నెట్టేసుకోవడం మానేసి, తక్షణమే క్షేత్రస్థాయి లోపాలను సవరించి రైతులకు ఎరువులు అందేలా చూడాలని, లేనిపక్షంలో ప్రస్తుత వానాకాలం పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని వ్యవసాయ రంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు.


# అధ్యక్షా...!మాజీ పంచాయతీ కార్యదర్శి పై ఉల్లంఘనలు తేల్చారు.. సరే

- మరి ఆ మాజీ పంచాయతీ కార్యదర్శి చేసిన అక్రమ పనుల సంగతి...?
- జాడ దొరకని రికార్డులు ఇప్పటికైనా జాడ దొరుకుతుందా...?
- ఐదేళ్ల తర్వాత విధులకు వచ్చి ఐదేళ్ల నాటి సినిమా క్లైమాక్స్ చూపిస్తున్న కార్యదర్శి....?
- ఆ అధికారి నిర్లక్ష్యం పనితీరుపై విచారణ కమిటీ సరే..
- మరి ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సంగతి తేలుస్తారా...?
- నిబంధనలకు విరుద్ధంగా రికార్డులు సృష్టి ఆ తర్వాత రిజిస్ట్రేషన్ ప్రక్రియపై చర్యలకు సిఫారసు చేస్తారా...?
- క్షుణ్ణంగా విచారణ జరగాలి... బాధితులకు న్యాయం దక్కాలంటున్న స్థానికులు
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం..







GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE DISTRICT COLLECTOR (PW): KHAMMAM

Memo No.P5/1699/2025 Date: 21.07.2026

Sub:- Establishment – Panchayat Secretaries – Sri B.Nagendra Babu the then Panchayat Secretary of Gram Panchayat Pandilapally of Chinthakani Mandal and now working at Gram Panchayat Matoor of Madhira Mandal- Committed certain irregularities in his legitimate duties – Departmental Proceedings under rule (20) of the TS -Civil Services (Classification, Control and Appeal) Rules-1991- Article of Charges- Issued.

Ref:- 1. Complaint Petition of Sri T.Veerabhadram and Smt T.Jyothi, R/o. Cheruvumadharam, Nelakondapally Mandal, Dated:24.11.2025
2. Rc.No.A1/132/2025 of Divisional Panchayat Officer, Khammam. Dated:19.01.2025.
3. This office Show Cause Notice Rc.No.P5/1699/2025, Dated:12.02.2026.
4. Explanation of Sri B.Nagendra Babu, the then Panchayat Secretary, Gram Panchayat Pandhillapally, Chinthakani Dated:29.03.2026.
5. Rc.No.MPO/2026, of the Mandal Panchayat Officer, Chinthakani, Dated: 24.06.2026.

ORDER:-

1. It is proposed to hold an enquiry against Sri B.Nagendra Babu the then Panchayat Secretary of Gram Panchayat Pandillapaly of Chinthakani Mandal and now working at Gram Panchayat Matoor of Madhira Mandal in accordance with the procedure laid down in Rule 20 of the Telangana State Civil Service (Classification, Control and Appeal) Rules,1991.
2. The Substance of the imputations of misconduct or misbehaviour in respect of which the enquiry is proposed to be held is set out in the enclosed statement of Article of charges (Annexure-I). A list of documents by which, and a list of witnesses by whom, the article of charges is proposed to be sustained are also enclosed (Annexure-II & III).
3. Sri B.Nagendra Babu the then Panchayat Secretary of Gram Panchayat Pandillapally of Chinthakani Mandal and now working at Gram Panchayat Matoor of Madhira Mandal is directed to submit within (10) days of the receipt of this order, a written statement of his defence.
4. Sri B.Nagendra Babu the then Panchayat Secretary of Gram Panchayat Pandillapally of Chinthakani Mandal and now working at Gram Panchayat Matoor of Madhira Mandal is informed that, an inquiry will be held only in respect of those articles of charges as are not admitted. he should, therefore, specifically admit or deny each article of charge.
5. Sri B.Nagendra Babu the then Panchayat Secretary of Gram Panchayat Pandillapally of Chinthakani Mandal and now working at Gram Panchayat Matoor of Madhira Mandal is further informed that if he does not submit his written statement of defence on or before the date specified in Para (3) above further action will be processed based on the material available.
6. Attention of Sri B.Nagendra Babu the then Panchayat Secretary of Gram Panchayat Pandillapaly of Chinthakani Mandal and now working at Gram Panchayat Matoor of Madhira Mandal is invited to Rule 24 of the Telangana State Civil Services (conduct) Rules, 1964 under which no Government servant shall bring or attempt to bring any political or outside influence to bear upon any superior authority to further his interests in respect of matters pertaining to his service under the Government. If any representation is received on him behalf from another person in respect of any matter dealt with in these proceedings it will be presumed that, Sri B.Nagendra Babu the then

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి మైనర్ గ్రామపంచాయతీలో మాజీ పంచాయతీ కార్యదర్శి అక్రమాలు నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో క్షుణ్ణంగా రికార్డులు పరిశీలించి గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశం కాబట్టి రికార్డులు పదిలంగా ఉంచాలని పలువురు స్థానిక గ్రామ ప్రజలు అంటున్నారు. 2009 నుండి పందిళ్ళపల్లి పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించిన ప్రస్తుత మధిర మండలం మాటూరు పంచాయతీ కార్యదర్శి బండి నాగేంద్రబాబు పంచాయతీరాజ్ చట్టం నిబంధనల ప్రకారం వ్యవహరించాల్సి ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి రికార్డులు తారుమారు చేసి ఇష్టానుసారంగా వ్యవహరించినట్లు అందిన ఫిర్యాదు మేరకు డిపిఓ విచారణ నివేదిక లో అనేక లోపాలు తప్పులు ఉన్నట్లు వెలుగులోకి ధ్రువీకరిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.. పైగా 2004 సంవత్సరంలో పంచాయతీ కార్యాలయం స్వల్పంగా ఫర్నిచర్ కేబుల్ కాలిపోయినట్లు సమాచారం ఆ సందర్భంలో రెండు పహానిలు కాలిపోయినట్లు నాటి పంచాయతీ రెవిన్యూ విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి ప్రస్తుత ఎర్రుపాలెం రెవిన్యూ ఇన్స్పెక్టర్ ధ్రువీకరించడం విశేషం. ఆ సందర్భంగా పంచాయతీ రికార్డులు ఇనుప బీరువాలో భద్రంగా ఉన్నాయంటూ ఆయన వ్యాఖ్యానించారు. సదరు మాజీ పంచాయతీ కార్యదర్శి పనిచేసిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్లక్ష్యంగా విధులు నిర్వహించినట్లు అధికారుల నివేదిక వెలుగు చూడటం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సంచలనగా మారింది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామానికి చెందిన బాధితుల పక్షాన జరిగిన వ్యవహారంపై మన ప్రజావాణి తెలుగు దినపత్రిక అనేక సమగ్ర సంచలన కథనాలు అందించిన సంగతి ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠకులకు అధికార యంత్రాంగాలకు తెలిసిందే. సదరు పంచాయతీ కార్యదర్శి వ్యవహరించిన పనితీరు వలన రికార్డులలో దర్జాగా నమోదు కాపాడిన ఓ మహిళ గత ఏడాది నవంబర్ 13 తారీఖున ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసి తనకా పెట్టి ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ నుండి సుమారు మూడు లక్షల అరవై వేల రూపాయలు రుణం పొందినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లుగా రికార్డులను ఇష్టానుసారంగా మార్చి జిల్లా స్థాయిలో ఫిర్యాదులు అందడంతో సదరు మాజీ పంచాయతీ కార్యదర్శి జాగ్రత్త పడినట్లు సమాచారం. ఈ ఏడాది జనవరి ఫిబ్రవరిలో జరిగిన విచారణలో ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి కొన్ని రికార్డులు అందుబాటులో లేవు అంటూ బాధితులకు అర కొరగా సమాచారం అందించినట్లు తెలిసింది. ప్రధానంగా 2017 సంవత్సరంలో ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న ఓ అధికారి పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించిన సందర్భంలో ఎటువంటి డాక్యుమెంట్లు రికార్డులు పరిశీలించకుండా ఆన్లైన్ ప్రక్రియ చేసి చేతులు దులుపుకున్నట్లు సమాచారం. ఇప్పటికైనా విచారణ అధికారులు సదరు మాజీ పంచాయతీ కార్యదర్శి పనిచేసిన కాలంలో జరిగిన లావాదేవీలు ప్రభుత్వ రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు ఆస్కారం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు స్థానిక గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా యువశక్తి విజయానికి నిదర్శనం: దేవులపల్లి యాదగిరి

**ప్రజావాణి, నంగునూరు, సిద్దిపేట జిల్లా , జూలై 26:**దేశ యువత, విద్యార్థుల ఐక్య పోరాటానికి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా నిదర్శనమని టీపీసీసీ కార్యదర్శి, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల స్వరం ఎంత శక్తివంతమో ఈ పరిణామం మరోసారి నిరూపించిందన్నారు.విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ, వారి భవిష్యత్తుతో చెలగాటమాడే విధానాలను దేశ యువత ఎప్పటికీ సహించబోదని అన్నారు. యువత ఆవేదన, విద్యార్థి సంఘాల ఆందోళనలు, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరంతర పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం ఒత్తిడికి లోనై ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు.ప్రజాస్వామ్యంలో అధికార అహంకారానికి స్థానం లేదని, ప్రజల అభిప్రాయాన్ని గౌరవించని ఏ ప్రభుత్వం అయినా ప్రజల తీర్పు ముందు తలవంచక తప్పదన్నారు. విద్యార్థుల హక్కులు, విద్యారంగ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు పోరాడుతుందని స్పష్టం చేశారు.దేశ యువత ఆకాంక్షలకు అనుగుణంగా విద్యా విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగాలని దేవులపల్లి యాదగిరి సూచించారు. ప్రజల పక్షాన, విద్యార్థుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగంలో పేరుకుపోతున్న సమస్యలు

- జోక్యం చేసుకోవాలని గవర్నర్‌కు వినతి
- సమర్పించిన ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

**ప్రజావాణి,నంగునూరు, జూలై 26:** రాష్ట్రంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వాటి పరిష్కారానికి రాజ్‌భవన్‌ను ఆశ్రయించిన ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ శివ ప్రతాప్ శుక్లకు సమగ్ర వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, గురుకుల సిబ్బంది, ఎయిడెడ్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంపై అవసరమైన ఒత్తిడి తీసుకురావాలని గవర్నర్‌ను కోరారు. ఉద్యోగ సంఘాలు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్న పీఆర్సీ అమలు, డీఏ బకాయిల విడుదల, పెన్షన్ సమస్యల పరిష్కారం వంటి అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఎస్ఎస్ఏ, కేజీబీవీ సిబ్బంది సమ్మె కాలపు వేతనాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మోడల్ స్కూల్ ఉద్యోగుల సమస్యలు కూడా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని వివరించారు. విద్యాశాఖలో జీవో-190 అమలు, సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ వంటి డిమాండ్లను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు.



గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వివిధ పరిపాలనా, సేవా సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు గ్రాంట్లు విడుదల కాకపోవడంతో మౌలిక సదుపాయాల కల్పనలో ఆటంకాలు ఎదురవుతున్నాయని, హెల్త్ ట్రస్ట్ పూర్తి స్థాయిలో అమలు కాక ఉద్యోగులు వైద్య సేవల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను క్రమబద్ధీకరించేందుకు



వార్షిక క్యాలెండర్ ప్రకటించాలని, ప్రత్యేక టెట్‌లో ఎయిడెడ్ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని, అన్ని గురుకులాల్లో ఏకరీతి పని వేళలు అమలు చేయాలని కోరారు. విద్యారంగం, ఉద్యోగ వర్గాల సంక్షేమానికి సంబంధించిన ఈ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# బడిబాట వీడిన వారికి బంగారం లాంటి అవకాశం!

- ఆగస్టు 15 వరకు ఓపెన్ ఇంటర్, ఎస్ఎస్సీ ప్రవేశాల గడువు పొడిగింపు!

**కేసముద్రం, జూలై 26,ప్రజావాణి** చదువు మధ్యలోనే ఆగిపోయిందా? ఏదో ఒక కారణంతో బడికి దూరం కావాల్సి వచ్చిందా? ఇప్పుడు మళ్లీ పుస్తకం పట్టి మీ భవిష్యత్తును మార్చుకోవాలని ఉందా? అయితే మీ కోసమే ఈ సువర్ణావకాశం! 2026--27 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ ఎస్ఎస్సీ, ఓపెన్ ఇంటర్మీడియట్ ప్రవేశాల గడువును ప్రభుత్వం ఆగస్టు 15 వరకు పొడిగించింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆగిపోయిన మీ చదువుల ప్రయాణాన్ని మళ్లీ ప్రారంభించాల్సిందిగా టాస్ కోఆర్డినేటర్,కేసముద్రం స్టేషన్ జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు గంగుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.చదువుకు లేదు వయసుతో పని.. ఉద్యోగులు, గృహిణులకు వరం! సాధారణ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి క్రమంతప్పకుండా చదువుకోవడం కుదరని వారికి ఓపెన్ విద్యా విధానం ఒక అద్భుతమైన వేదిక. చదువుపై ఆసక్తి ఉండి కూడా ఇన్నాళ్లూ కలలు నిజం చేసుకోలేకపోయిన స్థానిక యువత, వివిధ ఉద్యోగాల్లో ఉన్నవారు, గృహిణులు ఈ ఓపెన్ ఇంటర్, ఎస్ఎస్సీ ద్వారా సులభంగా



ఉత్తీర్ణత సాధించవచ్చు. పల్లెటూళ్లలో ఉంటూ ఉన్నత చదువులకు నోచుకోని గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమ విద్యా లక్ష్యాలను చేరుకోవడానికి ఇది ఎంతో దోహదపడుతుంది.ఉపాధికి మార్గం.. ఉన్నత విద్యా శిఖరాలకు వారధి!ఈ ఓపెన్ విద్యా విధానం ద్వారా పొందే పదో తరగతి, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు రెగ్యులర్ చదువులతో సమానమైన గుర్తింపును కలిగి ఉంటాయి. దీనివల్ల భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించడమే కాకుండా, సరికొత్త ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధి అవకాశాలను సొంతం చేసుకోవడానికి మార్గం సుగమం అవుతుంది.ఆలస్యం అమృతం విషం.. వెంటనే దరఖాస్తు చేసుకోండి! చివరి తేదీ వరకు వేచి చూసి చివరి నిమిషంలో ఇబ్బందులు పడకుండా, అర్హులైన అభ్యర్థులందరూ వెంటనే తమకు కావలసిన అవసరమైన ధ్రువపత్రాలతో (సర్టిఫికెట్లతో) అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. ప్రవేశాలకు సంబంధించి ఎలాంటి అనుమానాలున్నా స్థానిక టాస్ అధ్యయన కేంద్రంలో నేరుగా నివృత్తి చేసుకోవచ్చు.అడ్మిషన్ల ప్రక్రియ, అవసరమైన సర్టిఫికెట్ల వివరాలు, ఇతర పూర్తి సమాచారం కోసం టాస్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ అగుర్తి సురేష్‌ను 9291653497 మొబైల్ నంబర్‌లో సంప్రదించవచ్చు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత, సులభతరమైన విద్యా అవకాశాన్ని వదులుకోకండి.. మీ ఉజ్వల భవిష్యత్తుకు ఇప్పుడే పునాది వేసుకోండి!

# పాటతో పోరాట పిలుపు..

- సీపీఎస్ రద్దుపై ఉద్యోగ సంఘాల ఒత్తిడి

**ప్రజావాణి,సిద్ధిపేట, జూలై 26:** సీపీఎస్ రద్దు అంశాన్ని మరోసారి ప్రజా చర్చలోకి తీసుకొచ్చే ప్రయత్నంగా పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో "నేస్తమా కదలిరా.. సీపీఎస్ రద్దుకై" అనే చైతన్య గీతం ఆవిష్కరించబడింది. ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం సాంస్కృతిక రూపంలో సాగుతున్న ఈ ప్రచారం ఉద్యమానికి కొత్త ఊపునిస్తుందని సంఘం నాయకులు పేర్కొన్నారు.సుమారు రెండున్నర లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభావితమవుతున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ సంఘాలు చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రూపొందిన ఈ గీతం ఉద్యమ భావజాలాన్ని ఉద్యోగుల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఉందని నాయకులు తెలిపారు.గీత ఆవిష్కరణ సందర్భంగా పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. సీపీఎస్ రద్దు అంశం మేనిఫెస్టోలో స్పష్టంగా ఉన్నప్పటికీ



ఇప్పటివరకు నిర్ణయం తీసుకోకపోవడం ఉద్యోగుల్లో నిరాశ కలిగిస్తోందని పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగుల పదవీ విరమణ అనంతర జీవన భద్రత కోసం ఓపీఎస్ అవసరమని అన్నారు. ప్రతి సీపీఎస్ ఉద్యోగి ఉద్యమంలో చురుకుగా పాల్గొని హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
గీత రచయిత నీరడి లక్ష్మీనారాయణను ఈ సందర్భంగా



నాయకులు అభినందించారు. చరిత్రలో అనేక ఉద్యమాలకు పాటలు స్ఫూర్తిగా నిలిచాయని, తెలంగాణ ఉద్యమం సైతం చైతన్య గీతాల ద్వారానే ప్రజల్లో విస్తృత మద్దతు సంపాదించిందని గుర్తు చేశారు. సీపీఎస్ రద్దు డిమాండ్ మళ్లీ బలంగా వినిపిస్తున్న తరుణంలో "నేస్తమా కదలిరా" గీతం ఉద్యమానికి సాంస్కృతిక శక్తిగా మారే అవకాశముందని అభిప్రాయపడ్డారు.

# రాచపల్లి గ్రామంలోని ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పూర్తిగా రోడ్డు దెబ్బ తిన్నది పట్టించుకోని అధికారులు

- రాచపల్లి ఆర్ అండ్ బి ప్రధాన రహదారి దుస్థిత
- గుంతలమయమైన రోడ్డుతో నిత్యం నరకయాతన ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు
- తక్షణమే మరమ్మతులు చేపట్టాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు గ్రామస్తుల విజ్ఞప్తి

**జమ్మికుంటజూలై 26 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామంలోని ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారింది రహదారి అధ్వాన్న పరిస్థితికి చేరుకోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రోజూ ఈ రహదారిపై ప్రయాణించే విద్యార్థులు రైతులు ఉద్యోగులు మహిళలు వృద్ధులు వాహన దారులు నిత్యం అవస్థలు పడుతున్నారువర్షాలు కురిసిన ప్రతిసారి రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ లు, ఇతర వాహనాలు సైతం ఈ రహదారిపై ప్రయాణించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వారు తెలిపారుఈ రహదారి గ్రామానికి ప్రధాన మార్గం అయినప్పటికీ ఇప్పటి వరకు



మరమ్మతులు చేపట్టకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బి శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి రహదారిని



పరిశీలించి తక్షణమే మరమ్మతు పనులు ప్రారంభించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారం చూపాలని, నాణ్యమైన రహదారిని నిర్మించాలని వారు కోరుతున్నారు.

# సానుభూతి తెలిపిన ప్రజాసంఘాల నాయకులు.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంతని మాజీ ఉపసర్పంచ్ న్యాయవాది ఇనుముల సతీష్ తల్లి ఇనుముల గౌరమ్మ అకాల మరణం చెందగా ఆమె మృత దే హ శీవద్ద నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచిన ప్రజాసంఘాల నాయకులు బూడిద గణేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ల సందీప్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంతెన లింగయ్య కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వీరు పాల్గొన్నారుద

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట మండలంలోని వడియారం గ్రామానికి చెందిన వడ్ల వజ్రమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి దశ దిశ కర్మకు చేగుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు,బికొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి రాజిరెడ్డి ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యం,వడియారం బి పార్టీ గ్రామ అధ్యక్షుడు స్వామి 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కౌడి స్వామి,వార్డు మెంబర్లు మీరు గయాస్ ఉద్దీన్,అనిల్, మామిండ్ల నరేష్ గ్రామ ప్రజలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ కారుల డిమాండ్లు నెరవేర్చాలి

- మంథని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 26, ప్రజావాణి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల ఫోరం నాయకులకు ఇచ్చిన డిమాండ్ లు నెరవేర్చాలని మంథని డివిజన్ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి కోరారు. **ప్రధాన డిమాండ్లు:**తెలంగాణ ఉద్యమ కారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.ఇచ్చిన హామీలను అమలు చేయాలి.ఉద్యమ కారుల గురుకుల విద్యాసంస్థలను ప్రభుత్వం ప్రారంభించాలి.నిరుద్యోగ ఉద్యమ కారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలి.250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ వసతులు అందించాలి.ఉద్యమ కారుల పిల్లలకు 5 శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించాలి.పిలుపు: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమ కారులకు న్యాయం జరిగేలా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని ఫోరం రాష్ట్ర కమిటీ కోరింది.

# నెల్లికుదురు లో 27 నుంచి 29 వరకు విత్తన మేళ

**ప్రజావాణి,నెల్లికుదురు:** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రం నెల్లికుదురు రైతు వేదికలో ఈనెల 27 నుంచి 29 వరకు మూడు రోజులపాటు విత్తనమేళ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విత్తన మేళాలో ప్రస్తుత ఎల్ నినో ప్రభావం తో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తక్కువ నీటితో సాగు చేయడానికి అనుకూలమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.ఆరుతడి పంటలైన పెసర, కంది,మినుము,వేరుశనగ విత్తనాలు రైతు వేదికలో లభిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పంటల ఎంపిక, సాగు యాజమాన్యం, వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన శాస్త్రీయ సూచనలపై వ్యవసాయ శాఖ అధికారుల నుంచి అవగాహన పొందవలసిందిగా రైతులను కోరారు.



# ఆగస్టు 23న బోడుప్పల్‌లో ఘనంగా బోనాల జాతర





**మేడిపల్లి జూలై 26( మన ప్రజావాణి)ద**మల్కాజ్గిరి కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్,బోడుప్పల్ లో ఆగస్టు 23న అమ్మవారి బోనాల పండుగను ఘనంగా నిర్వహించాలని గ్రామ పెద్దలు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ మేరకు ఆదివారం బోడుప్పల్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ బంగార మైసమ్మ దేవాలయంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామ పెద్దలందరూ ఏకగ్రీవంగా 2026 ఆగస్టు 23 (ఆదివారం) నాడు బోడుప్పల్‌లో బోనాల జాతరను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,నగర కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,కార్పొరేటర్ పోగుల నర్సింహ్మారెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ డివిజన్ అధ్యక్షులు బొమ్మకు కళ్యాణ్,చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి,బొమ్మకు రమేష్, నర్సింగ్ రావు గుప్తా, వీరాచారి,రసాల వెంకటేష్ యాదవ్,పోగుల వీర రెడ్డి, రాపోలు శంకరయ్య, మహేందర్ యాదవ్, చీరాల నర్సింహ్మా,పొన్నం రవి గౌడ్,పుల్లకండ్ల జంగారెడ్డి,దాన గళ్ళ యాదగిరి,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.బోడుప్పల్ బోనాల జాతరను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించి విజయవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# చిలువేరు సమ్మయ్య గౌడ్‌కు ఉప్పరపల్లి గ్రామస్తుల నీరాజనాలు.

- కష్టసుఖాల్లో తోడుండే జననేత అంటూ ప్రశంసల జల్లు!




**కేసముద్రం జూలై 26,ప్రజావాణి.**ప్రజల కష్టాల్లో అండగా నిలబడుతూ, వారి సుఖసంతోషాల్లో పాలుపంచుకునే ఉదార స్వభావుడు, సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ఉప్పరపల్లి గ్రామస్తుల మనసు గెలుచుకున్నారు. నిరంతరం ప్రజా సేవలోనే తరిస్తూ, అడిగిన వెంటనే సాయం అందించే ఆయన గుణానికి యాదవ సోదరులు మరియు బీరప్ప కురుమ యువజన సంఘం సభ్యులు ఫిదా అయ్యారు.తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉప్పరపల్లి గ్రామంలోని శ్రీ బీరప్ప దేవస్థానంలో బోనాల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల కోసం బీరప్ప కురుమ సంఘం సభ్యులు తమకు 70 టీ-షర్ట్స్ కావాలని కోరిన వెంటనే, సమ్మయ్య గౌడ్ సానుకూలంగా స్పందించి వాటిని అందజేశారు.

సమాజ సేవే నా లక్ష్యం: చిలువేరు సమ్మయ్య గౌడ్.

ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ, గ్రామాల్లో జరిగే ఆధ్యాత్మిక, సాంప్రదాయ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. సమాజ సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు.

గ్రామస్తుల మనసు తృప్తి పడేలా.

తమ విజ్ఞప్తిని ఆలకించి తక్షణమే స్పందించిన సమ్మయ్య గౌడ్‌కు బీరప్ప కురుమ సంఘం అధ్యక్షులు, సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సేవ, సామాజిక కార్యక్రమాల్లో ఆయన అందిస్తున్న నిరంతర సహకారం ఆదర్శనీయమని కొనియాడారు.సమ్మయ్య గౌడ్ కేవలం ఒక దాతగానే కాకుండా, ఉప్పరపల్లి ప్రజల కష్టసుఖాలను పంచుకునే ఒక కుటుంబ సభ్యుడిగా మారిపోయారు. నిస్వార్థంగా ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల మనసులను ఎంతగానో తృప్తి పరుస్తున్నాయి. ఏ కష్టం వచ్చినా 'నేనున్నాను' అంటూ ముందుకొచ్చే ఇలాంటి సహృదయుడు తమ ప్రాంతంలో ఉండటం తమ అదృష్టమని, ఆయన ప్రజా సేవా ప్రస్థానం ఇలాగే నిరంతరం సాగాలని గ్రామస్తులందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ టీం సభ్యులు మరియు గ్రామ పలుస పద్మ వెంకన్న (8వ వార్డు), తండా సంపత్ (9వ వార్డు), పలుస రాకేష్, ఎసల్ల సత్యనారాయణ, కొమ్మనబోయిన రంజిత్, సీలోజు విజేందర్, అలాగే బీరప్ప కురుమ సంఘం సభ్యులు యారా ముత్తయ్య, కంచ కట్టయ్య, కంకల శ్రీనివాస్, కంకల బీరయ్య, కంకల సుమన్, కంచ కుమారస్వామి, కంకల ఐలయ్య, కుండే రతన్, కుండే మహేందర్, అల్లి అశోక్, కంచ ఐలయ్య, కంకల కుమారస్వామి, కంకల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అవొపా మెరిట్ అవార్డ్స్ ప్రతిభ గల విద్యార్థులకు అవార్డులు ప్రదానం కార్యక్రమం



**జమ్మికుంట జులై 26 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణంలో ఆర్యవైశ్య అవొపా జమ్మికుంట ఆధ్వర్యంలో అవొపా మెరిట్ అవార్డ్స్ 2026కార్యక్రమం ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి సంఘ సభ్యులు పెద్దలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు10వ తరగతి ఇంటర్ డిగ్రీ ఇతర పోటీ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులను అవొపా సంఘం గుర్తించి మెమెంటోలు ప్రశంసా పత్రాలతో సత్కరించిందివేదికపై సంఘ ముఖ్య నాయకులు అధికారులు పాల్గొని అవార్డులు అందజేశారుఈ సందర్భంగా అవొపా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశమని తెలిపారు ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు అవొపా అధ్యక్షులు అకినపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారుఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆవోప అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరబోయిన రమేష్ సామానారాయణ పివి రామకృష్ణ జిల్లా బాధ్యులు ఐత సుధాకర్ మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు లెంకళ్లపల్లి శరత్ కుమార్,జమ్మికుంట అవొపా అధ్యక్షులు అకినపల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి నగేష్ మంచాల రాంబాబుజోన్ ట్రెజరర్ బచ్చు రమేష్ సంఘ సభ్యులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## లక్ష్మీపూర్‌లో ముక్కిస లచ్చవ్వ కుటుంబాన్ని పరామర్శించిన

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్



**బెజ్జంకి, జూలై 26 (ప్రజావాణి)::**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముక్కిస లచ్చవ్వ కుటుంబ సభ్యులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ముక్కిస లచ్చవ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, ఉప సర్పంచ్ హరీష్,రావుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కోసం ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు




**చిలుకూరు జూలై 26 (ప్రజావాణి):**రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి అన్నదాతల పొలాలు పాడిపంటలతో కళకళలాడాలని ఆకాంక్షిస్తూ చిలుకూరు మండలం నారాయణపురం, పాలే అన్నవరం,సీతారామపురం గ్రామ ముస్లిం సోదరులు ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు ఆలస్యంగా కురవడంతో రైతులు సాగు పనులు చేపట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వర్షాల కోసం అల్లాను ప్రార్థించారు. పంట పోలాల్లో ముస్లిం మతపెద్దలు,ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో కలిసి పవిత్ర ఖురాన్ పఠించారు. కరవు పరిస్థితుల నుంచి రైతాంగాన్ని, ప్రజలను కాపాడి సమృద్ధిగా వర్షాలు కురిసేలా అనుగ్రహించాలని అల్లాను వేడుకున్నారు.అలాగే లోకం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. రైతుల శ్రమకు తగిన ఫలితం దక్కి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లిం మతపెద్దలు, మస్జిద్ సదర్ షేక్ మౌయిన్ పాషా, షేక్ జానిమియా జిల్లా మాజీ కో ఆప్షన్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ నబీ, మండవ.వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ గండ్ర లింగస్వామి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్,దేశబోయిన సైదులు,తిప్పని వెంకటి,ఆర్ శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు పాషా, హాబిబ్,రఫీ రంజాన్,చిన్న ఖాసిం సాహేబ్,బషీర్,సితారాం పురం మతపెద్ద మైబెల్లి,దన్నే రఫీ, నాగులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆవోపా 2026 మెరిట్ విద్యార్థులకు అవార్డ్స్ కార్యక్రమాలు

- పాల్గొని అవార్డ్స్ అందజేసిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట జులై 26 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణ పరిధిలోని ఆవోపా విద్యార్థులకు 2026 10వ తరగతి ఇంటర్మీడియట్ లో మెరిట్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆవోపా 2026 అవార్డ్స్ అందించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలోని ఆవోపా విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచినందుకుగాను వారిని గుర్తించి అవార్డును అందించడం చాలా సంతోషకరం ఇలా గుర్తించడం వల్ల పిల్లలలో పోటీతత్వం నెలకొని ఒకరినొకరు పోటీతో చదివి ఉత్తమ ప్రతిభ కనబరుస్తారు అలాగే ఆవోపాలో ఉన్నటువంటి పేద విద్యార్థులకు కూడా వెన్నంటి ఉండి సహకరించాలని తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న ఆవోపా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చందా రాజు రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్,జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం వీరబొమ్మ రమేష్,సామ నారాయణ,పీవీ రామక్రిష్ణ, బచ్చు రమేష్,లెంకలపెల్లి శరత్, సుధాకర్,రమేష్,పద్మ,అకినపెల్లి శ్రీనివాస్ కొశిడ్లే నాగేష్,రాంబాబు ఆవోపా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సాదా సీదాగా సాగినా పలాస మండల సర్వసభ్య చివరి సమావేశం..

- ఎరువులు,విత్తనాలు రైతులకు అందించాం .. వ్యవసాయ అధికారి పి. పోలారావు ..
- దేవుని గుడులు మాదిరిగా బడులను కాపాడు కోవాలి..
- ఎంఇఓ పి శ్రీనివాసురావు
- ఐదేళ్లు సహరించిన వారందరికీ అభినందనలు
- ఎంపీపీ ఉంగ ప్రవీణ





**పలాస ప్రజావాణి ప్రతినిధి:**ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం ప్రతి మూడు నెలలు కు ఒకసారి జరిగే మండల సర్వ సభ్య సమావేశం ఆదివారము మండల పరిషత్ ఆఫీసులో జరిగింది. మండల పరిషత్ అధ్యక్షురాలు ఉంగ ప్రవీణ్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి పి.పోలారావు మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు ,విత్తనాలు పంపిణీ చేశామని సభకు తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు సంబంధించి మండలములో 99 శాతము వరకు వరి ఎద వ్యవసాయము రైతులు చేశారని చెప్పారు. జగన్నాథ్ సాగరము నుంచి సాగునీరు వెయ్యి ఎకరాలు కు అందిందన్నారు. టెక్కలి పట్నం వరకు వంశధార ఎడమ కాలువ ద్వారా నీరు అందించామని సభకు తెలిపారు. అనంతరము మండల విద్యాశాఖ అధికారి పి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ తల్లికు వందనము పథకము అందరి విద్యార్థులు తల్లి తండ్రులు కాతాల్లోకి డబ్బులు జమ అయ్యాయని చెప్పారు. ఒక ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అందరికి తల్లికి వందనము డబ్బులు జమ అయ్యాయని చెప్పారు.మండలలోని ఓ ఇంట్లో నుంచి చదువు తున్న నలుగురు విద్యార్థులకు తల్లికి వందనము 60 వేలు రూపాయలు ఆ విద్యార్థులు తల్లి తల్లి ఖాతాకు జమ అయ్యాయని చెప్పారు.విద్యార్థులకు పుస్తకాలు యూనిఫారం, బూట్లు అందించామని వివరించారు . ఇంకా బ్యాగ్ లు రాలేదని వచ్చిన వెంటనే విద్యార్థులకు అందిస్తామని వెల్లడి చేశారు. దేవుని గుడులు మాదిరిగా బడులను కాపాడు కోవాలనీ అలాగే ఆయా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు తల్లి తల్లిదండ్రులు ప్రోత్సాహం ఉంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సంఖ్య తగ్గదని గుర్తు చేశారు. మెగా పేరెంట్స్ కార్యక్రమం ఇక్కడ ఘనంగా నిర్వహించామని స్పష్టము చేశారు. మండల ప్రత్యేక ప్రత్యేక ప్రతినిది ఉంగ సాయి మాట్లాడుతూ ఐదేళ్ళ పాటు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందించిన మండల అధికారులకు , ప్రజా ప్రతినిధులకు జర్నలిసులకు ధన్య వాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అందించే పంటల బీమా పథకం అమలకు సంబంధించి ప్రీమియం ఇదివరకు ప్రభుత్వమే చెల్లించేదని కానీ ప్రస్తుత ప్రభుత్వము రైతులకే ప్రీమియం చెల్లింపు చేయమనడం సరికాదని తెలిపారు. ఈ సభలో ఎంపిడివో కె. వసంతకుమార్ , స్పెషల్ ఆఫీసర్ మట్ట రవికుమార్,కొర్ల మన్మధరావు, మండల ఉపాధ్యక్షుడు డి.శ్రీరాములు ,బొడ్డపాడు ఎం పీటీసీ మద్దెల పాపారావు , పలువురు అధికారులు , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ సంతోషిమాత ఆలయంలో భక్తిశ్రద్ధలతో శాకంబరి ఉత్సవం

- సోమవారం ఉదయం 10 గంటలకు లలితా పారాయణం
- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ పిలుపు
- అమ్మవారి కృపా కటాక్షాలు పొందేందుకు ఈ దివ్య కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి




**జమ్మికుంట జూలై 26 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో ఈ నెల జూలై 27 2026 (సోమవారం) ఉదయం 10:00 గంటలకు అత్యంత భక్తిశ్రద్ధలతో శాకంబరి ఉత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, అలంకరణలు నిర్వహించడంతో పాటు అనంతరం పవిత్రమైన శ్రీ లలితా సహస్రనామ పారాయణం భక్తుల సమక్షంలో జరగనుంది శాకంబరి దేవి ప్రకృతి సంపదలకు అన్నపూర్ణ స్వరూపిణిగా భక్తులు ఆరాధించే దైవం. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొంటే ఆయురారోగ్యాలు ఐశ్వర్యం సుఖశాంతులు కలుగుతాయని భక్తుల విశ్వాసంఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా పుష్పాలు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించనున్నారుఅలాగే లలితా పారాయణంలో మహిళలు యువత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని ఆలయ కమిటీ కోరింది. భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## జాతీయ తెలుగు విశేష ప్రతిభా పురస్కారానికి చెరుకు మహేశ్వర శర్మ ఎంపిక





**లిరాయికల్:జూలై26(ప్రజావాణి ):**తెలుగు భాషా సాహిత్యంలో కృషి చేస్తున్నందుకు, "తెలుగు వెలుగు ఆణిముత్యాలు" వ్యాసాలు, వివిధ రచనా వ్యాసంగం చేస్తున్నందుకు గాను రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ "జాతీయ తెలుగు విశేష ప్రతిభా పురస్కారం"కు ఎంపికైనట్లు జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహేశ్వర శర్మ రచనలు పలు పత్రికల్లో ప్రచురితమయ్యాయని, 2015లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్నారని, గతంలో జాతీయ వాగ్దేవి ప్రతిభా పురస్కారం అందుకున్నారని అన్నారు.పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలుగు భాషను బోధిస్తూ విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు పెంపొందిస్తున్నారని, సాహితీ రంగంలో చేస్తున్న కృషికి గాను విశేష ప్రతిభ పురస్కారాన్ని జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో డాక్టర్ సి.నారాయణ రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా జూలై 28 మంగళవారం సాయంత్రం న్యూఢిల్లీలోని ఆంధ్ర అసోసియేషన్ భవనంలో పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యుల సమక్షంలో అందజేస్తున్నట్లు వివరించారు.చెరుకు మహేశ్వర శర్మ పురస్కారానికి ఎంపిక కావడంపై ఉపాధ్యాయ సంఘ నాయకులు పుర్రె రమేష్, కె.రజనీకాంత్, వేల్పుల స్వామి, యాదవ్, కుంబాల శ్రీనివాస్ రెడ్డి, గట్టు రమేష్ నర్సయ్య, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, పాత్రికేయులు తదితరులు అభినందించారు.

# కార్గిల్ యుద్ధములో అమరులైన సైనికులకు ఘన నివాళులు ...

- నాటే ప్రతి మొక్క అమరులైన సైనికుల జ్ఞాపకార్థమే
- పలాస మాజీ సైనికులు సంఘ అధ్యక్షులు ఇళ్ల మన్మధ రావు





**పలాస ప్రజావాణి ప్రతినిధి**కార్గిల్ యుద్ధము లో ప్రాణాలను వదిలిన వీరులకు ఘనంగా నివాళులు అర్పించిన పలాస కాశీబుగ్గ మాజీ సైనికుల సంఘము . ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు ఇళ్ల మన్మధ రావు మాట్లాడుతూ భూమి మీద నాటే ప్రతి మొక్క కార్గిల్ యుద్ధంలో అమరవీరులైన ప్రతి సైనికుని జ్ఞాపకార్థకమేనని అన్నారు. ఉపాధ్యక్షులు బంగారు బారికి. కార్యదర్శి ఇప్పిలి తాతయ్య. కోశాధికారి ఉప్పాడ వెంకట్రాం లు అన్నారు. ఆదివారం 27వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా పలాస కాశీబుగ్గ మాజీ సైనికుల సంక్షేమ సంఘం వారు అమరులైన సైనికులకు పలాస యూనియన్ ఆఫీసులో నివాళులర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికుల జ్ఞాపకార్థం పలాస కాశీబుగ్గ ముత్యాలమ్మ కోనేరు నెహ్రూ పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1999 వ సంవత్సరం జూలై 26వ తేదీ జమ్మూ కాశ్మీర్ కార్గేల్లో జరిగిన యుద్ధంలో పాకిస్తాన్ పై విజయం సాధించిన సందర్భంగా ప్రతి సంవత్సరము జూలై 26వ తేదీ కార్గిల్ దివస్ నీ భారతదేశం మొత్తము అన్ని కార్యాలయాల్లో అందరూ అమరులైన సైనికుల గురించి స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం గురించి అనేకమైనటువంటి స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మాజీ సైనికుల సంక్షేమ సంఘం సభ్యులు కొండాల సూర్యనారాయణ . కూర్మాపు నారాయణరావు .కూర్మాపు సోమయ్య. దుప్పల సుధాకర్. సీరపు విశ్వనాథం పాల్గొన్నారు.

# కాశీబుగ్గ లోని కిడ్నీ ఆసుపత్రి ను పరిశీలించిన

- నీతి ఆయూగ్ బృందం తో పాటు ఇక్కడ ఎమ్మెల్యే గౌతు శిరీష
- ఆసుపత్రులో ఆధునిక వసతుల కల్పనకు చర్యలు







**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ,పలాస కిడ్నీ రీసెర్చ్ హాస్పిటల్‌లో మరిన్ని ఆధునిక వసతుల కల్పనకు చర్యలు -- నిపుణుల బృందంతో కలిసి ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష పాల్గొన్నారు.పలాసలోని కిడ్నీ రీసెర్చ్ హాస్పిటల్‌లో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వసతులను కల్పించే దిశగా కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు నీతి ఆయోగ్‌కు చెందిన డాక్టర్ శ్రీనివాస్ గారు, ఎయిమ్స్ నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ గారు, నిమ్స్ నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజు గారు మరియు వారి నిపుణుల బృందం ఈరోజు పలాస కిడ్నీ రీసెర్చ్ హాస్పిటల్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యురాలు శ్రీమతి గౌతు శిరీష గారితో కలిసి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, భవిష్యత్తులో అవసరమయ్యే సదుపాయాలపై సమగ్రంగా చర్చించారు. ప్రత్యేకంగా కిడ్నీ రోగులతో నిరంతరం ఫోన్ ద్వారా సంప్రదింపులు జరిపి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం, వ్యాధి పట్ల పూర్తి స్థాయి అవగాహన కల్పించడం, చికిత్సపై నిరంతర మార్గదర్శకత్వం అందించడం వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని నిపుణుల బృందం సూచించింది. అలాగే ఈ ప్రాంతంలో కిడ్నీ వ్యాధుల నివారణ, చికిత్స, పరిశోధన కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సవివరంగా చర్చించారు.ఈ పర్యటన అనంతరం ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన అదనపు వైద్య సదుపాయాలు, ఆధునిక పరికరాలు, మౌలిక వసతులు, నిధుల అవసరంపై సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించి, మరిన్ని సేవలు మరియు నిధులు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష గారు మాట్లాడుతూ, పలాస ప్రాంత ప్రజలకు అత్యుత్తమ కిడ్నీ వైద్య సేవలు అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిపుణుల బృందం సూచనల మేరకు ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి, కిడ్నీ బాధితులకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా ఆషాడం బోనాలు

- హాజరైన మాజీ మంత్రి పువ్వాడ అజయ్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం నగరంలోని 47 వ డివిజన్ లో వెలసిన శివ దుర్గ ఆలయంలో ఆషాడ బోనాలు సమర్పించే దిశగా తోట కుటుంబం ఆధ్వర్యంలోలి ఏర్పాటుచేసిన ఆషాడ బోనాల మహోత్సవంలో ఆదివారం 46, 47, 48 ప్రజలు బోనాలెత్తి టీ ఆర్ ఆర్ కాంప్లెక్స్ లో అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు జరిపించి డప్పు వాయిద్యాలత, పోతురాజులు, శివసత్తుల విన్యాసాలతో కోలాహాలంగా భారీ ఊరేగింపుగా వందలాదిమంది భక్తులతో అమ్మవారి ఆలయంలో బోనాలు సమర్పించడం జరిగింది.ఈ బోనాల పండుగ సంబరాలలో ముఖ్యఅతిథిగా మాజీకోమటిరెడ్డి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని బోనాలెత్తిలి ఊరేగింపుగా అమ్మ వారి ఆలయంలో బోనాలు సమర్పించి అమ్మవారి దైవదర్శనం అనంతరం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా తోట కుటుంబం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేస్తున్న ఈ ఆషాడ బోనాల సమర్పణ మన సంస్కృతి సాంప్రదాయానికి పెద్దపీటని ఆ అమ్మవారి కృపా కటాక్షములు మనకి ఎల్లప్పుడూ ఉండాలని ఆ తల్లి చల్లని దీవెనలతో మనమంతా నిండు నూరేళ్ళ, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుతూ ఇంత ఘనంగా ఆషాఢ బోనాల పండుగ మహోత్సవనిర్వహిస్తున్న తోట కుటుంబ సభ్యులకు బోనమెత్తిన మహిళలకు, వందలాదిగా తరలివచ్చిన భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజి సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, మాజీ జిల్లా అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, ఆర్ జే సీవిద్యాసంస్థల అధినేత గుండాల కృష్ణ, మున్నూరు కాపు సంఘ నాయకులు ఆకుల గాంధీ, పొదిల రవికుమార్, శీలంశెట్టి వీరభద్రం, పారా నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్లు కనకం భద్రం, మాటేటి రామారావు, మాటేటి నాగేశ్వరరావు మాటేటీ కిరణ్, తోట రమేష్,ఆర్తో సర్జన్ తోట లక్ష్మణ్, వెంకట్,చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, నిరంజన్,కునుపూరి మహేష్,రవీందర్, నవీన్, గోపాల్,వీరందర్, మోటే కుమార్, గాలి లక్ష్మణ్,బండా వెంకటేష్ తోట కుటుంబ సభ్యులు అభిమానులు, ఆత్మీయులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి..

- పేద ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా నిలవాలి..
- ఐవిఎఫ్ బలోపేతానికి కృషి చేయాలి..
- ఆర్యవైశ్యులు అంతా ఐక్యంగా ఉండాలి..
- ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా..





**కోదాడ జూలై 26/ ప్రజావాణి** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా.ఆర్యవైశ్యులు వ్యాపార రంగాల్లోనే కాకుండా రాజకీయంగా చైతన్యవంతులు కావాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలో ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్ ఆహ్వానం మేరకు వారి నివాసంలో వైశ్య ప్రముఖులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యుల అన్ని రంగాల్లో ముందుండి పేదలకు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఆర్యవైశ్యులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ఫెడరేషన్ నిత్యం పనిచేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఐ వి ఎఫ్ లో సభ్యత్వం తీసుకొని బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎర్ర శ్రీనివాస్ దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తాను, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యర్ర చంద్రశేఖర్,యర్ర వశిష్ట,ఆర్యవైశ్య సంఘ నాయకులు పైడిమరి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, నాగభూషణరావు, నరేష్ గుప్తా, ప్రవీణ్ గుప్తా, సురేష్ గుప్తా, వంగవీటి శ్రీను, గరణే శ్రీధర్, కందిబండ వెంకటేశ్వరరావు, చారుగండ్ల రాజశేఖర్, యాదా శ్రీను,యాదా బ్రహ్మం, బెలిదే అశోక్, హనుమంతరావు, బ్రహ్మం, ప్రవీణ్,రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమమే మా శ్వాస

- మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం.
- రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా గండు మురళి ఏకగ్రీవ ఎన్నిక.. ఉపాధ్యాయ లోకం హర్షం!




**మహబూబాబాద్ (కేసముద్రం) జూలై 26.ప్రజావాణి.**భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో అహర్నిశలు శ్రమిస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయుల అభ్యున్నతికి నిరంతరం తోడుంటామని మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. ఆదివారం జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యాయుల పట్ల ఆయన చేసిన సేవలను గుర్తించి, జిల్లా అధ్యక్షుడిగా గండు మురళిని వరుసగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం.

సేవారంగంలో నూతన సారథులు.

జిల్లా సారథి (అధ్యక్షుడు): గండు మురళి,ఉపాధ్యక్షులు: సొల్లెటి వెంకన్న, సుధాకర్, వడ్లకొండ కుమారస్వామి,ప్రధాన కార్యదర్శి (జనరల్ సెక్రెటరీ): చేపూరి వెంకన్న,సంయుక్త కార్యదర్శులు (జాయింట్ సెక్రెటరీలు): సలీం, ఉపేందర్,ఆర్థిక సంరక్షకుడు (కోశాధికారి): మాశెట్టి రాంబాబు,మార్గదర్శి (గౌరవ సలహాదారు): సత్తార్సమాచార సారథి (సోషల్ మీడియా కన్వీనర్): బట్టు పృథ్వి,సంఘ నిబంధనల మేరకు ఈ నూతన కార్యవర్గం రెండేళ్ల పాటు బాధ్యతల్లో కొనసాగుతుంది.

ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి ఉంటాం.

తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ నూతన కమిటీ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే మా మొదటి ప్రాధాన్యత. వారి సంక్షేమానికి, ఆత్మగౌరవ రక్షణకు అన్ని వేళలా అండగా ఉంటాం అని భావోద్వేగంగా ప్రకటించారు. నూతన కమిటీ ఎన్నిక పట్ల జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ, సరికొత్త కమిటీ నాయకత్వంలో అసోసియేషన్ మరింత ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సోమరిపేట పల్లె మమత బాలరాజు గౌడ్ కు కృతజ్ఞతలు

- మీ సేవా భావానికి శతకోటి వందనాలు
- గోన్యా నాయక్, గోల్యా నాయక్ తండా ప్రజలు



**వీర్నపల్లి జూలై 26 ప్రజావాణి:**రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం బావుసింగ్ నాయక్ తండా గ్రామం గౌన్యా నాయక్,గోల్యా నాయక్ తండాల ప్రజలు నిర్మిస్తున్న సేవాలాల్ మహారాజ్ జగదాంబ ఆలయ నిర్మాణం కోరకు కోరిన వెంటనే సోమరిపేట్ ముద్దుబిడ్డ, పల్లె మమత బాలరాజు గౌడ్ అల్ రిసా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ ఎన్ ఆర్ ఐ సెల్ దుబాయ్ కో-కన్వీనర్ మేము కోరిన వెంటనే మన తండా గుడి నిర్మాణం కోసం రూ 1,00,116 లక్ష నూట పదహారు రూపాయల విలువైన స్టీల్‌ను ఉదారంగా అందజేశారు.వారి దాతృత్వానికి మన తండా ప్రజలందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము ఈ సందర్భంగా తండా వాసులు మాట్లాడుతూ దానం చేసిన చేయి ఎప్పుడూ గొప్పదే దేవుని సేవలో చేసిన సహాయం తరతరాలకు నిలిచే పుణ్యమాని సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత ఆశీస్సులు వారి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని తండాల ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నట్టు తెలియజేశారు

# 30 వ తేదీన చలో న్యామద్దల

- ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి





**అనంత పురం జూలై 26 ప్రజా వాణి :**ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న "చలో న్యామద్దల" నిరసన కార్యక్రమానికి సంబంధించి చేపట్టనున్న పాదయాత్ర మార్గం, సభా ప్రాంగణం స్థలాన్ని రాప్తాడు మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై నాయకులకు పలు సూచనలు చేస్తూ, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాయలసీమ నీటి హక్కుల పరిరక్షణకు తమ మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు...

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

- వెల్గటూర్ బ్రిడ్జిపై నుండి దూకి ఘటన



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, వెల్గటూర్ జులై 16(ప్రజావాణి):**మద్యానికి బానిసై మానసిక స్థితి సరిగా లేక ఓ వ్యక్తి వెల్గటూర్ గ్రామ శివారులోని బ్రిడ్జిపై నుండి నీటిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ... ఉట్నూర్ గ్రామానికి చెందిన పల్లపు భూమన్న (35) అనే వ్యక్తి కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో మానసిక ప్రశాంతత కోల్పోయి విచిత్రంగా ప్రవర్తిస్తూ, కుటుంబ సభ్యులను కారణం లేకుండా దుర్భాషలాడేవాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 24న సాయంత్రం సుమారు 7 గంటల ప్రాంతంలో పని ఉందంటూ ఇంటి నుండి బయటకు వెళ్లాడు.అదే రోజు రాత్రి వెల్గటూర్ శివారులోని బ్రిడ్జిపై నుండి నీటిలోకి దూకి చనిపోయాడు. భర్త మద్యానికి బానిసై, మానసిక స్థితి కోల్పోవడంతోనే ఈ దారుణానికి ఒడిగట్టాడని, ఆయన మరణంపై ఎవరిపైనా ఎలాంటి అనుమానం లేదని మృతుడి భార్య పల్లపు లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై తదుపరి విచారణ జరుపుతున్నట్లు వెల్గటూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉదయ్ కుమార్ తెలిపారు.

# మల్లన్నపేటలో యువకుడు మిస్సింగ్.... కేసు నమోదు



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, గొల్లపల్లి జులై 26(ప్రజావాణి):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామానికి చెందిన బుర్ర శ్రీధర్ (28) అనే యువకుడు కనిపించకుండా పోయినట్లు గొల్లపల్లి పోలీసులు తెలిపారు. ఈ నెల 25 శనివారం ఉదయం 7 గంటల సమయంలో శ్రీధర్ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని, బాధితుని తల్లి బుర్ర భాగ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ ఏం కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. శ్రీధర్ ఎత్తు సుమారు 5.5 అడుగులు, రూపురేఖలు చామన ఛాయ, ఇంటి నుండి బయటకు వెళ్లిన సమయంలో బ్లాక్ టీ-షర్ట్ ధరించినట్లు తెలిపారు. ఈ యువకుడి ఆచూకీ తెలిసిన వారు లేదా ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని ఎస్ ఐ కృష్ణ సాగర్ రెడ్డి కోరారు.

# మేడిపల్లిలో కరెంట్ షాక్‌తో రెండు బర్రెల మృతి



**మొయినాబాద్ మండలం, మేడిపల్లి, జూలై 26 (ప్రజావాణి):** మొయినాబాద్ మండలంలోని మేడిపల్లి గ్రామంలో విద్యుత్ లీకేజీ కారణంగా రెండు బర్రెలు కరెంట్ షాక్‌కు గురై మృతి చెందాయి. గ్రామ శివారులో మేత మేస్తున్న సమయంలో విద్యుత్ స్తంభం వద్ద విద్యుత్ లీకేజీకి గురికావడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో రెండు బర్రెలు మృతి చెందడంతో యజమాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే ఘటనకు కారణమని ఆరోపిస్తూ, ప్రభుత్వం, అధికారులు స్పందించి బాధితుడిని ఆదుకోవాలని, తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ స్తంభాలు, లైన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

# పింఛన్ వచ్చే వరకు కరెంట్ బిల్లు గడువు ఇవ్వాలి: సింగరేణి రిటైర్డ్ కార్మికుల విజ్ఞప్తి

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 26, ప్రజావాణి:** సింగరేణి రిటైర్డ్ కార్మికులు విద్యుత్ బిల్లుల చెల్లింపుపై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల మొదటి వారంలోనే పింఛన్ అందుతుండగా, విద్యుత్ శాఖ మాత్రం నెలాఖరులో (20వ తేదీ నుంచి 30వ తేదీ మధ్య) బిల్లు చెల్లించాలని,లేకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని హెచ్చరిస్తోందని తెలిపారు.పింఛన్ వచ్చిన తర్వాత బిల్లు చెల్లించేలా గడువు పొడిగించాలని, రిటైర్డ్ కార్మికుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ మానవతా దృక్పథంతో వ్యవహరించాలని వారు కోరారు

# 20 ఏళ్ల నిరీక్షణకు ముగింపు... మరో కొత్త బస్ సర్వీస్ ప్రజలకు అంకితం

- **వేములవాడ బస్ డిపో నుంచి ఎనగల్ బండపల్లి మరిమడ్ల మీదుగా నిజామాబాద్ జిల్లా సిరికొండ వరకు నూతన ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభం**



**ప్రజావాణి వేములవాడ టౌన్ 26 జులై 2026:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలో వేములవాడ బస్ డిపో నుండి చందుర్తి మండలం ఎనగల్, బండపల్లి, మరిమడ్ల మీదిగా నిజామాబాద్ జిల్లా సిరికొండ వరకు నూతన బస్ సర్వీస్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు..ఈ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం ద్వారా రెండు జిల్లాల మధ్య కనెక్టివిటీ పెరిగి రవాణా సౌకర్యం మరింత బలోపేతం కానుంది..

# అనాజీపూర్ రైతు నీల అశోక్





**రాయపోల్ జూలై 26( ప్రజావాణ)** రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామానికి చెందిన రైతు నీల అశోక్ తన సొంత పట్టా భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వి తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ మేరకు రాయపోల్ తహసీల్దార్ కార్యాలయం, రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రైతు అశోక్ తెలిపిన వివరాల ప్రకారం, మండల పరిధిలోని మంతూర్ గ్రామ శివారులో తన పేరుపై ఉన్న సర్వే నంబర్ 382 లో విస్తీర్ణం 24 గుంటల పట్టా భూమిలో తన అనుమతి లేకుండానే అనాజీపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి జేసీబీతో మట్టిని తవ్వించి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలించినట్లు ఆరోపించారు. ఈ విషయం అనంతరం తన దృష్టికి వచ్చిందని, ఈ అక్రమ తవ్వకాల వల్ల భూమికి తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.తన భూమికి జరిగిన నష్టాన్ని అంచనా వేసి తగిన న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి అక్రమ తవ్వకాలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.పట్టా భూమిలో యజమాని అనుమతి లేకుండా మట్టి తవ్వడం, తరలించడం చట్టవిరుద్ధమని పేర్కొన్న నీల అశోక్, రెవెన్యూ మరియు పోలీసు శాఖ అధికారులు సంఘటన పై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎనిమిది దశాబ్దాలుగా ఇక్కడ జీవనము సాగిస్తున్నాం...

- కొందరు దౌర్జన్యంగా తమను గ్రామము నుండి వెళ్లగొట్టే చర్యలు చేస్తున్నారు..
- జాతీయ ఎస్టీ ,అలాగే , మానవ హక్కుల కమిషన్ లకు పిర్యాదు చేశాం..
- తమకు న్యాయము చేయాలని బాధిత గిరిజన కుటుంబాలు కోరుతున్నారు..
- మద్దతు ప్రకటించిన గిరిజన శక్తి సంక్షేమ సంఘం అలాగే ఆంధ్ర ప్రదేశ్ రైతుకూలీ సంఘము...







**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లా మెలియాపుట్టి మండలం సవర చీపురుపల్లి గ్రామంలోని సర్వే నెం.10-3లో సుమారు 80 సంవత్సరాలుగా నివసిస్తూ, వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్న 11 గిరిజన (ఎస్టీ) కుటుంబాలు ప్రస్తుతం తీవ్ర భయాందోళనల మధ్య జీవిస్తున్నాయని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి. వీరికి మద్దతును ప్రకటించిన గిరిజన శక్తి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సవర నర్సింహ మూర్తి అలాగే రైతుకూలీ సంఘము రాష్ట్ర నేత కోనేరు రమేష్, మానవ హక్కుల సంఘం రాష్ట్ర నేత సవర.నారాయణ.రావు లు ఉన్నారు. వారు తెలిపిన వివరాలిలా ఉన్నాయి..బాధిత కుటుంబాల కథనం ప్రకారం, తమ తాతలు, ముత్తాతల కాలం నుండి ఇదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తూ జీవనం సాగిస్తున్నామని, ప్రభుత్వం కూడా రోడ్లు, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించడం ద్వారా తమ నివాసాలను గుర్తించిందని పేర్కొంటున్నారు.అయితే ఇటీవల కొందరు వ్యక్తులు తమను గ్రామం నుండి బలవంతంగా వెళ్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, తీవ్ర స్థాయిలో బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. “ఇళ్లు కూల్చివేస్తాం”, “చంపేస్తాం”, “నరికేస్తాం”, “మీకు ఇక్కడ ఉండే హక్కు లేదు” వంటి మాటలతో బెదిరింపులు ఎదుర్కొంటున్నామని, తమ సాగుభూముల్లోకి ప్రవేశించి ఎన్నో సంవత్సరాలుగా పెంచుకున్న చెట్లను నరికివేయడం, కంచెలు మరియు ఇతర ఆస్తులను ధ్వంసం చేయడం వంటి సంఘటనలు జరిగాయని బాధిత కుటుంబాలు పేర్కొన్నాయి.ఈ పరిణామాల వల్ల మహిళలు, వృద్ధులు, చిన్నారులు సహా 11 కుటుంబాలు తీవ్రమైన భయంతో జీవిస్తున్నాయని, పగలు పొలాలకు వెళ్లడానికి, రాత్రి ఇళ్లలో ప్రశాంతంగా నిద్రపోవడానికి కూడా భయపడే పరిస్థితి నెలకొందని తెలిపారు. పిల్లల చదువు, కుటుంబాల జీవనాధారం, భద్రత, భవిష్యత్తు అన్నీ అనిశ్చితిలో పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.భూమికి సంబంధించిన ఏవైనా వివాదాలు ఉంటే వాటిని చట్టబద్ధమైన రెవెన్యూ అధికారులు లేదా న్యాయస్థానాలే పరిష్కరించాలని, చట్టాన్ని ఎవ్వరూ తమ చేతుల్లోకి తీసుకుని దశాబ్దాలుగా నివసిస్తున్న గిరిజన కుటుంబాలను బెదిరించడం, బలవంతంగా ఖాళీ చేయించడం, చెట్లు నరికివేయడం లేదా ఆస్తులను ధ్వంసం చేయడం సమంజసం కాదని బాధితులు పేర్కొన్నారు.ఇప్పటికే ఈ విషయంపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (NCST), జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC) మరియు సంబంధిత అధికారులను ఆశ్రయించి ఫిర్యాదులు సమర్పించినప్పటికీ, తమకు పూర్తి స్థాయి రక్షణ లభించలేదని వారు తెలిపారు.

# పాత పెన్షన్ అమలు చేయాలి

- **జనజాగరణ బైక్ ర్యాలీకి సంపూర్ణ మద్దతు**





**రాయికల్ ; జూలై 26(ప్రజావాణి)** ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తుకు భరోసా కల్పించే పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేసి, ఉద్యోగుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ నాయకత్వంలో చేపట్టిన జనజాగరణ బైక్ ర్యాలీ యాత్రకు రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం జగిత్యాల జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ఈ సందర్భంగా కోరుట్ల జూనియర్ కళాశాల మైదానం నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆర్.యు.పి.పి.టి.ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యదర్శి ప్రభుకు వినతిపత్రాన్ని అందజేశారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందుబాటులో లేకపోవడంతో చరవాణి ద్వారా స్పందిస్తూ, సీపీఎస్ ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి తన పూర్తి మద్దతు ఉంటుందని, ఈ అంశాన్ని పార్టీ దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఉద్యోగ ఉపాధ్యాయులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన పాత పెన్షన్ విధానం అమలు, ఇతర హామీలన్నీ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి.టి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల రాజేంద్ర ప్రసాద్, జిల్లా గౌరవ అధ్యక్షులు అలకట్టు సత్యనారాయణ, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నూనావత్ రాజు, కోగిల కృష్ణ, టియస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యాంసుందర్, అంబటి భూమేశ్వర్, వేల్పుల రఘు, శివరామకృష్ణ, సర్వ సతీష్, మ్యాన పవన్, సాయి కుమార్, సుమలత, భవాని, వందన, రాధ, సంధ్య, శ్వేత, రజిని, ఉదయ, రూప తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు గ్రహీత ముత్యాల నర్సింలుకు ఘన సన్మానం

- **జాతీయ గౌతమ బుద్ధ అవార్డు అందుకున్న సామాజిక సేవకుడికి ఘనాభినందనలు.**





**రాయపోల్ జూలై26 (ప్రజావాణి)** బుద్ధుడు పూలే అంబేద్కర్ సిద్ధాంతం ఆచరిస్తూ ప్రచారం చేస్తూ జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక గౌతమ బుద్ధ అవార్డు అందుకుని సిద్దిపేట జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన బీఎస్ఐ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు రజక ధమ్మచారికి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమం ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రం ఎస్వీ ఫంక్షన్ హాల్ నిర్వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత, బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఉప్పర మల్లేశం, జిల్లా అధ్యక్షులు ఎనగందుల శంకర్ బోధి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బుద్ధుడు బోధించిన కరుణ, సమానత్వం, అహింస, మానవత్వం వంటి విలువలను, మహాత్మా జ్యోతిరావు పూలే ప్రతిపాదించిన విద్య, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల సాధికారత, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చూపిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, రాజ్యాంగ విలువలు ప్రజల్లో విస్తృతంగా చైతన్యం కల్పించేందుకు ముత్యాల నర్సింలు ఎన్నో సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తున్నారని పలువురు వక్తలు కొనియాడారు. బౌద్ధ ధర్మ ప్రచారం, సామాజిక చైతన్యం, మూఢనమ్మకాల నిర్మూలన, యువతలో రాజ్యాంగ అవగాహన పెంపు, బహుజన ఐక్యత కోసం ఆయన చేసిన సేవలు విశేషమని పేర్కొన్నారు.ఈ సేవలకు గుర్తింపుగా ఆయనకు జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక “గౌతమ బుద్ధ అవార్డు” లభించగా, ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం సిద్దిపేట జిల్లాకే గర్వకారణమని, యువతకు ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సన్మాన కార్యక్రమాన్ని బీఎస్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ, బుద్ధ విహార్ మైత్రి సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ, డీపీఎస్ ధమ్మపద ఫిలోమత్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించాయి.అలాగే పలువురు వక్తలు మాట్లాడుతూ బుద్ధుడు- పూలే-అంబేద్కర్ సిద్ధాంతాలే సమాజ అభ్యున్నతికి మార్గదర్శకాలని, కుల వివక్ష నిర్మూలన, సామాజిక సమానత్వం, మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఆ మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బౌద్ధ సంఘాల ప్రతినిధులు, సామాజిక సంస్థల నాయకులు, బహుజన ఉద్యమకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై నర్సింలు సేవలను ప్రశంసించారు.అనంతరం ముత్యాల నర్సింలు మాట్లాడుతూ, బుద్ధుడు, మహాత్మ పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలోనే తన జీవితాంతం సామాజిక సేవ కొనసాగిస్తానని, అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్యా చైతన్యం, రాజ్యాంగ పరిరక్షణ, బౌద్ధ ధర్మ ప్రచారం కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ గుర్తింపు తన ఒక్కరికే కాకుండా సమాజ మార్పు కోసం కృషి చేస్తున్న ప్రతి సామాజిక కార్యకర్తకు దక్కిన గౌరవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు తుమ్మ శ్రీనివాస్, చిప్పల యాదగిరి, దుబాషి సంజీవ్, బిఎస్ఐ కోశాధికారి సాయిబాబు, జిల్లా కమిటీ సభ్యులు తిరుపతిరావు, తిరుపతి, పుట్ట రాజు, జర్నలిస్ట్ మహేష్, బోనాల స్వామి, మేకల రాములు, అరుణోదయ సాయి, ఎద్దు నరేందర్, తాళ్ళపల్లి యాదగిరి, అడ్వకేట్ పాండరి, రాజేశ్వరరావు, వాసుదేవ రెడ్డి, ఆకారం సత్యం,రాజు, మహేందర్, ప్రేమ కుమార్, గౌతం తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ పట్టణంలో అగ్నిప్రమాదం తప్పిన ముప్పు

- **వినాయక హిల్స్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు**
- **రూ. 3 లక్షల ఆస్తి నష్టం.. ప్రాణనష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న స్థానికులు**
- **బాధితులను పరామర్శించిన కౌన్సిలర్ దుర్గం మల్లికార్జున్ గౌడ్,మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్ గుప్తా**



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జూలై 26:** వికారాబాద్ పట్టణ పరిధిలోని వినాయక హిల్స్ 31వ వార్డులో స్థానిక ఇంటి యజమాని పాండు నాయక్ ఇంట్లో అద్దెకు ఉంటున్న నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదవశాత్తు చెలరేగిన మంటలు ఒక్కసారిగా వేగంగా విస్తరించాయి.మంటలను గమనించిన కుటుంబ సభ్యులు భయంతో వెంటనే బయటకు పరుగులు తీయడంతో పెద్ద ముప్పు తప్పి,ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు.అనంతరం స్థానికులు అందించిన సమాచారంతో ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో మంటలను పూర్తి స్థాయిలో అదుపులోకి తీసుకువచ్చారు. కాగా,ఈ ప్రమాదంలో ఇంట్లోని విలువైన సామాగ్రి కాలిబూడిదై సుమారు రూ.3 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా వేయగా,ప్రాణనష్టం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.అనంతరం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను సేకరించి విచారణ జరుపుతున్నారు.విషయం తెలుసుకున్న వెంటనే 31వ వార్డు కౌన్సిలర్ దుర్గం మల్లికార్జున్ గౌడ్,మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్ గుప్తా ఘటనా స్థలానికి చేరుకుని నష్టపోయిన బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి.దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి ప్రభుత్వ పరంగా తగిన ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఈ సందర్భంగా వారు భరోసా ఇచ్చారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

- కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి ఇంద్రసేనారెడ్డి

**తొర్రూర్ జూలై 26(ప్రజావాణి)** బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించి పరామర్శించిన జక్కా మహబూబ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి. ఆదివారం తొర్రూరు మండలంగుర్తురుగ్రామానికి చెందిన సింగారం సుగుణమ్మ మృతి చందగా విషయం తెలుసుకున్న తొర్రుర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి, సుగుణమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి బాధితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం 3000 వేల రూపాయలు 25 కేజీల బియ్యాన్ని అందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ఎర్పుల వెంకటమ్మ మృతిచెందగా ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు 3000 రూపాయలతో పాటు25 కేజీల బియ్యం అందించారు. రెండు బాధిత కుటుంబాలకు కలిపి ఒక్కొక్క కుటుంబానికి మూడు వేల చొప్పున 6000 ఒక్కొక్క కుటుంబాలకి 25 కేజీల చొప్పున 50



కేజీల బియ్యాన్ని ఇరు కుటుంబాలకు అందించి వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్ రెడ్డి ఇంద్రసేనారెడ్డిలు మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టిపీసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరి రవీంద్ర చారి, గుర్తురు గ్రామ సర్పంచ్



ఇసంపెల్లి కవిత బాలకృష్ణ, మాజీ సర్పంచ్ గడీల మాధవి సాయిలు, వెన్నం సోమిరెడ్డి, వేల్పుల మహేందర్,మహంకాళి సంపత్, యర్రం రాజు యాదవ్, ఇసంపల్లి ఐలయ్య, అన్వేష్ గౌడ్, ఆవుల కుమార్ యాదవ్,, చింత భాస్కర్, గుద్దేటి వెంకటేశ్వర్లు, బొమ్మగాని వెంకన్న, బోర్ర ఎల్లయ్య, వేర్పుల బుచ్చి రాములు, ఈదునూరి పరుశురాములు, వేర్పుల వెంకన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు మహిళలు, యువకులుతదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనే సమయస్ఫూర్తి.. కేసముద్రం రైతుకు వ్యవసాయ శాఖ అండ!

- నేటి నుంచే 'ఆరుతడి విత్తన మేళా'.. వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు దిక్సూచి.
- మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకన్న.

**కేసముద్రం, జూలై 26, ప్రజావాణి.** ప్రకృతి కన్నెర్ర చేసినా, ఎల్-నినో ప్రభావంతో రుతుపవనాలు ముఖం చాటేసినా.. కేసముద్రం మండల రైతాంగం అధైర్యపడాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ నిరూపించింది. వరి సాగుపై సందిగ్ధంలో ఉన్న రైతులకు దారి చూపిస్తూ, తక్కువ నీటితోనే నిలకడైన ఆదాయాన్ని ఇచ్చే ఆరుతడి పంటల వైపు వారిని నడిపించేందుకు అధికారులు ఒక గొప్ప కార్యాచరణతో ముందుకు వచ్చారు. ఈ నెల 27 (సోమవారం) నుండి కేసముద్రం 'రైతు వేదిక'లో ప్రత్యేక విత్తన మేళా ప్రారంభం కానుంది. ఈ మేరకు మండల వ్యవసాయ అధికారి వెంకన్న ఆదివారం ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు.

మార్కెట్ తిరగాల్సిన పనిలేదు.. రైతు వేదికలోనే విత్తన సరఫరా!

రైతులకు రవాణా భారం తగ్గించేందుకు, దళారీల దోపిడీ లేకుండా చేసేందుకు వ్యవసాయ శాఖ సరికొత్త వ్యూహాన్ని అమలు



చేస్తోంది. నాణ్యమైన కంది, పెసర, మినుము వంటి పప్పుధాన్యాల విత్తనాలను నేరుగా ప్రభుత్వ ఆధ్వర్యంలో రైతు వేదికలోనే అందుబాటులో ఉంచుతున్నారు. వీటితో పాటు డిమాండ్ ఎక్కువగా ఉండే మొక్కజొన్న విత్తనాలను సైతం ప్రైవేట్ డీలర్ల సమన్వయంతో అదే ప్రాంగణంలో రైతులకు నేరుగా సరఫరా చేసేందుకు సర్వం సిద్ధం చేశారు. విత్తనాల కోసం రైతులు పట్టణాలకు పరుగులు తీయాల్సిన అవసరం లేకుండా ఒకే చోట అన్ని రకాలు దొరికేలా ఏర్పాటు చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

నష్టాల వరి వద్దు.. లాభాల ఆరుతడి ముద్దు.



ప్రస్తుత నీటి ఎద్దడి పరిస్థితుల్లో వరి సాగు పెను భారంగా మారే ప్రమాదం ఉందని వ్యవసాయ అధికారి హెచ్చరించారు. దానికి ప్రత్యామ్నాయంగా తక్కువ పెట్టుబడి, స్వల్ప కాల వ్యవధిలో చేతికి వచ్చే ఆరుతడి పంటలు వేసుకోవడం వల్ల భూసారం పెరగడమే కాకుండా, మార్కెట్లో మంచి ధర లభిస్తుందని ఆయన వివరించారు. మండలంలోని రైతాంగమంతా ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సోమవారం నుండి ప్రారంభమయ్యే విత్తన మేళాకు తరలిరావాలని ఆఫీసర్లు కోరుతున్నారు. సంక్షోభ సమయాల్లో రైతుకు అండగా నిలవడంలో కేసముద్రం వ్యవసాయ శాఖ చూపిన ఈ చొరవ నిజంగా అభినందనీయం.

# వేములవాడ రాజన్న క్షేత్రానికి రూ.99.40 కోట్లు మంజూరు.. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హర్షం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను,ద కృషి అభినందనీయం..
- నిధుల వరదతో వేములవాడకు మహర్దశ: పుల్కం రాజు
- పాలకవర్గంతో కలసి విప్ ఆది శ్రీనివాస్నుకలసి సత్కరించిన మున్సిపల్ చైర్మన్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు ధన్యవాదాలు తెలియజేసిన వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**ప్రజావాణి వేములవాడ టౌన్ 26 జులై 2026** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం సమగ్ర అభివృద్ధి, విస్తరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం మరో రూ.99.40 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు సంబంధిత శాఖ అధికారులు శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తాజా నిధుల మంజూరుతో ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం నిధులు రూ.249.40 కోట్లకు చేరుకున్నాయి. రాజన్న ఆలయాభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేయడంపై వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు ఆధ్వర్యంలో వైస్ చైర్మన్, పాలకవర్గ కౌన్సిలర్లతో కలిసి




స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించి వారు అభివృద్ధిపై చర్చించారు. ?అనంతరం వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, మన వేములవాడ పుణ్యక్షేత్రానికి మహర్దశ పట్టిందని ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతర కృషి, పట్టుదలతోనే రాజన్న ఆలయానికి రూ.249.40 కోట్ల భారీ నిధులు మంజూరయ్యాయని కొనియాడారు. వేములవాడ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కు, నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సహా ఇతర మంత్రులకు మున్సిపాలిటీ తరఫున, ప్రజల తరఫున మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేశంలోనే అత్యంత ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటిగా వెలుగొందుతున్న రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం దశలవారీగా నిధులు విడుదల చేస్తోందని చైర్మన్ పుల్కం రాజు పేర్కొన్నారు. గత 2023-24 బడ్జెట్లో రూ.50 కోట్లు, 2024-25 బడ్జెట్లో రూ.100 కోట్లు విడుదల చేయగా, ఇప్పుడు మరో రూ.99.40 కోట్లు మంజూరు చేయడం ద్వారా ఆలయ విస్తరణ, మౌలిక వసతుల కల్పన పనులు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయని చెప్పారు. ఇప్పటికే 45 శాతం పనులు పూర్తయ్యాయని, త్వరలోనే భక్తులకు అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చి వేములవాడ పట్టణం ఆధ్యాత్మికంగానే కాకుండా పర్యాటకంగానూ ఎంతగానో అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాట్లాడుతూ, ఆలయాభివృద్ధికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రికి, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. శృంగేరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారి సలహాలు, సూచనలతో పనులు ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

# పరుగుల వీరుడు గెరిగంటి లక్ష్మీనారాయణ

**ప్రజావాణి జూలై: 26 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**

31 కిలోమీటర్లు నాన్ స్టాప్ రన్నింగ్.. 3 గంటల 9 నిమిషాల్లో కంప్లీట్ చేసిన పరుగుల వీరుడు గెరిగంటి ..

ఆరోగ్యమే మహాభాగ్యం అని అంటారు మన పెద్దలు. లాంగ్ రన్నింగ్ అనే పదం ప్రధానంగా వార్తల్లో నిలుస్తోంది. అది ఆరోగ్యం మరియు ఫిట్‌నెస్ (ఫిజికల్ రన్నింగ్), హెల్త్ అండ్ ఫిట్‌నెస్ కి సంబంధించిన లాంగ్ రన్నింగ్ పై శారీరక దృఢత్వం కోసం సుదీర్ఘ దూరం పరుగెత్తేది. వయసు పెరిగే కొద్దీ ఊపిరితిత్తుల సామర్థ్యం, గుండె పనితీరు మారుతుంటాయి. అందువల్ల వయసును బట్టి అలసిపోకుండా ఎంతసేపు పరుగెత్తాలనే దానిపై శారీరక దృఢత్వాన్ని కష్టపడితే చేరుకుంటామని తెలియజేస్తున్నారు బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, కౌన్సిలర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, గొప్ప సంఘసంస్కర్త, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పదవుల్లో అతను గొప్ప వ్యక్తి. ఆ పరుగుల వీరుడు పేరే గెరిగంటి లక్ష్మీనారాయణ. నిత్యం ప్రజల్లో ఉంటూ ఏదో ఒక సామాజిక సేవ చేస్తూ అందరి మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి. అలాంటి వ్యక్తి ఏకంగా 31 కిలోమీటర్లు లాంగ్ రన్ లో పాల్గొన్నాడు అంటే మామూలు విషయం కాదు. ఆదివారం నాడు తెల్లవారుజామున




4 గంటలకు లాంగ్ రాన్ మొదలుపెట్టాడు. కామారెడ్డి నుండి ముత్యంపేట్, వయా దోమకొండ మీదుగా బీబీపేట్ మండలంలోని తుజాల్ పూర్ గ్రామం ( కామారెడ్డి జిల్లా ముగింపు ) వరకు 31 కిలోమీటర్లు నాన్ స్టాప్ రన్నింగ్ చేశాడు. 3 గంటల 9 నిమిషాల్లో లాంగ్ రన్ ని పూర్తి చేశాడు. ఇది అతను పరుగుల పందెంలలో చేసిన గొప్ప మహిళ రాయి అని అని చెప్పవచ్చు. గెరిగంటి లక్ష్మీనారాయణ సుమారు 47 సంవత్సరాల వయస్సు ఉండవచ్చు కానీ వయస్సు పెరిగే కొద్దీ పరుగులు పెరుగుతున్నాయి కానీ తను మాత్రం అలసిపోవడం లేదు. షార్ట్ రన్, లాంగ్ రన్ లలో ఎన్నో మెడల్స్, బహుమతులు, సత్కారాలు, పొందిన పరుగుల వీరుడు. ఎందరో మన్ననలు పొందుతూ పరుగుల్లో పిడుగురాయుడుగా రోజు రోజుకు పరుగును పెంచుతున్నాడు. పరుగుకు వయస్సుతో సంబంధం లేదని తన పరుగుతో నిరూపిస్తున్నాడు. పరుగు కేవలం మైదానంలోనే కాకుండా అటు జనంలో ప్రజాసేవతో కూడా నిరూపిస్తున్న కామారెడ్డి ముద్దుబిడ్డ గెరిగంటి లక్ష్మీనారాయణ.

# తెలంగాణ గౌడ యువజన సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా అబ్బసాని సందీప్ గౌడ్ నియామకం



**ప్రజావాణి వేములవాడ టౌన్ 26 జులై 2026:** రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట గ్రామానికి చెందిన, అబ్బసాని శంకర్ గౌడ్, కుమారుడు, అబ్బసాని సందీప్ గౌడ్ ను,తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్ ఆదేశాల మేరకు, గౌడ జాతి సంక్షేమం, హక్కుల పరిరక్షణ మరియు సంఘ బలోపేతం కోసం చేస్తున్న సేవలను గుర్తించి శ్రీ అబ్బసాని సందీప్ గౌడ్ గారిని తెలంగాణ గౌడ యువజన సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా అబ్బసాని సందీప్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్ గారికి, రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో గౌడ యువతను సంఘటితం చేస్తూ, గౌడ జాతి అభివృద్ధి, హక్కుల సాధన, సంక్షేమ కార్యక్రమాల అమలుకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

# అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి

**దమ్మపేట, ప్రజావాణి న్యూస్ , జూలై 26:** అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం శ్రీరాంపురం గ్రామం మూల మలుపు వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ బెజవాడ ప్రేమ్ కుమార్(35) అక్కడికక్కడే మృతి చెందాడు.



స్థానికులు వెంటనే స్పందించినప్పటికి మృతి డి తలకు తీవ్ర గాయం అవ్వడం చేత అక్కడికక్కడే ప్రాణాలోదిలాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటన చూసి భార్య గుండెలవసేలా రోదిస్తున్న సంఘటన చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

# విఠలేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు, మహా అన్నదాన కార్యక్రమం





**ప్రజావాణి ప్రతినిధిబీర్కూర్:** బీర్కూర్ మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి విఠలేశ్వర దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక పూజలు, మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా గ్రామానికి చెందిన భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధల మధ్య మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని సేవలందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, చామకూర రాజు, కుర్రి కృష్ణ, వడ్ల బసవరాజ్, మల్లెల మారుతి, నాందేవ్ సార్, పటేల్, బజరంగ్, కాసుల గజేందర్, సింగని పిరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేపు పిరమిడ్ లో గురు పౌర్ణమి వేడుకలు

- 24 గంటలు ధ్యాన జ్ఞాన కార్యక్రమాలు..

**ఆర్మూర్ టౌన్, జూలై 26(మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నవనాథ సిద్దుల గుట్టపై ఈనెల 28వ తేదీన గురు పూర్ణిమ సందర్భముగా నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మందిరంలో గురుపూర్ణిమ



వేడుకలు నిర్వహిస్తున్నట్లు పిఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షులు, న్యాయవాది సాయి కృష్ణారెడ్డి ఆదివారం తెలిపారు. ఈనెల 28 ఉదయం 7 గంటల నుండి బుధవారం ఉదయం 7 గంటల వరకు 24 గంటల పాటు అఖండ ధ్యాన జ్ఞాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ధ్యాన జ్ఞాన కార్యక్రమానికి జ్ఞాన దాతలుగా కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు కేదానంద స్వామి, గీతా విజన్ వ్యవస్థాపకులు స్వామి స్థిత ప్రజ్ఞానందా సరస్వతి స్వామి, మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్ట్ కార్యదర్శి బ్రాహ్మణరత్న మారం శివప్రసాద్, బ్రహ్మర్షి ప్రేమ్ నాథ్, మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు దామోదర స్వామి, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి, ఇతర మాస్టర్లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ గురు పూర్ణిమ వేడుకలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. భక్తులందరికీ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం ధ్యానామృతం, సాయంత్రం అల్పాహారం అందజేస్తామన్నారు.

# జర్నలిస్టు మోహన్ బాబు చిత్రపటానికి నివాళులు

- అంత్యక్రియలలో పాల్గొన్న టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ..



**ఆర్మూర్ టౌన్, జూలై 26(మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణం మామిడిపల్లిలో నివసించే జర్నలిస్టు కనుగుట్ట మోహన్ బాబు మృతి చెందడంతో ఆదివారం జరిగిన అంత్యక్రియలలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి గంగా మోహన్ పాల్గొని నివాళులర్పించారు. కొన్ని సంవత్సరాల నుంచి పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న మోహన్ బాబు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. మోహన్ బాబు చిత్రపటానికి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ మాట్లాడుతూ మోహన్ బాబు కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చిన తాము అండగా ఉంటామని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. జర్నలిస్టుల మధ్య ఉన్న ఆత్మీయత, ఐక్యతకు ఈ పరామర్శ నిదర్శనం అన్నారు. జర్నలిస్టులు అందరూ ఐక్యంగా ఉండి ఇలాంటి కష్ట సమయంలో అండగా ఉండాలని కోరారు. ఇందులో నవనాథపురం ప్రెస్ క్లబ్ సభ్యులు తమ్మె వినోద్, బారడ్ గణేష్, తొగర్ల రాజేందర్, తిరుపతి, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## వర్షాలు పడాలని నూటొక్క బిందెల నీటితో బొడ్రాయి,వనదేవతకు జలాభిషేకం చేస్తున్న మహిళలు




**చిలుకూరు జులై 26(ప్రజావాణి):**చిలుకూరు మండలంలోని రామాపురం గ్రామంలో మహిళలు, గ్రామ పెద్దలు కలిసి శ్రీరాముల వారి గుడి దగ్గర ఉన్నటువంటి బొడ్రాయి, వనదేవతకు నూట ఒక్క బిందెలతో జలాభిషేకం చేశారు. దేశవ్యాప్తంగా వర్షాలు కురవాలని డ్యాముల నిండి పాడిపంటలకు నీరు అందాలని రైతులు మంచి పంటలు పండించి ఎటువంటి నష్టం సంభవించకుండా సుఖసంతోషాలతో ఉండాలని దేవుళ్లను పూజించారు. ప్రస్తుత ఏల్ నినో ప్రభావాల వల్ల సకాలంలో వర్షాలు పడవేమోనని డ్యాములు నిండక పాడిపంటలకు నీరు అందదేమోనని,పంటలు పండక దేశవ్యాప్తంగా కరువు సంభవిస్తుందేమోనని ప్రచారాలు జరుగుతున్న వేళ ప్రజలు రైతులు, యువకులు, మహిళలు వాళ్ళు పూజించే దేవుళ్లకు వర్షాలు కురవాలని మొక్కులు చెల్లించారు.ఇట్టి కార్యక్రమంలో రామాలయ చైర్మన్ వేమూరి చిన్న వెంకయ్య, వేమూరి వెంకటయ్య,నిగడాల వీరయ్య, వార్డు నెంబర్ వేమూరి కృష్ణయ్య, రామాలయ పూజారి, తిపిరిశెట్టి వీరయ్య, తేలూరి ఉపేంద్ర వెంకటేశ్వర్లు, తిపిరి శెట్టి నిర్మల, సరస్వతి, లక్ష్మి, భవాని, చుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య మిషన్ డిమాండ్ల సాధన కోసం నిరసన జయప్రదం చేయండి...!



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జాతీయ ఆరోగ్య మిషన్,ఉద్యోగుల ప్రధాన డిమాండ్ల సాధన కోసం జూలై 28, 2026న హైదరాబాద్,కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయం ఎదుట భారీ శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలంగాణ వైద్య మరియు ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం హెచ్ వన్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ సందీప్. తెలిపారు జీవో 1195 ప్రకారం పెరిగిన జీతాలను వెంటనే అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు. ఉద్యోగుల ఐక్యతే తమ హక్కుల సాధనకు బలమని, ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వానికి తమ గళాన్ని వినిపించాలని వారు కోరారు.“మన హక్కులు -- మన పోరాటం” అనే నినాదంతో నిర్వహించనున్న ఈ శాంతియుత నిరసనలో వేలాది మంది ఉద్యోగులు పాల్గొనే అవకాశం ఉందని తెలంగాణ వైద్య మరియు ప్రజా ఆరోగ్య, హెచ్ వన్ యూనియన్ ఐ ఎన్ టి యు సి తెలిపింది. ఉద్యోగుల సంఘం, ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, ట్రెజరర్ శివ, జాయింట్ సెక్రెటరీ దేవయ్య, సభ్యులు ఉపేందర్, మహేష్, విజయ్ కుమారి, రమేష్, సంజు, వలి, తదితరులు పాల్గొన్నారు

## పలు వార్డులలో ఇటివల మృతిచెందిన కుటుంబాలను పరామర్శి

- చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించిన
- స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట జూలై 26 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణ పరిధిలో హుజూరాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి పలు వార్డులలో ఇటివల మృతిచెందిన పలు మృతుల నివాసాలకు వెళ్లి వారి చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా క్యాండిల్ ర్యాలీ

- అమర జవాన్ల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత.
- క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్.




**రామగిరి, మన సమగ్ర ప్రజావాణి జులై 26**కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన అమర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు డా.శరణ్య యాదవ్ మాట్లాడుతూ.. కార్గిల్ యుద్ధంలో దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన అమర జవాన్ల త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు.దేశ సరిహద్దుల్లో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ దేశం కోసం పోరాడిన సైనికుల ధైర్యసాహసాలు,దేశభక్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.వీర జవాన్ల త్యాగాలను స్మరించుకోవడం,వారి కుటుంబాలను గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అవసరమని,దేశం కోసం ప్రాణాలర్పించిన వీర సైనికుల త్యాగాలను మనం ఎప్పటికీ మరువకూడదని డా. శరణ్య యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ మొల్మూరి శ్రీనివాస్,మేకల మారుతి యాదవ్,కోశాధికారి టి.వి. సురేష్ బాబు,క్లబ్ చైర్పర్సన్ గంట వెంకట రమణ రెడ్డి,బూదర్తి బుచ్చన్న పటేల్,అలాగే ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ తోట చంద్రయ్య, కొప్పుల సునీల్,ఓర్రె మల్లయ్య,జానీ,నజీమ్, సదానందం,తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# పసిపాప ప్రాణాలకు పెద్దన్నగా నిలిచిన కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్ (నాని)



**సంగారెడ్డి మన ప్రజావాణి జులై :26:**
‘డబ్బు లేక చికిత్స ఆగకూడదు’... రూ.2 లక్షల ఆపరేషన్ ఖర్చు భరిస్తానని మానవత్వం చాటిన బిఆర్ఎస్ కౌన్సిలర్ నాని
ఆ చిన్నారికి ఇప్పుడే ఆరు సంవత్సరాలు ప్రపంచాన్ని అర్థం చేసుకునే వయసు కూడా రాకముందే జీవితం ఆమెను కఠిన పరీక్షకు గురిచేసింది. తీవ్ర కిడ్నీ వ్యాధితో ప్రతి రోజు ప్రాణాల కోసం పోరాడుతోంది. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం కుతుబ్షపేట గ్రామానికి చెందిన ఈ చిన్నారి జీవితంలో వరుసగా విషాదాలు చోటుచేసుకున్నాయి.కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చిన్నారి తల్లి మృతి చెందింది. అంతకుముందే తండ్రిని కూడా కోల్పోయింది. తల్లిదండ్రుల ప్రేమకు దూరమైన ఆ పసిబిడ్డకు ఇప్పుడు నాయనమ్మే తల్లి, తండ్రి. వృద్ధాప్యంలోనూ మనవరాలి ప్రాణాలను కాపాడుకోవాలని ఆమె పడుతున్న తపన అందరినీ కంటతడి పెట్టిస్తోంది.చిన్నారికి వెంటనే శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించారు. ఇందుకు సుమారు రూ.2 లక్షలు అవసరమని చెప్పడంతో, ఆర్థికంగా అత్యంత దుర్భర పరిస్థితుల్లో ఉన్న కుటుంబం ఏం చేయాలో తెలియక సహాయం కోసం ఎదురుచూసింది. పాప బాధను వివరిస్తూ సోషల్ మీడియాలో వచ్చిన కథనాలు ఎంతోమంది హృదయాలను కదిలించాయి. ఆ వార్త సంగారెడ్డి పట్టణ బీఆర్ఎస్ కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్ (నాని) దృష్టికి చేరింది. వెంటనే చిన్నారి కుటుంబాన్ని కలిసి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. ఆ పసిపాప బాధను చూసి చలించిపోయిన ఆయన, “డబ్బు లేక ఒక చిన్నారి చికిత్స ఆగిపోకూడదు. ఆపరేషన్‌కు అయ్యే మొత్తం ఖర్చు నేనే భరిస్తాను” అని భరోసా ఇచ్చారు.ఆ మాటతో ఆ కుటుంబంలో మళ్లీ ఆశ చిగురించింది. ఎన్నో రోజులుగా కన్నీళ్లతో గడిపిన నాయనమ్మకు ధైర్యం వచ్చింది. చిన్నారి కుటుంబ సభ్యులు శ్రీకాంత్ (నాని)కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ మానవతా నిర్ణయాన్ని స్థానికులు, ప్రజాప్రతినిధులు, నెటిజన్లు హర్షిస్తున్నారు. “నిజమైన నాయకుడు ప్రజల కష్టాల్లోనే గుర్తింపును పొందుతాడు”, “ట్రూ లీడర్ కొత్తపల్లి శ్రీకాంత్ (నాని)”, “పేదల కష్టాన్ని తన కష్టంగా భావించిన ప్రజానాయకుడు” అంటూ ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.చిన్నారి జీవితంలో వెలుగులు నింపేందుకు ముందుకు వచ్చిన కొత్తపల్లి శ్రీకాంత్ (నాని) చేసిన ఈ సహాయం సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది

# 30 ఏళ్లుగా మట్టి రోడ్డే గతి - పస్ర అభ్యుదయ కాలనీ దీనావస్థ

- ఓట్ల కోసం వస్తారు, సమస్యలు మాత్రం వదిలేస్తారు.
- అభ్యుదయ కాలనీ ప్రజలు,యువత.




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్ర గ్రామ అభ్యుదయ కాలనీలో గత 30 సంవత్సరాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది.ప్రభుత్వాలు ఎన్ని మారినా ఈ కాలనీ వాసుల జీవితాల్లో మాత్రం వెలుగు రాలేదు. వర్షం పడితే రోడ్డు మీద నడవడం కూడా కష్టమని స్థానికులు వాపోతున్నారు. తాగునీటి సమస్య, డ్రైనేజీ లేకపోవడం, వీధి లైట్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఎన్నికల సమయంలో మాత్రం రాజకీయ నాయకులు కాలనీకి వచ్చి అన్ని చేస్తామని హామీలు ఇచ్చి వెళ్తారని ప్రజలు ఆరోపిస్తున్నారు.గెలిచిన తర్వాత మాత్రం ఎవరూ తిరిగి చూడరని మండిపడుతున్నారు.“ఓటు కోసం మాత్రమే మనం గుర్తుకొస్తాం” అని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
స్థానిక సర్పంచ్ కూడా ప్రజా క్షేత్రంలో ఉండడం లేదని, సమస్యలు చెప్పుకునేందుకు ఎవరూ లేరని వారు అంటున్నారు.అధికారికంగా గ్రామ సభలు పెడుతున్నామని చెప్తున్నా, ఒక్క వార్డు సమస్య కూడా పరిష్కారం కాలేదని ప్రశ్నిస్తున్నారు.30 ఏళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండడంతో కాలనీ వాసులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్లు, తాగునీరు, ఇతర ప్రాథమిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేయడమే కాదు సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి ద్వారా సమాచారం అందిస్తామని తెలిపారు.

# బోరంపల్లి ఆంజనేయులు కురుబ సంఘాన్ని విచ్చిన్నం చేయొద్దు

- అన్ని పార్టీల సహకారంతోనే తనను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు
- కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె మల్లికార్జున



**అనంత పురం బ్యూరో జూలై 26 ప్రజా వాణి** కురుబలు అందరూ ఐక్యతగా ఉండాలని చెప్పే బోరంపల్లి ఆంజనేయులు ఇప్పుడు కురుబ సంఘాన్ని విచ్చిన్నం చేసేలా ప్రవర్తిస్తున్నారని, రోజు పత్రికా ప్రకటన ఇస్తూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కే మల్లికార్జున విమర్శించారు. అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె మల్లికార్జున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొనస్వామి , కురువ సంఘం నాయకులు ఆవుల కృష్ణయ్య, కురుబ సంఘం నాయకులు నీళ్ల పాల రాజగోపాల్, సింగనమల నాగేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ కె మల్లికార్జున మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ఐదో తేదీన కర్నూల్లో అన్ని పార్టీలకు చెందిన కురుబలు తనను రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. టిడిపి తరపున మంత్రి సవిత ,బిజెపి కొనకొండ్ల రాజేష్, సిపిఐ జగదీష్, రాగే పరశు రాము, కురుబ శివబాల, శశికళ అందరి సహకారంతో తనను రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. గతంలో బోరంపల్లి ఆంజనేయులు జిల్లా అధ్యక్షులుగా , రాష్ట్ర అధ్యక్షులుగా జాతీయ నాయకులుగా ఉన్నారని ఆయనలో ఎటువంటి మార్పు రాలేదని కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. గతంలో ఆయన ఎమ్మెల్సీగా పోటీ చేస్తే 100 ఓట్లు రాలేదని విమర్శించారు. తనను వ్యక్తిగతంగా విమర్శించడం బోరంపల్లి ఆంజనేయులుకు తగదన్నారు. ప్రతి సభలో కురబలు ఐక్యతగా ఉండాలనే చెప్పే బోరంపల్లి ఆంజనేయులు ఇలాగా ఎందుకు ప్రవర్తిస్తున్నాడో అర్థం కాలేదన్నారు. గతంలో ఈయన కురువ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పుడు తాను కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ అధ్యక్షులుగా పనిచేశానని అప్పుడు కురువ సంఘం అభివృద్ధికి తాను ఎంతో కృషి చేశానని అన్నారు. తాను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నానని కమిషన్లు తీసుకుంటానని బోరంపల్లి ఆంజనేయులు విమర్శించడం తగదన్నారు.ప్రతి ఒక్కరూ వ్యాపారంలో లాభాలు రావాలని అనుకుంటారు ఆర్థికం గా తాను ఎదుగుతుంటే బోరపల్లి ఆంజనేయులు ఎందుకు మండ పడుతున్నాడో అర్థం కావడంలేదన్నారు.మంత్రి సవితమ్మ ఇటీవల తిరుపతి నగరంలో 30 లక్షల రూపాయలు ఖర్చు చేసి కనకదాస విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంత్రి సవితమ్మ ఇటీవల టెన్త్ లో ఇంటర్లో ఉత్తీర్ణులైన కురుబ విద్యార్థులకు 60 లక్షల రూపాయలతో ప్రతిభ పురస్కారాలు అందజేయడం జరిగిందన్నారు. కురుబ సంఘం అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్క రూ కృషి చేయాలన్నారు. ప్రస్తుతం గుత్తి రోడ్ లో ఉన్న కనకధాస కళ్యాణ మండపం లో రిపేరులో ఉందని వాటిని మరమ్మతు చేయడానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. బోరంపల్లి ఆంజనేయులు లేనిపోని ఆరోపణలు చేస్తూ కురుబలను మభ్య పెట్టడం తగదన్నారు. ఈ సమావేశంలో కురుబ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కార్గిల్ అమర వీరులకు బీఆర్ఎస్వీ ఘన నివాళి

- విజయ్ దివస్ సందర్భంగా అమర జవాన్ల త్యాగాలను స్మరించిన కంచర్ల రవి గౌడ్.



**సిరిసిల్ల, ప్రజావాణి** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర వీర జవాన్లకు బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఘనంగానివాళులర్పించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకుంటూ వారికి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ...1999 కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం ప్రదర్శించిన అపార ధైర్యసాహసాలు, త్యాగనిరతి, దేశభక్తి ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ సమగ్రత, సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు అమర జవాన్లు చేసిన త్యాగాలను భారత జాతి ఎన్నటికీ మరువదని పేర్కొన్నారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత అమర వీరుల త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధి, జాతీయ సమైక్యత, దేశ రక్షణ పట్ల బాధ్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం ప్రతి యువకుడిలో పెంపొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు బక్కని వేణు యాదవ్, మల్యాల ప్రవీణ్, శివ, ధనికె రాజు, రాము, నరేష్ తదితరులు పాల్గొని అమర వీరులకు నివాళులర్పించారు.

# ఫలించిన ఎస్సీఈయు (సిఐటియు) కృషి

- కోర్ట్ తీర్పు ప్రకారం బేసిక్ లో నష్టాన్ని సరిచేయాలి
- ఎస్సీఈయు (సిఐటియు) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మంద నర్సింహారావు, తుమ్మల రాజారెడ్డి



**మన ప్రజావాణి మందమర్రి:- జులై 26** సింగరేణిలో అండర్ గ్రౌండ్ నుంచి సర్ఫేస్ కొచ్చిన కార్మికులకు జరిగిన నష్టాన్ని సవరించడానికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) చేసిన కృషి ఫలించిందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మంద నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో ఏరియాలో బేసిక్ లో నష్టపోయిన వివిధ గనుల నుండి హాజరైన కార్మికులతి నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా నర్సింహారావు, రాజారెడ్డి లు మాట్లాడుతూ, 2020 లో కిష్టారం ఓసిపిలో, 2021లో భూపాలపల్లి ఏరియాలలో దాదాపు 23 మంది కార్మికులకు హైకోర్టులో కేసు వేయడం వల్ల ఐదు సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత హైకోర్టు కార్మికులకు అనుకూలంగా తీర్పునిచ్చిందన్నారు. ఈ తీర్పులో వారికి జరిగిన బేసిక్ లో నష్టాన్ని సవరించడం తోపాటు గ్రేడ్, బేసిక్ లో నష్టాన్ని సైతం సరిచేయాలని, దానికి సంబంధించిన ఏరియర్స్ మూడు నెలల్లో సెటిల్ చేయాలని కోర్టు తీర్పులో వెల్లడించిందని తెలిపారు. ఈ తీర్పును యాజమాన్యం వెంటనే అమలు చేసి, కార్మికులకు జరిగిన నష్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2017 తర్వాత ఎవరైతే అండర్ గ్రౌండ్ నుంచే సర్ఫేస్ కు వచ్చిన కార్మికులందరికీ సైతం ఈ కోర్టు తీర్పును అమలు చేయాలని కోరారు. దీనికి సంబంధించి కార్మికులు యూనియన్ అన్ని బ్రాంచ్ ల నాయకులను కలిసి వారి బేసిక్ లు, గ్రేడ్ లలో జరిగిన నష్టాన్ని సరి చేసుకోవటం కోసం ప్రయత్నించాలని సూచించారు. సింగరేణి సంస్థ తన అవసరాల రీత్యా ఐఈడి లెక్కల ప్రకారం అండర్ గ్రౌండ్ కార్మికులను సర్ఫేస్ పెట్టుకోమని ఆహ్వానించి, వారి బేసిక్ లకు నష్టం చేయకూడదని, కంపెనీ తన ఉత్తర్వుల్లో ఉన్నప్పటికీ ఇలా కార్మికులకు నష్టం చేయటం యజమాన్యానికి తగదని సూచించారు. అదేవిధంగా ఇప్పటివరకు అండర్ గ్రౌండ్ నుంచి సర్ఫేస్ కు అనేకమంది అధికారులు పనిచేస్తున్న వారికి బేసిక్ లో గాని గ్రేడ్ లో గాని అలాంటి నష్టం చేయకుండా చూస్తున్నారని, అదేవిధంగా కోల్ ఇండియాలో సైతం సర్ఫేస్ కు వచ్చిన కార్మికులకు ఎవ్వరికీ సైతం బేసిక్ గాని, గ్రేడ్ గాని తగ్గించకుండా చేస్తున్న నేపథ్యంలో సింగరేణిలోనే ఇటువంటి నష్టాన్ని కలిగించడాన్ని యూనియన్ సిఐటియు తీవ్రంగా ఆక్షేపిస్తుందని తెలిపారు. ఇప్పటికైనా భవిష్యత్తులో ఇటువంటి పనులకు పూనుకోవద్దని సింగరేణి యాజమాన్యానికి హితువు పలికారు. యాజమాన్యం సోమవారం గోదావరిఖనిలో నిర్వహిస్తున్న సేఫ్టీ సమావేశాలకు అన్ని యూనియన్లను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్, బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, బ్రాంచ్ నాయకులు జడల ప్రవీణ్, లింగాల సత్యనారాయణ, బుద్దే సురేష్, బాసబోయిన కుమారస్వామి, చైతన్య రెడ్డి, రేగుల శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జ్ కలవల శ్రీనివాస్ లు పాల్గొన్నారు

# అప్రమత్తతే రక్ష- పస్రా ఎస్ఐ తాజుద్దీన్




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):-** సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడానికి కొత్త కొత్త పద్ధతులు వాడుతున్నారని పస్రా ఎస్.ఐ తాజుద్దీన్ హెచ్చరించారు.మోసగాళ్లు బ్యాంకు అధికారులుగా, పోలీసులుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా, కస్టమర్ కేర్ ప్రతినిధులుగా లేదా మీకు తెలిసిన వ్యక్తులుగా నటిస్తూ ఫోన్ చేస్తున్నారని తెలిపారు.ఎల్లప్పుడూ కాల్ చేసే వ్యక్తి గుర్తింపును సరిచూసుకోవాలని ప్రజలకు సూచించారు.ఎట్టి పరిస్థితుల్లో ఓటీపీలు పాస్‌వర్డ్‌లు ఏటీఎం పిన్నులుఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు.తెలియని లింక్‌లు క్లిక్ చేయడం, డబ్బు పంపడం లేదా వ్యక్తిగత వివరాలు ఇచ్చే ముందు ఒకసారి ఆలోచించాలని కోరారు.ఆన్‌లైన్‌లో ఏదైనా లావాదేవీ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.అనుమానం వస్తే వెంటనే కాల్ కట్ చేసి సంబంధిత బ్యాంకు లేదా అధికారిని నేరుగా కలవాలని సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉంటే సైబర్ మోసాలను అరికట్టవచ్చని ఎస్సై పేర్కొన్నారు.ఎవరైనా మోసపోతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.చివరిగా "అప్రమత్తంగా ఉండండి, సురక్షితంగా ఉండండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు.

# కంది, తోగర్‌పల్లి, గ్రామాల్లో ఘనంగా తెలంగాణ రక్షణ సేన (TRS) పార్టీ జెండా ఆవిష్కరణ




**సంగారెడ్డి మన ప్రజావాణి జులై :26:**తెలంగాణ రక్షణ సేన (TRS) సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కంది మండలం కంది గ్రామం, కొండాపూర్ మండలం తోగర్‌పల్లి మరియు గ్రామాల్లో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క పిలుపు మేరకు పంచజన్య సిద్ధాంతాలతో ప్రతి ఊరు, ప్రతి వాడలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను ఎగురవేస్తూ పార్టీ అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లి, తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజా హక్కులు, సామాజిక న్యాయం మరియు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తెలంగాణ రక్షణ సేనను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెండా పండుగ ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పరిశీలకులు మురళీకృష్ణ, శంకర్ నాయక్, అలాగే పార్టీ నాయకులు కంది ప్రదీప్, ధనుష్, వేణు, సురేష్, సందీప్, అరవింద్, అరుణ్, అనిల్, శివ, అఖిల్, భరత్, ఎం. రాహుల్ యాదవ్, బి. వేణు, డి. శివకుమార్, ఎం.డి. జుబేర్, ఎ. హర్ష, ఎం.డి. ఆసిఫ్, ఎం.డి. ముజ్జు, గొప్పుల్ రెడ్డి, మనోజ్ రెడ్డి, రజనీకాంత్, కృష్ణమోహన్, సాయికాంత్ గౌడ్, శరణ్ నితిన్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, యువత, మహిళలు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాలను విజయవంతం చేసి, తెలంగాణ రక్షణ సేనను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సంకల్పించారు.

# అంగడిపేట గేట్ వద్ద ఘనంగా కటికనేని లక్ష్మణరావు 82వ జయంతి వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ, జూలై 26 (ప్రజావాణి):** అంగడిపేట గేట్ వద్ద గణపురం గ్రామానికి చెందిన మహనీయుడు కటికనేని లక్ష్మణరావు గారి 82వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి రమావత్ రవీంద్ర కుమార్ కటికనేని లక్ష్మణరావు గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ కటికనేని లక్ష్మణరావు గారు సమాజ సేవకు, ప్రజా సంక్షేమానికి విశేష సేవలు అందించిన మహనీయుడని కొనియాడారు. ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయాలు, విలువలను భావితరాలు ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కటికనేని లక్ష్మణరావు గారి కుమారుడు కటికనేని మాధవరావు, మునగాల అంజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నరసింహ, తోటకూరి పరమేష్, సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సుధాకర్ గౌడ్, బొడ్డుపల్లి మహేందర్, బద్దెల సత్తయ్య, వెంకటరమణాచారి, శ్రీరమణ, గన్నెబోయిన రమేష్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కటికనేని లక్ష్మణరావు గారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.

# పలాస జంట పట్టణాల్లో ప్రైవేట్ స్కూళ్లు కాలేజీల్లో ఇస్టానుసారంగా ఫీజులు పెంచేశారు..

- సర్కార్ నిబంధనలు పాటించిన ప్రైవేట్ స్కూళ్లు కాలేజీలు..
- ఆరో తరగతి విద్యార్థులకు 50 వేలు రూపాయలు వసూలు చేస్తున్నారు
- ఇక్కడ స్కూల్ యూని ఫారాలు ,పుస్తకాలు ఇక్కడే కొనాలి ..
- సర్కార్ పాఠ్య పు స్తకాలు ప్రైవేట్ స్కూళ్లు కాలేజీలు పోతున్నాయి .
- ఈ ఏడాది 90 మంది విద్యార్థులు సర్కారు పాఠశాల్లో సంఖ్య తగ్గి పోయింది.
- మండల ప్రత్యేక ప్రతిందు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు
- చోద్యం చూస్తున్న సర్కారు విద్యాశాఖ అధికారులు










**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఎంతో పేరున్న పలాస జంట పట్టణాల్లో నీ ప్రైవేట్ స్కూళ్లు కాలేజీలు ఫీజులు భారీ స్థాయిలో పెంచారు.ఇక్కడ నిబంధనలు అమలు చేయరు . విద్యార్థులు తల్లి తల్లిదండ్రులు సమావేశాలు నిర్వహించాలనీ నిబంధనలు ఉన్న ఇక్కడ అమలు చేయడం లేదు. ఆరో తరగతి విద్యార్థులు నుంచి 54 వేల రూపాయలు వరకు ఫీజులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.దీనికి తోడు ఇక్కడే యూనిఫారం , బ్యాగులు పుస్తకాలు కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ స్కూళ్లు కాలేజీలు చేస్తున్నాయి. సర్కార్ పుస్తకాలు ప్రైవేట్ స్కూళ్లు కాలేజీలకు వెళ్లాయనీ సమాచారము.నిబంధనలు పాటించనీ ప్రైవేట్ స్కూళ్లు కాలేజీలపై ఇక్కడ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు..

ఇస్టానుసారంగా ఫీజులు పెంచుతున్న ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చల్లని చూపు చూపుతున్నారు. సర్కారు నిబంధనలను లెక్క చేయకుండా, ఇష్టారాజ్యంగా నడుస్తున్న పాఠశాలలపై అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం శోచనీయం. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు యథేచ్ఛగా ఫీజుల దందా కొనసాగుతున్నా...అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తున్నా.. తమకేమీ పట్టనట్టుగా ఉంటున్నారు.

కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో..

ఇంగ్లిషు మీడియంపై మోజు, కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పిస్తున్నారు. దీంతో యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నారు. భారీ మొత్తంలో ఫీజులు చెల్లించాలంటూ ఒత్తిడి వస్తుండటంతో తల్లిదండ్రులు ఇబ్బందుల్లో పడుతున్నారు.ప్రతిఏడాది 20 నుంచి 30 శాతం పెంచుతున్నారు.ప్రతిఏడాది ఆయా పాఠశాలల యాజమాన్యాలు 20 శాతం నుంచి 30 శాతం వరకు ఫీజులు పెంచుతూనే ఉన్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేయాల్సి వస్తోంది. కంప్యూటర్ క్లాసులంటూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారు. ఇక్కడ రెక్కాడితే గానీ డబ్బులు రాని కుటుంబాలు చదువుకి అప్పులు చేసి చదువులు చేస్తున్నారు ఇక్కడ ఫీజులు నిబంధనలు అమలు చేయడం లేదు ఇక్కడ చర్చ జరుగుతుంది.. ఇప్పటి కైన ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని విద్యార్థులకు న్యేయనిము చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.. పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన ప్రైవేటు స్కూళ్లు కట్టలేనంత ఫీజులు నిర్ణయించి విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నారు. మొక్కుబడిగా నాలుగు కంప్యూటర్లు, స్క్రీన్లను ఏర్పాటు చేసి ఫీజులు వసూలు చేస్తున్నారే తప్ప.. విద్యార్థులకు చెప్పేదేమీ లేదని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు.

# రాయికల్ అమృత బార్ లో ఘర్షణ - ఇద్దరిపై బీర్ బాటిల్ తో దాడి



**రాయికల్; జూలై 26(ప్రజావాణి) :**రాయికల్ పట్టణంలోని అమృత బార్ లో శనివారం రాత్రి ఘర్షణ చోటుచేసుకుంది.మైతాపూర్ గ్రామానికి చెందిన వెగ్యారపు హరీష్ అనే యువకుడు రాయికల్ పట్టణానికి చెందిన వేముల సామ్రాట్, మైతాపూర్ గ్రామానికి చెందిన జిల్లాల రాజశేఖర్ లపై బీర్ బాటిల్ తో దాడి చేశాడు. ఈ ఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు.

# రాయికల్ లో ఘనంగా పోచమ్మ బోనాలు,వనభోజనం



**రాయికల్: జూలై 26(ప్రజావాణి):**రాయికల్ పట్టణంలో పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లికి బోనాలు, వన భోజన మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.మహిళలు బోనం నెత్తిపై పెట్టుకుని డప్పు చప్పుళ్ల మధ్య పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కుల బాంధవులందరు వీరాపూర్ రోడ్డులోని శుక్రవారం దేవుని మర్రి వద్ద వన భోజన మహోత్సవ కార్యక్రమం జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అష్టమ వాడ పెద్దలు, పోపా సంఘం సభ్యులు, మహిళ సంఘం సభ్యులు, కుల బాంధవులు పాల్గొన్నారు.

# టీటీడీ కళ్యాణ మండపంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

- పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించి పరిశుభ్రం చేసిన స్వచ్ఛంద సేవకులు.
- ప్రతి వారం ఒక గంట' నినాదంతో 64 వారాలుగా కొనసాగుతున్న సేవా కార్యక్రమం





**ఆర్మూర్ టౌన్ జూలై 26(మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ పట్టణంలోని కొత్త బస్టాండ్ వెనుక ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కళ్యాణ మండపం ఆవరణలో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండపం పరిసరాల్లో పెరిగిన పిచ్చిమొక్కలు, పేరుకుపోయిన చెత్తాచెదారం, చెట్ల కొమ్మలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రతి వారం ఒక గంట" అనే నినాదంతో గత 64 వారాలుగా ప్రతి ఆదివారం స్వచ్ఛ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రతకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఆ కార్యక్రమంలో భాగంగానే టీటీడీ కళ్యాణ మండపం ఆవరణను శుభ్రపరిచి, మండపం చుట్టూ ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను పూర్తిగా తొలగించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ కళ్యాణ మండపం ఇన్‌చార్జి ధారవత్ లాలయ్య నాయక్, యోగా మాస్టర్ ఎర్ర భూమయ్య, మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, గణేష్, రమేష్, బట్టు సుమన్, కుతాడి ఎల్లయ్య, శ్యాంసుందర్, రాహుల్ రాజ్, గోవర్ధన్ రెడ్డి, కృషివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుడు రవి మృతి





**మన ప్రజావాణి మందమర్రి:- జూలై 26**పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శాశ్వత సభ్యుడు చింతకింది రవి ఆదివారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మరణవార్త తెలుసుకున్న ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ పట్టణంలోని రవి భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, రవి మృతితో ఫోటోగ్రఫీ రంగంలో విషాద ఛాయలు అలుముకున్నాయని, మృతుడు రవికి భార్య, ఒక కుమారుడు కలరని తెలిపారు. చింతకింది రవి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ తీరని విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. అసోసియేషన్ పక్షాన రవికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సీపతి రవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న సుధాకర్, జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జ్ నూనె సురేష్, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు రాజబాబు లు పాల్గొన్నారు.

# మానవత్వంతో అమరత్వం..

● జాతీయ ఎస్టీ కమిషన్ హుస్సేన్ నాయక్




ప్రజావాణి,నెల్లికుదురు:మానవత్వంతో అమరత్వం సాధ్యమని,నేత్రదానంతో మరో జీవితకాలం జిందగీని చూద్దామని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం మానుకోట లో తెలంగాణ నేత్ర అవయవ శరీరదాతల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సహాధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అధ్యక్షతన జరిగిన అవయవదాన అవగాహన సదస్సులో హుస్సేన్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అవయవ దానంతో ఆరిపోతున్న జీవితాలకు వెలుగునిద్దాం,పార్థివ దేహ దానంతో పలువురు వైద్యులకు గురువుగా నిలుద్దామని పిలుపునిచ్చారు. డా.పరికి పండ్ల అశోక్ మాట్లాడుతూ చనిపోయిన తర్వాత అవయవాలను కాల్చడం ద్వారా బూడిద పాలు చేయకుండా, మట్టిలో పూడ్చడం ద్వారా మట్టి పాలు చేయకుండా వేరొకరికి దానం చేసి ఆదర్శంగా నిలుద్దామని కోరారు. అనంతరం పాల్గొన్న వారిచే అవయవదానం చేద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అశోక్,మదన్ లాల్, ఇందు భారతి,మహేష్,వలుపదాసు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.5 వేల ఆర్థిక సాయం అందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పోల్కంపల్లి సర్పంచ్

● బాధలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం అందించిన గ్రామ సర్పంచ్ తంగిరాల కృష్ణ కుమార్



గుడిపల్లి, జూలై 26 (ప్రజావాణి): గుడిపల్లి మండలంలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన దోషపాటి దానయ్య ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ తంగిరాల కృష్ణ కుమార్ పరామర్శించారు. బాధలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తనవంతు సహాయంగా రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని సర్పంచ్ తంగిరాల కృష్ణ కుమార్ పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తమవంతు సహకారం అందిస్తానని తెలిపారు.సర్పంచ్ అందించిన ఆర్థిక సహాయానికి దోషపాటి దానయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు సైతం సర్పంచ్ సేవాభావాన్ని అభినందిస్తూ, కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొని దోషపాటి దానయ్య చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## బోడుప్పల్ వాసవి వైశ్య సంఘం నూతన అధ్యక్షుడు గందె విశ్వేశ్వర్ గుప్తా





మేడిపల్లి జూలై 26( మన ప్రజావాణి) బోడుప్పల్ సర్కిల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా గందె విశ్వేశ్వర్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆదివారం వాసవి క్లబ్ కార్యాల యంలో ఎన్నిక జరగగా సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదిం చడంతో అధ్యక్షుడిగా గందె విశ్వేశ్వర్ గుప్తా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవై శ్యులు ఆర్థికంగా, రాజకీయంగా ముందుండాలని కోరారు .ప్రతి ఒక్కరు ప్రతి కార్యక్రమంలో పాల్గొని సంఘాన్నే కాకుండా అందరి సమస్యలను బాధ్యతగా తీసుకుని పరిష్కరిస్తానని తెలిపారు.ఈ ఎన్నికలకు సహకరించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి దివ్యంగుల సేవా సమితి గ్రామ కమిటీ ఎన్నిక



ప్రజావాణి శాయంపేట: మండలం పెద్దకోడేపాక గ్రామంలో తల్లి దివ్యంగుల సేవా సమితి గ్రామ అధ్యక్షులుగా అబ్బు రఘుపతి రెడ్డి ఎన్నికైనట్లు మండల అధ్యక్షులు ఎర్ర తిరుపతిరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక భద్రత, ఉపాధి, విద్య, వైద్యం మరియు రవాణా సౌకర్యాల కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం ఉపాధ్యక్షులుగా చింతల రమేష్ కార్యదర్శిగా రాజోజు జ్యోతి ప్రధాన కార్యదర్శిగా సామల శంకర్ లింగం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తిరుపతిరెడ్డి తెలిపారు.

## ఈ రోజు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సదాశివపేట ముఖ్య సమావేశం





సంగారెడ్డి మన ప్రజావాణి జులై :26ఈ రోజు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సదాశివపేట పట్టణ,మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా జాతీయ కోఆర్డినేటర్ వరుణ్ కుమార్ గారు,జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ గార్లు విచ్చేసి మాట్లాడుతూ రాజ్యాంగ లక్ష్యాలైన ఉచిత విద్యా, వైద్యం,న్యాయం ప్రజలకు అందే విధంగా,సామాన్య ప్రజలకు ఇల్లు, ఉద్యోగ, ఉపాధి, వ్యవసాయ అవకాశాలను ప్రతి ఒక్కరికి ప్రభుత్వాలు అందించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామ గ్రామాన సంఘాలను పటిష్ట పరచాలని తెలపడం జరిగింది.ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బేగారి చిరంజీవి గారిని నియమించడం జరిగింది

# ఫారెస్ట్ అధికారుల జాడ ఎక్కడ....?

- చెట్లు నరికిన తెలియనట్టుగా వ్యవహరిస్తున్న ఫారెస్ట్ ఉన్నతాధికారులు
- విషయం తెలిసిన చర్యలు శూన్యం
- అధికారుల అండదండలతో భారీ చెట్లు మాయం







మన సమగ్ర ప్రజా ప్రజావాణి జూలై 26 పుల్కల్ సంగారెడ్డి జిల్లా ప్రతినిది పని అయితే ఏముంది అధికారులకు కావలసిందల్లా ముడుపులే. చేతులు తడిపితే చాలు చేయాలనుకున్న పనులు ఏమి కూడా ఆగవు. పుల్కల్ మండలంలో జరుగుతున్న తతంగం ఇది. ఫారెస్ట్ అధికారులు పైసలు ఇస్తే చాలు ఏ పని చేయడానికి అయినా వెనుకంజ వేయడం వాళ్లకు మించిన వారే లేరు. ఎక్కడైనా చెట్లు నరికితే ఆ విషయాన్ని గ్రామ ప్రజలు స్వయంగా ఫోన్ చేసి ఫోటోలతో సహా వాట్సప్ చేస్తే దానిని అదునుగా చేసుకొని చెట్ల వ్యాపారులతో మాటామంతి కలిపి జేబులు నింపుకొని పరిమిషన్ ఇస్తున్నారు. ఈ విషయంలో మీడియాకు తెలియకుండా జాగ్రత్త పడాలంటూ అధికారులే చెట్లు నరికి వేస్తున్న వ్యాపారులకు సలాహాలు ఇస్తున్నారు. దీనికి నిదర్శనం ఆదివారం మండల పరిధిలోని పెద్దరెడ్డిపేట గ్రామలో చెట్ల వ్యాపారులు చెట్లను నరికారు. ఈ విషయం గమనించిన గ్రామ ప్రజలు కొందరు ఫోటోలు తీసి ఫారెస్ట్ అధికారులకు వాట్సఅప్ చేసినట్లు సమాచారం. అయినప్పటికీ అధికారులు మాత్రం ఆ విషయంలో జేబులు నింపుకొని మరీ దగ్గరుండి చెట్లను నరికించారు అన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. గ్రామాలలో రైతులు వేసుకున్న పంటలకు అడవి పందులు వచ్చి పంటలు పాడు చేస్తుంటే వాటిని పట్టుకుంటే ఫారెస్ట్ అధికారులు పందులను పట్టుకున్న వారిని బెదిరించి కేసులు చేస్తున్నారు. కానీ అడవిలో పెరుగుతున్న చెట్లను వ్యాపారస్తులు నరికి వేస్తుంటే ఆ వ్యాపారులకు మాత్రం అండగా ఉండి స్వయానా ఫారెస్ట్ అధికారులే సైడ్ బిజినెస్ చేస్తున్నాను. ఈ విషయంలో పత్రికా మిత్రులు ప్రశ్నిస్తే మాకు అలాంటి విషయాలు ఏమీ తెలియవు అని మాటలు దాటవేస్తున్నారు. ప్రత్యక్షంగా చూసిన వ్యక్తులే ఫోటోలు సైతం అధికారులకు వాట్సఅప్ చేస్తే వారి నంబర్లను వ్యాపారులకి ఇచ్చి బెదిరింపులకు గురి చేస్తున్నారు. గ్రామాల్లో ప్రజలు ఫారెస్ట్ అధికారులపై ఆగ్రహంతో ఉన్నారు.

మూడు పువ్వులు ఆరు కాయలు

ఫారెస్ట్ అధికారుల వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది. చెట్లు నరికే వ్యాపారులతో కుమ్మక్కై పర్సెంటేజీల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రజల్లో వినికిడి. అందుకోసమే ఫారెస్ట్ అధికారులు ఈ విషయంలో పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు చేస్తున్నది ప్రభుత్వ ఉద్యోగమైన అంతర్గతంగా కట్టెల వ్యాపారం చేస్తున్నారని ఆరోపణలు ప్రజల్లో గట్టిగా వినిపిస్తున్నాయి. పై స్థాయి అధికారుల నుంచి ఈ భాగోతం కిందిస్థాయి చిరు ఉద్యోగస్తుల వరకు ఇదే తతంగం జరుగుతుంది. ఇది ఇలానే కొనసాగితే గ్రామాలలో చెట్లను ఎక్కువ మొత్తంలో కూల్చేయే పరిస్థితి వస్తుంది.

-ప్రభుత్వం పెంచమంటే ఫారెస్టు అధికారులు కొట్టిపిస్తున్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెట్లను పెంచాలంటూ భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. కానీ గ్రామాలలో మాత్రం పెంచిన చెట్లనే ఫారెస్ట్ అధికారులు పర్మిషన్లు లేని వ్యాపారాలు చేస్తూ ఊర్లలో ఉన్న చెట్లను నరికిపిస్తున్నారు. ఇలాంటి అధికారులపై గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# చెరువులు నింపకపోతే వారం రోజుల్లో నిరాహార దీక్ష





కోదాడ జూలై 26(ప్రజావాణి):: నాగార్జుననాగర్ ఎడమ కాలువ ద్వారా కోదాడ నియోజకవర్గంలోని చెరువులను వెంటనే నింపాలని, లేకుంటే వారం రోజుల్లో నిరాహార దీక్షకు కోదాడ దిగుతానని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం మండలం గణపవరం స్టేజి వద్ద రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా రావాల్సిన సాగునీటిని నల్లగొండ, సూర్యాపేట జిల్లాల రైతులకు అందించకుండా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లాకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కోదాడ ప్రాంతంలోని చెరువులు ఎండిపోవడం తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్న ఆయన, ప్రభుత్వం వెంటనే స్పందించి సాగర్ ఎడమ కాలువ ద్వారా చెరువులను నింపాలని కోరారు. లేనిపక్షంలో రైతుల హక్కుల కోసం వారం రోజుల్లో నిరాహార దీక్ష చేపట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని ఎత్తిపోసి ఆయకట్టు రైతులకు అందిస్తే వ్యవసాయానికి మేలు జరుగుతుందని సూచించిన బొల్లం మల్లయ్య యాదవ్, రైతుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిరంకుశ వైఖరితో వ్యవహరిస్తోందని విమర్శించారు.సమావేశం అనంతరం బీఆర్ఎస్ నాయకుడు పొట్ట కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రైతులు కోదాడ-మేళ్లచెరువు ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. చెరువులకు వెంటనే నీరు విడుదల చేయాలని నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ధర్నాతో కొంతసేపు రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, పోలీసులు అక్కడ మోహరించి పరిస్థితిని అదుపులో ఉంచారు. రైతుల డిమాండ్లపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందన్నది కోదాడ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన నిరాహార దీక్ష హెచ్చరిక రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో కాపుగల్లు గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావు, గణపవరం మాజీ సర్పంచ్ పొట్ట కిరణ్ కుమార్, తొగర్రాయి మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, రామలక్ష్మీపురం గ్రామ శాఖ అధ్యక్షుడు అంజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వరదారావు, బ్రహ్మం, వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి టాకీస్ - రాజీవ్ నగర్ పై ఓవర్ బ్రిడ్జి వెంటనే నిర్మించాలి

● బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి





మన ప్రజావాణి మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- జూలై 26 జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లక్ష్మీ టాకీస్ - రాజీవ్ నగర్ పై ఓవర్ బ్రిడ్జి వెంటనే నిర్మించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో ఆదివారం నిర్వహించిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ సెంట్రల్ జోన్ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మంచిర్యాల కార్పొరేషన్ కు అనేక హామీలు ఇచ్చి హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. మంచిర్యాల ఎమ్మెల్యే గెలిచిన నెల రోజుల్లో లక్ష్మీ టాకీస్ - రాజీవ్ నగర్ పై ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చి, గెలిచి, రెండున్నర సంవత్సరాలు అవుతున్నా ఇప్పటి వరకు పనులు ప్రారంభించ లేదన్నారు. లక్ష్మీ టాకీస్ - రాజీవ్ నగర్ పై ఓవర్ బ్రిడ్జి నిర్మించక పోవడం వలన 2టౌన్ ప్రాంత ప్రజలకు నిత్యం రాకపోకలకు తీవ్ర రవాణా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వెంటనే పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజుల ముఖేష్ గౌడ్, రంగ శ్రీశైలం, గోపతి రాజయ్య, బోట్ల అనిత, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, వైద్య శ్రీధర్, బోయిని హరికృష్ణ, బెల్లంకొండ మురళి, తరుణ్ సింగ్ లు పాల్గొన్నారు.

# పర్యటనలు కాదు బకాయిలు చెల్లించాలి

- బకాయిలు ఇప్పించకుండా పర్యటనలతో కాలం వెలదీస్తున్న మంత్రులు
- ఎస్సిఈయు (సిఐటియు) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మంద నర్సింహారావు, తుమ్మల రాజారెడ్డి



మన ప్రజావాణి మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- జూలై 26 సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలు ఇప్పించే ప్రయత్నం చేయకుండా మంత్రుల పర్యటనలతో కాలం గడుపుతున్నారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు మంద నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి లు ఆరోపించింది. ఆదివారం జిల్లాలోని శ్రీరాంపూర్ లో నిర్వహించిన యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా నర్సింహారావు, రాజారెడ్డి లు మాట్లాడుతూ, ఇటీవల సింగరేణిలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లు సింగరేణిలో పర్యటనలు చేస్తున్నారే తప్ప సంస్థకు రావాల్సిన బకాయిలు ఇప్పించే ప్రయత్నాలు చేయకుండా సంస్థను ఆర్థికంగా నష్టం చేస్తున్నారని ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న కొత్త గనులకు అనుమతుల కొరకు ఒత్తిడి చేసి కొత్త గనులు సాధించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజా ప్రతినిధులు డిపెండెంట్ లకు ఆఫీస్ ఆర్డర్ లెటర్లు మార్చి వరకే ఇవ్వడం వలన మిగిలిన వారు ఎదురు చూస్తున్నారని, వారికి, విజిలెన్స్ విచారణల పేరిట ఆపిన డిపెండెంట్ లకు వెంటనే ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా కాకుండా యాజమాన్యమే ఆఫీస్ ఆర్డర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డు ప్రతి నెల నిర్వహించకపోవడంతో, వివిధ కారణాల వలన బోర్డు కు దరఖాస్తు చేసుకున్న వారిని నిరాశకు గురిచేయకుండా, ఇన్ వ్యాలిడేషన్ శాతం పెంచాలని,మరి కొందరిని ప్రతీ నెల, 2 నెలలు అంటూ సర్ఫేస్ ఇస్తూ కాలం గడపకుండా వారి ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా బోర్డులో సరియైన నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్, బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, నాయకులు నరేడ్ల వెంకట రెడ్డి, పేరుక సదానందం లు పాల్గొన్నారు.

# పారిపోయిన నిందితుడిని 24 గంటల్లో పట్టుకున్న సిద్దిపేట పోలీసులు

- సీసీటీవీ, సాంకేతిక ఆధారాలతో కామారెడ్డిలో అరెస్ట్




**సిద్దిపేట, జూలై 26 (ప్రజావాణి):**సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి పోలీసుల కన్నుగప్పి పరారైన నిందితుడిని సిద్దిపేట పోలీసులు కేవలం 24 గంటల్లోనే అరెస్టు చేశారు. శనివారం (జూలై 25) మధ్యాహ్నం వైద్య పరీక్షల నిమిత్తం జైలు నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చిన నిందితుడు, పోలీసు వ్యాన్‌లో ఉండగా చేతులకు వేసిన సంకెళ్లను ఊడదీసుకుని వాహనం అత్యవసర ద్వారం (ఎమర్జెన్సీ డోర్) ద్వారా బయటకు దూకి పరారయ్యాడు. అనంతరం ఆసుపత్రి సమీపంలోని సందుల గుండా పారిపోయిన నిందితుడు కోమటిచెరువు కట్టపై నిలిపి ఉంచిన ఓ ద్విచక్ర వాహనాన్ని దొంగిలించి అక్కడి నుంచి తప్పించుకున్నాడు. ఈ ఘటనతో పోలీసులు వెంటనే అప్రమత్తమై జిల్లావ్యాప్తంగా గాలింపు చర్యలు ప్రారంభించారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి, నిందితుడి కదలికలను గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజ్‌లు, మొబైల్ సాంకేతిక విశ్లేషణ, ఇతర ఆధునిక సాంకేతిక ఆధారాలను వినియోగిస్తూ విస్తృతంగా గాలింపు చేపట్టారు. జిల్లా సరిహద్దులతో పాటు సమీప జిల్లాల్లోనూ నిఘా పెంచి నిందితుడి కోసం ముమ్మరంగా అన్వేషించారు. ఈ క్రమంలో ఆదివారం (జూలై 26) మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో కామారెడ్డి రైల్వే స్టేషన్ సమీపంలో పరారైన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అనంతరం అతడిని సిద్దిపేటకు తరలించి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. పరారైన నిందితుడిని కేవలం 24 గంటల్లోనే గుర్తించి పట్టుకోవడంలో సిద్దిపేట పోలీసులు ప్రదర్శించిన అప్రమత్తత, సమన్వయం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. జిల్లా పోలీసుల వేగవంతమైన చర్యలతో నిందితుడి పరారీకి తెరపడింది.

# కోడిపందాల స్థావరంపై దాడి: ఎనిమిది మంది అరెస్ట్



**పెనుమూరు ( ప్రజావాణి ప్రతినిధి)జూలై 26 :**పెనుమూరు మండలం పరిధిలోని కతిరెడ్డిపల్లి పంచాయతీ, కతిరెడ్డిపల్లి గ్రామం పడమర వైపు ఉన్న మామిడి తోటలో కొందరు వ్యక్తులు బహిరంగంగా కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. దీంతో ఆదివారం (26-07-2026) సాయంత్రం 4:00 గంటల ప్రాంతంలో పెనుమూరు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ . శ్రీనివాసులు గారు తమ సిబ్బందితో కలిసి ఆ స్థావరంపై అకస్మాత్తుగా దాడి చేశారు. నగదు, కోళ్లు స్వాధీనంఈ మెరుపు దాడిలో కోడిపందాలు ఆడుతూ, బెట్టింగులు కాస్తున్న 8 మంది వ్యక్తులను పోలీసులు సంఘటనా స్థలంలోనే అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి:రూ. 11,200/- నగదును స్వాధీనం చేసుకున్నారు. 2 పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదుపట్టుబడిన నిందితులపై పోలీస్ ప్రొసీడింగ్స్ కవర్ క్రింద కేసు నమోదు చేశారు. ఆదివారం సాయంత్రం 6:00 గంటలకు పెనుమూరు పోలీస్ స్టేషన్‌లో ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్.ఐ శ్రీనివాసులు గారు తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# దేవేందర్ నగర్ కాలనీలో రౌడీ మూకల ఆట కట్టించాలి

- దేవేందర్ నగర్ కాలనీవాసులకు అండగా రాజకీయ నాయకులు
- మేడిపల్లి పోలీస్ స్టేషన్ ముట్టడికి పిలుపునిచ్చిన అఖిలపక్షం సభ్యులు
- అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న బిజెపి,
- బిఆర్ఎస్,కాంగ్రెస్,సిపిఐ, జనసేన నాయకులు





**మేడిపల్లి జూలై 26( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో గత కొంత కాలంగా జరుగుతున్న దాడులు,గొడవలు నేపథ్యంలో కాలనీలో ప్రశాంత వాతావరణం నెలకొనాలని లక్ష్యంతో గత నెలలో గృహప్రవేశం జరుగుతున్న ఇంటి సభ్యుల పైన,అలాగే స్థానిక రిపోర్టర్ విష్ణు గౌడ్ ఇంటిపై రౌడీ గ్యాంగులు, గాంజా మూకలు రాళ్ల దాడి,కారు బైకుల ధ్వంసం ఘటనలో నిందితులపై బాధితులు మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ దాడికి ప్రధాన కారకులైన వ్యక్తులను కాకుండా ఇతర వ్యక్తులను అరెస్ట్ చేసి చేతులు దులుపు కున్నారని,తక్షణమే గొడవకు కారణమైన జెన్నరాజు,జెన్న నాగరాజు,సానిక ప్రశాంతు, హరీష్ అతని అనుచరు లందరినీ తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ దేవేందర్ నగర్ కాలనీలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిజెపి,బిఆర్ఎస్,కాంగ్రెస్, సిపిఐ,జనసేన,మొదలైన పార్టీ నాయకులు పాల్గొని బాధితులను, కాలనీవాసులను సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రజల శాంతిభద్రతలకు విగాదం కలిగించే ఎవరినైనా క్షమించరాదని, దేవేందర్ నగర్ కాలనీలో గొడవలకు ప్రధాన కారకుడుగా భావిస్తున్న జెన్నరాజు,జెన్న నాగరాజు,సానిక ప్రశాంతు, హరీష్, స్థానిక యువ కులకు మత్తు పదార్థాలను అలవాటు చేసి ఆయన అవసరాల కోసం పలు గోడవలలో వారిని వాడుకుంటున్నారని, చాలామంది యువత మద్యం గంజాయి వంటి మతపదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, పలువురు బాధితులు లబోదిబోమన్నారు. అనంతరం పలువురు రాజకీయ నాయకులు మాట్లాడుతూ దేవేందర్ నగర్ కాలనీ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని,ఈ సంఘటనలో పోలీసుల వ్యవహారం కొంతమంది నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని అనుమానం వ్యక్తపరు స్తున్నారు. ఈ సంఘ టనలోని ప్రధాన నిందితులను అరెస్ట్ చేసే వరకు అఖిలపక్షం సభ్యులందరూ కాలనీవాసులకు అండగా ఉంటామని తెలుపుతూ సోమవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు,మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్, బోడుప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, మాజీ కార్పొరేటర్ చీరాల నర్సింహ్మా,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దానగల్ల యాదగిరి,జక్క రాములు,టిఆర్ఎస్ నాయకులు శ్రీధర్ గౌడ్, మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు జెనీగ వెంకటేష్, మేడిపల్లి మండల సిపిఐ పార్టీ అధ్యక్షులు రచ్చ కిషన్, జనసేన పార్టీ నాయకుడు సాయికుమార్,దేవేందర్ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి తాటికాయల యాదగిరి,అంబేద్కర్ నగర్ అధ్యక్ష దేశపాక నర్సింహ్మా,నాయకులు ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి,గడ్డం యాదగిరి, దండు రమేష్,బాలస్వామి,భగవంతు,బోడగళ్ళ సదానంద్,కాలనీ కమిటీ సభ్యులు పండుగ యాకయ్య,అఫ్జల్,గొపు రాము,వెంకటేష్, మారపాక మధు,ఆరోగ్యం,మహిళలు నర్సమ్మ, పద్మ,జంగమ్మ, లావణ్య,శ్రీలత,రేణుక,అంజమ్మ,ఉప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకోడెపాక గ్రామంలో తొలి ఏకాదశి సందర్భంగా ఘనంగా బీరన్న దేవుడికి బోనాల సమర్పణ



**ప్రజావాణి శాయంపేట:**మండలం,పెద్దకోడెపాక గ్రామంలోతొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో కురుమ కులస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో బీరన్న దేవుడికి, అక్క మహంకాళి, కామరాతి అమ్మవార్లకు ఘనంగా బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కురుమ కుల పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ కుల పెద్ద అమ్మ తిరుపతి, కురుమ కుల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రవి, జై బీరన్న ఆలయ కమిటీ చైర్మన్ సవ్వాసి బీరయ్య దేవతలను స్మరించి ప్రత్యేక బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని బీరన్న దేవుడు, అక్క మహంకాళి, కామరాతి అమ్మవార్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ కులస్తులు చంద్రమోహన్, సుమన్, అమ్మ సురేష్, రమేష్, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి, తమ కోరికలు నెరవేరాలని దేవతలను ప్రార్థించారుద

# పెద్ది సుదర్శన్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ప్రత్యేక పూజలు





**చెన్నారావుపేట జూలై 26 ప్రజావాణి** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి హార్ట్ స్ట్రోక్ రావడంతో హాస్పటల్లో చికిత్స పొందుతున్న పెద్ది త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగొ రావాలని ఆకాంక్షిస్తూ మండలంలోని కోనాపురం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పార్టీ శ్రేణులు, అభిమానులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.?ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీకృష్ణచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి శాస్త్రోక్తంగా అర్చనలు చేశారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు శ్రమించిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని కొనియాడారు. ఆయన త్వరలోనే పూర్తి తేజస్సుతో సాధారణ జీవితంలోకి వచ్చి, ప్రజలకు మళ్లీ అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బానాపురం రాజేందర్, ఇందూరి నర్సిరెడ్డి, ఎడ్ల నారాయణరెడ్డి, జన్ను దేవేందర్, కౌడగాని రాజీరు, పున్నం నరసయ్య, అనుమాండ్ల మల్లేశం, ఈర చంద్రయ్య, లడె రష్యా, కల్లేపు రమేష్, కాటి రాజు,పరికి అనిల్, ఈర రాజ్ కుమార్, పున్నం రవికుమార్, నీరటి నాగరాజు, లక్క హరీష్, వైనాల శివ, జంగిలి రవికుమార్, లక్క అంజి, బండి తరుణ్, కల్లేపు ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# విక్రమ్-1 విజయానికి షాద్‌నగర్ యువ శాస్త్రవేత్త నిఖిల్ మద్దూరి కీలక సేవలు

**షాద్‌నగర్, ప్రజావాణి జూలై 26:** భారత ప్రైవేట్ అంతరిక్ష రంగ చరిత్రలో మైలురాయిగా నిలిచిన విక్రమ్-1 రాకెట్ విజయవంతమైన ప్రయోగంలో షాద్‌నగర్‌కు చెందిన యువ ఏరోస్పేస్ శాస్త్రవేత్త నిఖిల్ మద్దూరి కీలక పాత్ర పోషించారు. స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన విక్రమ్-1 రాకెట్ మిషన్ కంప్యూటర్‌కు అవసరమైన అత్యంత కీలకమైన నావిగేషన్ సాఫ్ట్‌వేర్ రూపకల్పన, అభివృద్ధిలో ఆయన విశేష ప్రతిభ కనబరిచారు. నిఖిల్ మద్దూరి ఐఐటీ ఖరగ్‌పూర్‌లో బీటెక్ పూర్తి చేసి, ఎరాస్మస్ ముండస్ స్కాలర్‌షిప్ ద్వారా జర్మనీలోని జూలియస్ మాక్సిమిలియన్స్ యూనివర్సిటీ, స్వీడన్‌లోని ఎల్‌టీయూ యూనివర్సిటీల్లో స్పేస్‌మాస్టర్ కోర్సు అభ్యసించి డబుల్ మాస్టర్స్ డిగ్రీలు పొందారు. అనంతరం భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ)లో ఏరోస్పేస్ శాస్త్రవేత్తగా పనిచేసి, ఎల్‌సీఏ తేజస్ యుద్ధ విమానాల అభివృద్ధి కార్యక్రమాల్లో సేవలందించారు. గత ఆరు సంవత్సరాలుగా స్కైరూట్ ఏరోస్పేస్‌లో గైడెన్స్, నావిగేషన్ అండ్ కంట్రోల్ (జీఎన్‌సీ) ఇంజనీర్‌గా పనిచేస్తున్న నిఖిల్, విక్రమ్-1 మిషన్‌లో కీలకమైన నావిగేషన్ అల్గారిథమ్ అభివృద్ధికి నాయకత్వం వహించారు. రాకెట్‌లోని వివిధ సెన్సార్ల నుంచి వచ్చే సమాచారాన్ని విశ్లేషించి రాకెట్ దిశ, వేగం, స్థానాన్ని ఖచ్చితంగా అంచనా వేసే విధంగా ఈ సాఫ్ట్‌వేర్ పనిచేస్తుంది.

ఈ నావిగేషన్ వ్యవస్థను గతంలో స్కైరూట్ సంస్థ అభివృద్ధి చేసిన విక్రమ్-ఎస్ సబ్-ఆర్బిటల్ రాకెట్‌పై విజయవంతంగా పరీక్షించారు. 2022లో జరిగిన ఆ ప్రయోగం విజయంతో భారత



ప్రైవేట్ అంతరిక్ష రంగానికి కొత్త దిశ లభించింది.



ఇటీవల విజయవంతంగా ప్రయోగించిన విక్రమ్-1 భారతదేశపు తొలి పూర్తిస్థాయి ప్రైవేట్ ఆర్బిటల్ ఉపగ్రహ ప్రయోగ వాహనంగా గుర్తింపు పొందింది. ఈ చారిత్రక విజయానికి నిఖిల్ మద్దూరి అందించిన సాంకేతిక సహకారం పట్ల శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. కళారంగంలోనూ ప్రతిభఅంతరిక్ష శాస్త్రవేత్తగా దేశానికి సేవలందిస్తున్న నిఖిల్ మద్దూరి, చిత్రలేఖనంపై కూడా ఆసక్తి కనబరుస్తున్నారు. యాక్రిలిక్ పెయింటింగ్‌ల ద్వారా ప్రకృతి, అంతరిక్షం వంటి విభిన్న అంశాలను కాన్వాస్‌పై ఆవిష్కరిస్తూ కళారంగంలోనూ తన ప్రతిభను చాటుతున్నారు. షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన యువ శాస్త్రవేత్తగా దేశ అంతరిక్ష రంగంలో విశిష్ట సేవలందిస్తూ, విజ్ఞానంతో పాటు కళారంగంలోనూ రాణిస్తున్న నిఖిల్ మద్దూరి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

# శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను సమీక్షించిన కొత్త కిషోర్ గౌడ్,పోగుల దిలీప్ రెడ్డి

- ఓటర్లకు ప్రత్యేక అవగాహన కల్పించాలని బిఎల్ఓ లకు సూచన
- నిర్ణీత గడువులోపు ఎస్ఐఆర్ ఫారములు పూర్తి చేయాలని ఓటర్లకు విజ్ఞప్తి




**మేడిపల్లి జూలై 26( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో ఎస్ఐఆర్ ప్రక్రియ చురుకుగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పర్యవేక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని, బి ఎల్ వో లు ప్రత్యేకంగా ఓటర్లకు అవగాహన కల్పించాలని బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లకు సూచించారు. ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని, నిర్ణీత గడువులోపు ఎస్ఐఆర్ ఫారంలు పూర్తి చేసి ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల డివిజన్ ఎస్ ఐ ఆర్ ఇన్చార్జ్ సమతా యాదవ్, బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు,శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప,ఎన్ ఐ ఎన్ కాలనీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ గౌడ్,శు భోదయం కాలనీ అధ్యక్షుడు చిరంజీవి,యూత్ కాంగ్రెస్ నాయకులు అర్జున్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీహరి,మహేష్ గౌడ్, యాకుబ్,ఇంతియాజ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# యువత ఆకాంక్షలకు ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రాధాన్యత

- నీట్ అంశంపై విద్యార్థుల ఆందోళనలను కేంద్రం గౌరవిస్తోంది
- షాద్‌నగర్ బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**షాద్ నగర్ ప్రజావాణి జూలై 26 :**యువత ఆకాంక్షలు, వారి భవిష్యత్తుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని బీజేపీ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. నీట్ పరీక్షకు సంబంధించి విద్యార్థులు వ్యక్తం చేస్తున్న ఆందోళనలు, దేశ యువత ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోదీ తీసుకుంటున్న నిర్ణయాలు యువత పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థులు చేస్తున్న ఉద్యమానికి గౌరవం ఇస్తూ, వారి భావోద్వేగాలను అర్థం చేసుకుని కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ అంశాలను రాజకీయ కోణంలో చూడకుండా దేశ ప్రయోజనాలు, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు ఇటువంటి అంశాలను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకునేందుకు ప్రయత్నించవచ్చని, అయితే ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం దేశ ప్రయోజనాలకే అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటారని విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రస్తుత పరిణామాలు దేశ యువతలో ఐక్యతను పెంపొందించడంతో పాటు దేశాభివృద్ధి పట్ల మరింత బాధ్యతతో ఆలోచించేలా దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో ఎలాంటి సమస్య ఎదురైనా యువత ఐకమత్యంతో ముందుకు వచ్చి, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాత్మకంగా స్పందించాలని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు..

# అన్నవరం కల్యాణం ఎందుకంత ప్రత్యేకం ఒక్కసారి దర్శిస్తే సకల శుభాలు, ఐశ్వర్యం ప్రాప్తి!




తెలంగాణలోని మరకత శివలింగం- ఒక్కసారి దర్శిస్తే వ్యాధులు మటుమాయం!

ద్వాదశ జ్యోతిర్లింగాల్లో వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని దర్శిస్తే వ్యాధులు దూరమవుతాయని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని పోలిన శివలింగం తెలంగాణలోని చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. పూర్తిగా మరకతంతో తయారైన ఈ సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాయని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. ఇంతకూ ఈ పవిత్ర క్షేత్రం ఎక్కడుంది? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో చూద్దాం.

మరకత సోమేశ్వర స్వామి ఆలయం ఎక్కడుంది?పరమేశ్వరుడు తన భక్తులను అనుగ్రహించేందుకు ద్వాదశ జ్యోతిర్లింగ రూపాల్లో వెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే విశ్వాసం ఉంది. పర్లి వైద్యనాథుడిని పోలిన బ్రహ్మసూత్రంతో మెరిసే మరకత శివలింగం తెలంగాణలో చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ మరకత సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతౌలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే యని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. మహిమాన్వితమైన ఈ ఆలయం విశిష్టత, స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

**చందిప్ప క్షేత్రం చరిత్ర**

సాధారణంగా శివలింగం పార్థివ లింగం, స్ఫటిక లింగం, సైకత లింగం వంటి అనేక రూపాల్లో దర్శనమిస్తుంది. వాటిలో మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. ఇలాంటి అరుదైన మరకత లింగం కొలువై ఉన్న చందిప్ప క్షేత్రానికి దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది. ముచుకుంద నది ఒడ్డున ఉన్న ఈ పవిత్ర స్థలంలో క్రీ.శ. 1076--1126 మధ్య పశ్చిమ చాళుక్య రాజు ఆరో విక్రమాదిత్యుడు ఈ లింగాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. క్రీ.శ. 1101 కార్తిక శుద్ధ పంచమి గురువారం ఈ క్షేత్రంలో మరకత శివలింగ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించినట్లు ఆలయంలో లభ్యమైన శాసనాల ద్వారా తెలుస్తోంది.

**ఆలయ జీర్ణోద్ధరణ**

11వ శతాబ్దం నాటి ఈ ప్రాచీన ఆలయం కాలక్రమంలో శిథిలావస్థకు చేరుకుంది. ఆ పరిస్థితుల్లో సుమారు పదిహేను సంవత్సరాల క్రితం కొందరు భక్తులు పూనుకుని మరకత సోమలింగేశ్వర స్వామికి నూతన గర్భగుడిని నిర్మించి ఆలయాన్ని పునరుద్ధరించారు.

**ఆలయ విశేషాలు**

చందిప్ప సోమలింగేశ్వర స్వామి క్షేత్రంలో గర్భాలయంలో శివుని మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది.

ఆరోగ్యాన్ని అందించే మరెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే కత సోమేశ్వరుడు

పర్లి వైద్యనాథ జ్యోతిర్లింగానికి, చందిప్ప మరకత లింగానికి దగ్గర పోలికలు ఉన్నాయని ఆలయ పండితులు చెబుతారు. చందిప్ప శివయ్యను దర్శించి భక్తితో పూజిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసం.

**క్షేత్రపాలకుడిగా కాలభైరవుడు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయానికి కాలభైరవుడు క్షేత్ర పాలకుడిగా వ్యవహరిస్తున్నాడు. సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న కాలభైరవుడు ఆలయాన్ని వెయ్యి కళ్లతో రక్షిస్తాడని నమ్మకం. ఆదివారం కాలభైరవ స్వామిని పూజిస్తే సమస్త గ్రహ దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే శివుని కుమారుడైన సుబ్రహ్మణ్యస్వామి సర్ప రూపంలో ఆలయ ప్రాంగణంలో సంచరిస్తాడని ప్రతీతి.

**సోమేశ్వర స్వామికి సూర్యాభిషేకం**

2007లో శివరాత్రి సందర్భంగా సోమేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్న సమయంలో తొలిసారిగా శివలింగంపై పడిన సూర్యకిరణాలు పరావర్తనం కావడంతో స్వామి లింగం మరకత లింగమని గుర్తించారు. ఆనాటి నుంచి ఈ ఆలయానికి బహుళ ప్రాచుర్యం లభించింది. అప్పటి నుంచి భక్తుల సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి చెందసాగింది.

**పూజోత్సవాలు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజూ త్రికాల పూజలు, అభిషేకాలు, త్రిసంధ్య హారతులు విశేషంగా జరుగుతాయి. ప్రతి సోమవారం విశేష పూజలు జరుగుతాయి. శ్రావణం, కార్తిక మాసాల్లో ప్రత్యేక పూజలు, మహాశివరాత్రి వేడుకలు కూడా ఈ క్షేత్రంలో ఘనంగా నిర్వహిస్తారు.

దర్శన ఫలం

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రంలో వెలసిన శివయ్యను దర్శిస్తే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని విశ్వాసం.

**ఎలా చేరుకోవాలి?**

హైదరాబాద్‌కు సుమారు 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుంది. మనం కూడా చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శిద్దాం. ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం.

**ఓం నమః శివాయ**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# యువత నుంచి రాజకీయ నేతలు ఇష్టపడే "లినెన్ ఫ్యాషన్" - ఒరిజినల్ ఎలా గుర్తుపట్టాలో తెలుసుకోండి!



లినెన్ (నార) దుస్తులు నయా ట్రెండ్?గా మారాయి. మధ్య వయస్కులు, రాజకీయ నాయకులు మాత్రమే కాదు, యువతా వీటి వైపు మొగ్గుచూపుతున్నారు. హుందాతో కూడిన లుక్, సౌకర్యం కోసం వీటికి జై కొడుతున్నారు. చాలామంది క్యాజువల్?గానే కాకుండా ఆఫీస్ వేర్?గా, పార్టీ వేర్?గానూ వాడుతున్నారు. ఇలాంటి దుస్తులు ధరిస్తే శరీరానికి బాగా తగులుతుంది. చెమట కూడా పట్టదు. ఏడాది పొడవునా ఉక్కపోత, వేడి వాతవరణం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో వీటి వాడకం బాగా పెరుగుతోంది. ఒకప్పుడు రాజకీయ నాయకులు అంటే ఖద్దరు దుస్తులు మాత్రమే ధరించేవారు. వారు ఇప్పుడు లినెన్?లోకి మారారు.పూర్ లినెన్ : 100% లినెన్?తోనే తయారు చేస్తారు. ధర, నాణ్యత రెండూ ఎక్కువే. త్వరగా ముడతలు పడుతుంది. మెయింట్ నెన్స్ ఎక్కువ. ఒకసారికి మించి వేయలేము.కాటన్ బ్లెండ్ : కాటన్, లినెన్ కలిపి తయారు చేస్తారు. ప్యూర్ లినెన్ కంటే మెత్తగా ఉంటాయి. అంతగా ముడతలు పడవు. ధర కాస్త అందుబాటులో ఉంటుంది.సిల్క్ బ్లెండ్ : లినెన్?కు సిల్క్ కలపటం వల్ల వస్త్రానికి ఒక రకమైన మెరుపు వస్తుంది. ఇంట్లో శుభకార్యాలు, పెళ్లిళ్లు, పండగలు లాంటి సందర్భాల్లో ధరించటానికి ఈ దుస్తులు అనువుగా ఉంటాయి. అయితే, ధర చాలా ఎక్కువవిస్కోస్ బ్లెండ్ : ఈ దుస్తులు శరీరానికి అతుక్కుపోయేలా సాఫ్ట్?గా ఉంటాయి. వెస్ట్రన్ డ్రస్సులకు ఇది బాగుంటుంది.తక్కువ బడ్జెట్?లో, ముడతలు ఎక్కువగా పడకూడదనుకుంటే కాటన్ 60 శాతం, లినెన్ 40 శాతం లేదా రెండూ 50 శాతం చొప్పున ఉన్నవి కొనుక్కోవటం మంచిది.ఎలా గుర్తుపట్టాలి? : చేత్తో గట్టిగా నలిపితే వెంటనే ముడతలు పడతాయి. అలా కాకపోతే అది ప్యూర్ లినెన్ కాదని అర్థం. అంతేకాదు, ఈ దుస్తుల్లో అక్కడక్కడ దారాలు కాస్త లావుగా, అసమానంగా కనిపిస్తాయి. వాటిని స్లబ్స్ అంటారు. ఇది లినెన్ సహజ సిద్ధమైన అందం.గ్లోయింగ్ స్కిన్? కావాలా? - ఈ ఫేస్ ప్యాక్స్ ట్రై చేస్తే బెటర్ అంటున్న నిపుణు లుఅందుబాటు ధరల్లోనే :40-60 శాతం వరకూ కాటన్ లేదా విస్కోస్?తో బ్లెండ్ చేసిన లినెన్ షర్టులు, కుర్తాలు, ప్యాంట్లు, షార్టులు రూ. 600-రూ.1500 లోపు లభిస్తున్నాయి.

100 శాతం ప్యూర్ లినెన్?తో తయారైన దుస్తులు రూ.1500 -రూ. 4500 లోపు లభిస్తున్నాయి. ప్రొఫెషనల్స్, బ్రాండ్ క్వాలిటీ కోరుకునే వారు వీటి వైపు మొగ్గు చూపుతున్నారు.ఐరిష్/బెల్జియన్ లినెన్ (ఇంపోర్టెడ్ లినెన్?తో) తయారయ్యే ప్రీమియం సూట్లు, డిజైనర్ దుస్తుల ధరల రూ. 5 వేలు లేదా ఆ పైన ఉంటున్నాయి

# కోటి జన్మల పుణ్యఫలం అందించే దక్షిణ కాశీ- కడపలోని ఈ మహిమాన్విత శివక్షేత్రం గురించి తెలుసా?




: తనను ఆశ్రయించిన భక్తుల పాపాలు పోగొట్టి ముక్తిని ప్రసాదించే పరమేశ్వరుడు వెలసిన ఎన్నో క్షేత్రాలు పుణ్యక్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. మన సనాతన ధర్మం సర్వాధార చైతన్యమే శివుడిని అంటోంది. సాలెపురుగు, సర్పం, ఏనుగు వంటి మూగజీవాలకు కూడా మోక్షాన్ని ప్రసాదించి శివుడు భోళాశంకరుడయ్యాడు. ఈ సకల చరాచర సృష్టి మొత్తం పరమేశ్వరుడు వ్యాపించి ఉన్నాడు. అజ్ఞానంతో మనమే శంకరుని ఉనికి కనిపెట్టలేక ఆలయాలు నిర్మించి పూజోత్సవాలు జరుపుకుంటున్నాం. అందుకే తన భక్తుల కోసం శివుడు అనేక ప్రాంతాల్లో స్వయంభువుగా వెలిసాడు.

**దక్షిణ కాశీ ఈ క్షేత్రం**

దక్షిణ కాశీగా పేరొందిన కోన మల్లేశ్వరం క్షేత్రం కడప జిల్లా పులివెందుల సమీపంలోని లింగాల మండల పార్నపల్లెలో వెలసి ఉంది. దక్షిణ కాశీగా పేరొందిన ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు కొలువై పూజలందుకుంటున్నాడు. సాధారణంగా శివుని ఆలయాలు తూర్పు ముఖంగా ఉంటాయి. కానీ కోన మల్లేశ్వరం క్షేత్రంలో మాత్రం శివుడు పశ్చిమాభి ముఖంగా వెలసి ఉన్నాడు. ఈ క్షేత్రంలో శివలింగాన్ని కణ్వమహర్షి ప్రతిష్ఠించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**స్థల పురాణం**

పురాణాల ప్రకారం ఈ ప్రదేశంలో కణ్వమహర్షి శివలింగాన్ని ప్రతిష్ఠించి తపస్సు చేసినట్లుగా తెలుస్తోంది. సీతారామలక్ష్మణులు కూడా తమ వనవాస ప్రాంతంలో ఈ క్షేత్రాన్ని దర్శించి పూజలు జరిపినట్లుగా తెలుస్తోంది. కాలక్రమేణా పాండవుల మనవడు, పరీక్షిత్తు మహారాజు కుమారుడైన జనమేజయుడు కోన మల్లేశ్వరం ఆలయాన్ని నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణాన్ని అనుసరించి స్పష్టం అవుతోంది.

**మునులు తపస్సు చేసిన పుణ్య ప్రదేశం**

పూర్వం ఒకానొకసారి ఐదుగురు మునీశ్వరులు తూర్పు నుంచి పడమర వైపుకు ప్రవహించే నదీ తీరంలో తపస్సు చేయాలని భావించి కాలినడకన తిరుమల నుంచి బయల్దేరారు. కడప జిల్లా గండి క్షేత్రం వద్ద పాపాఘ్ని నది తూర్పు నుంచి పడమరకు ప్రవహిస్తుండడంతో వారు ఆ నదీ తీరంలో తపస్సు చేసుకుంటూ అక్కడే ఉన్నారు.

'కోన' కు చేరుకున్న మునీశ్వరులు కాలక్రమేణా జనసంచారం పెరగడంతో మునీశ్వరులు అక్కడ నుంచి కాలిబాటన బయలుదేరి 'కోన' ప్రదేశానికి చేరుకున్నారు. ఆ మునీశ్వరులు ఈ ప్రాంతాన్ని కణ్వమహర్షి, సీతారాములు నడయాడిన పవిత్ర ప్రదేశంగా తమ దివ్యదృష్టితో గుర్తించి అక్కడే తమ తపస్సును కొనసాగించారు.

**శివ సాక్షాత్కారం**

ఒకసారి ఆ మునీశ్వరులకు శివుడు స్వప్నంలో దర్శనం ఇస్తాడు. దాంతో ఆ మునులు తత్పురుష, వాయవ్య, అమోఘ, మృత్యుంజయ, అగ్ని జ్యోత్స్న అనే ఐదు విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ విగ్రహాలు నేటికీ అక్కడ దర్శనమిస్తాయి.

**ఆలయ విశేషాలు**

గర్భాలయంలో శివుడు పశ్చిమాభి ముఖంగా వెలసి భక్తుల పాలిట కొంగుబంగారమై పూజలందుకుంటున్నాడు. ఆలయ ప్రాంగణంలో చాముండేశ్వరి దేవి, పార్వతి దేవి, హనుమంతుడు, దత్తాత్రేయ స్వామి వంటి దేవీ దేవతల ఉపాలయాలున్నాయి. ముందుగా పరమశివుని దర్శించుకున్న అనంతరం భక్తులు ఈ దేవీదేవతలను కూడా దర్శించుకుంటారు.

**పూజోత్సవాలు**

దక్షిణ కాశీగా పేరొందిన కోన మల్లేశ్వరం క్షేత్రంలో కార్తిక మాసంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. అలాగే మాఘమాసంలో వచ్చే నాలుగు సోమవారాలు, మహాశివరాత్రి పూజలు వీక్షించడానికి స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా వేలాది మంది భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.

పరమ పవిత్రం కోనేటి స్నానం

కోన మల్లేశ్వరం క్షేత్రంలో ఉన్న పవిత్ర కోనేటిలో ఉన్న నంది నోటి నుంచి నిత్యం జలప్రవాహం ఉంటుంది. ఈ పవిత్ర కోనేటిలో స్నానం చేసి శివుని దర్శించుకుంటే పంచారామాలు, కాశీ క్షేత్రాన్ని దర్శించిన ఫలితం లభిస్తుందని విశ్వాసం.

**కోటి జన్మల పుణ్యఫలం**

కార్తిక మాసం చివరి సోమవారం రోజు మునీశ్వరులు అదృశ్య రూపంలో వచ్చి ఈ కోనేటిలో స్నానం చేసి పరమశివుని పూజిస్తారని విశ్వాసం. అతి ప్రాచీనమైన, మహిమాన్వితమైన ఈ క్షేత్రాన్ని సందర్శించి శివయ్యకు పూజలు జరిపిస్తే విద్యాప్రాప్తి, వివాహం, ఉద్యోగం, రుణ విమోచనం, సంతానప్రాప్తి కలుగుతాయని విశ్వాసం. అసలు ఈ క్షేత్ర దర్శనమే కోటి జన్మల పుణ్యఫలమని భక్తుల విశ్వాసం.

ఈ మహిమాన్వితమైన క్షేత్రాన్ని దర్శించి మనం కూడా శివయ్య అనుగ్రహాన్ని పొందుదాం.

**ఓం నమః శివాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ విషయం.

# ఆటో దూకుడు- ఈ ఏడాది చిన్న కార్లదే హవా!

ఏప్రిల్ 2026 ముగియడంతో, కార్ల తయారీ సంస్థలు తమ విక్రయ గణాంకాలను విడుదల చేశాయి. హ్యుందాయ్, టాటా, మహీంద్రా, కియా సానుకూల రీతిలో కొత్త ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించాయి. గత నెలలో, దాదాపు అన్ని కార్ల బ్రాండ్లు 2026 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే అమ్మకాలలో గణనీయమైన వార్షిక వృద్ధిని నమోదు చేశాయి. దేశీయ మార్కెట్‌లో టాటా మోటార్స్, మహీంద్రా వరుసగా రెండవ, మూడవ స్థానాలను పటిష్టంగా నిలబెట్టుకున్నాయి. అయితే హ్యుందాయ్ ఈ నెలలో ఇప్పటివరకు తన అత్యుత్తమ ప్రదర్శనతో మహీంద్రాతో ఉన్న అంతరాన్ని తగ్గించుకుంది. మరోవైపు కియా ఇండియా ఏప్రిల్ నెలలో రెండవ తరం కియా సెల్టోస్, సోనెట్‌లకు లభించిన భారీ డిమాండ్?తో కంపెనీ చరిత్రలోనే అత్యధిక హోల్‌సేల్ విక్రయ గణాంకాలను నమోదు చేసింది.1. మారుతి సుజుకి అమ్మకాలు: మొదట మారుతి సుజుకి గురించి మాట్లాడుకుంటే, ఏప్రిల్ 2026లో కంపెనీ దేశీయంగా 187,704 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. ఇది సుజుకి చరిత్రలోనే అత్యధిక నెలవారీ అమ్మకాలు. హ్యాచ్‌బ్యాక్‌లు, సెడాన్‌లు, ఎస్‌యూవీల వంటి వైవిధ్యభరితమైన వాహనాల శ్రేణితో ఈ కార్ల తయారీ సంస్థ విక్రయాల పరంగా మార్కెట్‌లో తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది.కంపెనీకి కాంపాక్ట్, మిడ్-సైజ్ సెగ్మెంట్ అమ్మకాలు 80,659 యూనిట్లుగా ఉన్నాయి. అదే సమయంలో మారుతి "ఆల్టో కె10", "వాగన్ఆర్", "ఎస్-ప్రెస్సో" వంటి చిన్న కార్లు 16,066 యూనిట్ల విక్రయాలకు దోహదపడ్డాయి. మరోవైపు, ఈ నెలలో మారుతి ఇ-విటారా కూడా 2,006 యూనిట్ల విక్రయాలను నమోదు చేసింది. ఇందులో దాదాపు 85 శాతం అమ్మకాలు దాని పెద్ద 61కెడబ్ల్యూహెచ్ బ్యాటరీతో కూడిన వేరియంట్ నుంచే వచ్చాయి.2. టాటా మోటార్స్ అమ్మకాలు: దేశీయ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్



విషయానికి వస్తే, ఏప్రిల్ 2026లో ఈ సంస్థ తన రెండవ స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ సమయంలో కంపెనీ వాహన అమ్మకాల్లో గతేడాదితో పోలిస్తే (ఎమ్‌ఓఎమ్-ఓఎమ్‌ఓఎమ్) 30.5 శాతం వృద్ధి నమోదైంది. ఏప్రిల్ 2025లో 45,199 యూనిట్లుగా ఉన్న అమ్మకాలు ఇప్పుడు దానెక్సాన్, పంచ్ వంటి మోడళ్లకు ఉన్న బలమైన డిమాండ్?తో టాటా మోటార్స్ అమ్మకాలు మరింత ఊపందుకుంటున్నాయి. ఈ మోడల్ మొత్తం ఈవీ (ఎలక్ట్రిక్ వాహనాల) విక్రయాలు 9,150 యూనిట్లుగా నమోదయ్యాయి.3. మహీంద్రా & మహీంద్రా అమ్మకాలు: ఏప్రిల్ 2025లో విక్రయించిన 52,330 యూనిట్లతో పోలిస్తే, ఏప్రిల్ 2026లో మహీంద్రా & మహీంద్రా 56,331 యూనిట్ల దేశీయ అమ్మకాలను నమోదు చేసింది. ఇది గతేడాదితో పోలిస్తే 8 శాతం పెరుగుదలను సూచిస్తుంది. అయితే మార్చి 2026లో విక్రయించిన 60,272 యూనిట్లతో పోలిస్తే, కంపెనీ అమ్మకాలు 6.5 శాతం తగ్గాయి.కంపెనీ గత నెలలోనూ తన మూడో స్థానాన్ని నిలబెట్టుకుంది. టాటా మోటార్స్‌తో దాని అంతరం స్వల్పంగానే ఉంది. దీంతో గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న తీవ్రమైన పోటీ యథాతథంగా కొనసాగుతోంది. ఈ సంస్థ విక్రయాల వృద్ధికి ప్రధానంగా దాని ఎస్‌యూవీ శ్రేణి ఊతమిస్తోంది. ఇందులో మహీంద్రా స్కార్పియో, థార్, ఎక్స్‌యూవీ రేంజ్ వంటి మోడళ్లు అమ్మకాలను ముందుకు తీసుకెళ్తున్నాయి.4. హ్యుందాయ్ మోటార్స్ అమ్మకాలు: దక్షిణ కొరియా వాహన తయారీ సంస్థ హ్యుందాయ్, ఏప్రిల్ 2026లో దేశీయంగా 51,902 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసి, తన నాలుగవ స్థానాన్ని నిలబెట్టుకుంది. హ్యుందాయ్ క్రెటా, వెన్యూ, ఎక్స్టర్ వంటి కీలక మోడళ్లు కంపెనీ అమ్మకాల గణాంకాలలో కీలక పాత్ర పోషించాయి. అంతేకాకుండా, హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్, ఐ20 వంటి హ్యాచ్‌బ్యాక్‌లకు ఉన్న గిరాకీ కూడా స్థిరంగా కొనసాగింది.

గత నెలలో, హ్యుందాయ్ వెన్యూ అద్భుతమైన పెర్ఫార్మెన్స్?ను కనబరిచింది. 12,420 యూనిట్లతో హ్యుందాయ్ చరిత్రలోనే అత్యధిక నెలవారీ దేశీయ అమ్మకాలను నమోదు చేసింది. ప్రధానంగా ఈ మోడల్ ఇటీవల పొందిన 5-స్టార్ భారత్ ఎన్‌సీఏపీ భద్రతా రేటింగ్ కారణంగానే ఇది సాధ్యమైందని హ్యుందాయ్ మోటార్ పేర్కొంది.5. టయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్: టయోటా అమ్మకాల గణాంకాలను క్లావిస్ కూడా మొత్తం విక్రయాలను పెంపొందించడంలో తన వంతు తోడ్పాటును కొనసాగించింది.

# జింబాబ్వేపై భారత్ ఘనవిజయం.

మ్యాచ్‌లో భారత బ్యాటర్లు జింబాబ్వే బౌలర్లపై విరుచుకుపడ్డారు. వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ 81 పరుగుల తుఫాన్ ఇన్నింగ్స్ ఆడగా,

కండరాల నొప్పితో మైదానాన్ని వీడాల్సి వచ్చింది. మైదానం వీడక ముందే ప్రిన్స్ రెండు కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని దెబ్బతీశాడు.




జింబాబ్వేతో జరిగిన రెండో టి20 మ్యాచ్‌లో భారత జట్టు 90 పరుగుల భారీ తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను భారత్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2–0 తేడాతో చేజిక్కించుకుని తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 219 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే జట్టు 17.5 ఓవర్లలో కేవలం 129 పరుగులకే కుప్పకూలిపోయింది. ఇషాన్ కిషన్, తిలక్ వర్మ విధ్వంసంతఈ

యంగ్ సెన్సేషన్ తిలక్ వర్మ 60 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టుకు భారీ స్కోరు అందించారు. వీరిద్దరి వీరబాదుడు వల్లనే టీమిండియా అనుకున్న స్కోరు కంటే ఎక్కువ పరుగులు చేయగలిగింది. భారత్ నిర్దేశించిన 220 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించలేక జింబాబ్వే బ్యాటర్లు వరుసగా వికెట్లు పారేసుకుని ఓటమిపాలయ్యారు. పేసర్ ప్రిన్స్ యాదవ్‌కు గాయం.. మూడో టి20లో మార్పులభారత విజయంలో కీలక పాత్ర పోషించిన యువ ఫాస్ట్ బౌలర్ ప్రిన్స్ యాదవ్ దురదృష్టవశాత్తు గాయపడ్డాడు. తన రెండో ఓవర్ వేస్తున్న సమయంలో రెండో బంతికి

మ్యాచ్ అనంతరం కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ.. ప్రిన్స్ యాదవ్ గాయం కారణంగా ఆదివారం జరగబోయే మూడో, చివరి టి20 మ్యాచ్‌లో భారత తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం ఉందని స్పష్టం చేశాడు. జట్ ప్రదర్శనపై కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ప్రశంసలుమ్యాచ్ ముగిసిన తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ జట్టు సభ్యులపై ప్రశంసల జల్లు కురిపించాడు. "ఇషాన్ కిషన్, తిలక్ వర్మలు అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. ఈ పిచ్‌పై 180 నుంచి 200 పరుగులు చేస్తే చాలు అనుకున్నాం, కానీ మనోళ్లు ఏకంగా 219 పరుగులు చేశారు. ఇది

# రోహిత్ శర్మ రిటైర్మెంట్ వార్తల్లో నిజం లేదు

టీమిండియా మాజీ కెప్టెన్, స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా, మీడియాలో తీవ్రస్థాయిలో ప్రచారం జరుగుతోంది. ఇంగ్లాండ్‌తో లార్డ్స్ మైదానంలో జరిగిన మ్యాచ్ రోహిత్‌కి చివరి వన్డే కానుందంటూ వచ్చిన వార్తలపై బీసీసీఐ స్పందించింది. రోహిత్ శర్మ రిటైర్మెంట్ గురించిన వార్తలన్నీ శుద్ధ అబద్ధాలని, అవన్నీ కేవలం పుకార్లు మాత్రమేనని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పష్టంగా ప్రకటించారు. గతంలో బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా కూడా ఈ వార్తలను ఖండించిన సంగతి తెలిసిందే.

**రాజీవ్ శుక్లా ఏమన్నారంటే?**

ఆగ్రాలో జరిగిన యూపీ టీ20 లీగ్ మినీ వేలం కార్యక్రమంలో పాల్గొన్న రాజీవ్ శుక్లా రోహిత్ శర్మ భవిష్యత్తుపై క్లారిటీ ఇచ్చారు. "రోహిత్ శర్మ మన భారత జట్టులో కీలక సభ్యుడు. ఆయన దేశం తరఫున ఆడటం కొనసాగిస్తారు. మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ప్రస్తుతం రోహిత్ రిటైర్మెంట్ తీసుకునే ఆలోచన లేదా ప్రశ్నే లేదు" అని తేల్చి చెప్పారు. ఈ ప్రకటనతో హిట్‌మ్యాన్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

**విమర్శకులకు బ్యాట్‌తోనే సమాధానం**

తన రిటైర్మెంట్‌పై పుకార్లు షికార్లు చేస్తున్న సమయంలోనే రోహిత్ శర్మ లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌పై 138 పరుగుల చారిత్రాత్మక సెంచరీతో చెలరేగిపోయాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో లార్డ్స్ మైదానంలో వన్డే సెంచరీ చేసిన తొలి భారతీయ క్రికెటర్‌గా రోహిత్ రికార్డులకెక్కాడు. తనను విమర్శిస్తున్న వారికి ఈ విధ్వంసకర శతకంతోనే సమాధానమిచ్చాడు. కాగా, రోహిత్ శర్మ ఇప్పటికే టెస్టులు, టీ20 ఫార్మాట్‌ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

**వదంతులను పట్టించుకోను: రోహిత్ శర్మ**

తనపై వస్తున్న పుకార్లపై రోహిత్ శర్మ స్వయంగా స్పందించాడు. బీసీసీఐకి ఇచ్చిన ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడిన రోహిత్, "బయట ప్రపంచంలో లేదా సోషల్ మీడియాలో తన గురించి ఏం మాట్లాడుకుంటున్నారో తాను అస్సలు పట్టించుకోను. దేశం కోసం, టీమ్ కోసం అత్యుత్తమంగా ఆడటమే నా ముందున్న ఏకైక లక్ష్యం. నన్ను ఎప్పుడూ దేశం కోసం ఆడటానికే ప్రోత్సహించారు, భవిష్యత్తులో కూడా అలాగే ఆడతాను" అని తెలిపాడు.

**రికార్డుల వేటలో హిట్‌మ్యాన్ రోహిత్**

రోహిత్ శర్మ అంతర్జాతీయ వన్డే కెరీర్ ఎంతో ఘనమైనది. ఇప్పటివరకు 288 వన్డే మ్యాచ్‌లు ఆడిన రోహిత్ ఏకంగా 11,895 పరుగులు




సాధించాడు. తన వన్డే కెరీర్‌లో ఇప్పటివరకు 34 సెంచరీలు పూర్తి చేసుకున్నాడు. వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్ల జాబితాలో రోహిత్ శర్మ ప్రస్తుతం మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇంకా ఎన్నో రికార్డులను తిరగరాసే సత్తా తనలో ఉందని ఈ లార్డ్స్ సెంచరీతో రోహిత్ మరోసారి నిరూపించాడు.

# రోహిత్, బాబర్‌ల చెత్త రికార్డును సమం చేసిన సికందర్ రజా

డకౌట్ అయ్యారు. ప్రస్తుతం రజా వీరిద్దరి రికార్డును సమం చేయగా, ఈ జాబితాలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ 8 డక్‌లతో మొదటి స్థానంలో ఉన్నాడు.




భారత్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజాకు వరుస పరాభవాలు ఎదురవుతున్నాయి. రెండో టీ20లో ఐదు పైసల పరుగు కూడా చేయకుండా డకౌట్‌గా వెనుతిరిగిన రజా.. రోహిత్ శర్మ, బాబర్ అజామ్‌ల పేరిట ఉన్న ఒక అత్యంత నిరాశాజనకమైన ప్రపంచ రికార్డును సమం చేశాడు.కెప్టెన్‌గా ఆరో డక్: రోహిత్, బాబర్‌ల సరసన నిలిచిన రజా.. జింబాబ్వే ఆల్ రౌండర్, కెప్టెన్ సికందర్ రజాకు అస్సలు కలిసిరావడం లేదు. హరారే వేదికగా శనివారం జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లోనూ అతడు ఘోరంగా విఫలమయ్యాడు. ప్రిన్స్ యాదవ్ వేసిన పదునైన బౌన్సర్‌ను సరిగ్గా అంచనా వేయలేక డకౌట్‌గా పెవిలియన్ దారిపట్టాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఒక జట్టు కెప్టెన్‌గా సికందర్ రజాకు ఇది 6వ డకౌట్ కావడం గమనార్హం.దీంతో పూర్తి స్థాయి గుర్తింపు ఉన్న ఐసీసీ సభ్య దేశాల కెప్టెన్లలో అత్యధిక సార్లు సున్నా పరుగులకే అవుటైన అవాంఛనీయ రికార్డు జాబితాలో రజా చేరాడు. గతంలో టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ అజామ్‌లు కూడా నాయకులుగా చెరో 6 సార్లు

జిబాబ్వే తరఫున అత్యధిక డక్‌ల రేసులో రజా..భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో డకౌట్ కావడం ద్వారా సికందర్ రజా తన అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో మొత్తం డక్‌ల సంఖ్యను 10కి పెంచుకున్నాడు. జింబాబ్వే క్రికెట్ చరిత్రలో అత్యధిక సార్లు సున్నా పరుగులకే అవుటైన ఆటగాళ్ల జాబితాలో రజా ప్రస్తుతం రెండో స్థానానికి చేరుకున్నాడు.

ఆస్ట్రేలియా పర్యటనతో పాటు స్వదేశంలో ఆడుతున్న మ్యాచ్‌లలోనూ రజా బ్యాటింగ్ ఫామ్ ఆందోళనకరంగా మారింది. జింబాబ్వే తరఫున అత్యధికంగా 11 సార్లు డకౌట్

# రూ.1.02 లక్షల లోపు అత్యుత్తమ మైలేజీనిచ్చే స్కూటర్లు

మీరు ప్రయాణానికి సరసమైన, అందమైన, మంచి మైలేజీ ఇచ్చే స్కూటర్ కోసం చూస్తున్నట్లయితే ఇవి తెలుసుకోవాల్సిందే. మార్కెట్లో ఎన్నో స్కూటర్ కంపెనీలు, వందలాది ఎలక్ట్రిక్ వాహనాలు (జుఎలు) ఉండటంతో ప్రతిరోజూ అనేక కొత్త మోడళ్లు పరిచయం అవుతుండటంతో వాహనదారులు గందరగోళానికి గురవుతున్నారు. ఇలాంటి వాతావరణంలో మీరు ఆఫీసు ఉపయోగం కోసం ఒక వాహనాన్ని కొనాలని చూస్తున్నారా? అయితే ఈ వాహనాల గురించి తెలుసుకోవాల్సిందే. యమహా ఏరాక్స్ 155: ఇది ప్రస్తుతం భారతీయ యువతలో అత్యంత ప్రజాదరణ పొందిన 'పెర్ఫార్మెన్స్ మ్యాక్సీ స్కూటర్'. దీని ఎక్స్–షోరూమ్ ధర సుమారుగా రూ. 1.43 లక్షల నుండి రూ. 1.46 లక్షల వరకు ఉంటుంది. సొగసైన ట్విన్–ాజుణ హెడ్‌లైట్లు మరియు క్లాసీ ఫ్రంట్ డిజైన్‌తో దీని రూపం చాలా స్పోర్టీగా ఉంటుంది. ఆఫీసుకు వెళ్లేవారు దీనిపై ప్రయాణిస్తున్నప్పుడు దీని పదునైన, ప్రత్యేకమైన రూపం రోడ్డుపై ఉన్న ప్రతి ఒక్కరి దృష్టిని నిస్సందేహంగా ఆకర్షిస్తుంది. ఇది 42– 48కిలో మీటర్ల మైలేజీ ఇస్తుందని తెలుస్తోంది. ఈ స్కూటర్‌కు =15లో ఉన్నటువంటి అదే 155ుఎ, లిక్విడ్–కూల్డ్, 4–వాల్వ్ ఇంజన్‌ను అమర్చారు. ఇది 14.75 ఎఫ్త్రజూ పవర్, 13.9 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని ముఖ్య ఫీచర్లలో ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, సింగిల్–ఛానల్ ాదీూతో కూడిన ఫ్రంట్ డిస్క్ బ్రేకులు, బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన డిజిటల్ కన్సోల్ ఉన్నాయి. దీని పెద్ద 14–అంగుళాల అల్లాయ్ వీల్స్, వెడల్పాటి టైర్లు రైడింగ్ చేసేటప్పుడు అద్భుతమైన స్థిరత్వాన్ని అందిస్తాయి.యమహా ఏరాక్స్ 155: ఇది ప్రస్తుతం భారతీయ యువతలో అత్యంత ప్రజాదరణ పొందిన 'పెర్ఫార్మెన్స్ మ్యాక్సీ స్కూటర్'. దీని ఎక్స్–షోరూమ్ ధర సుమారుగా రూ. 1.43 లక్షల నుండి రూ. 1.46 లక్షల వరకు ఉంటుంది. సొగసైన ట్విన్–ాజుణ హెడ్‌లైట్లు మరియు క్లాసీ ఫ్రంట్ డిజైన్‌తో దీని రూపం చాలా స్పోర్టీగా ఉంటుంది. ఆఫీసుకు వెళ్లేవారు దీనిపై ప్రయాణిస్తున్నప్పుడు దీని పదునైన, ప్రత్యేకమైన రూపం రోడ్డుపై ఉన్న ప్రతి ఒక్కరి దృష్టిని నిస్సందేహంగా ఆకర్షిస్తుంది. ఇది 42– 48కిలో మీటర్ల మైలేజీ ఇస్తుందని తెలుస్తోంది. ఈ స్కూటర్‌కు =15లో ఉన్నటువంటి అదే 155ుఎ, లిక్విడ్–కూల్డ్, 4–వాల్వ్ ఇంజన్‌ను అమర్చారు. ఇది 14.75 ఎఫ్త్రజూ పవర్, 13.9 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని ముఖ్య ఫీచర్లలో ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, సింగిల్–ఛానల్ ాదీూతో కూడిన ఫ్రంట్ డిస్క్ బ్రేకులు, బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన డిజిటల్ కన్సోల్ ఉన్నాయి. దీని పెద్ద 14–అంగుళాల అల్లాయ్ వీల్స్, వెడల్పాటి టైర్లు రైడింగ్ చేసేటప్పుడు అద్భుతమైన స్థిరత్వాన్ని బెర్గ్మాన్ స్ట్రీట్ 125: ఇది చాలా సరసమైన 'మాక్సీ–స్టైల్' స్కూటర్. దీని ధర రూ. 1.02 లక్షల నుండి రూ. 1.13 లక్షల మధ్య (ఎక్స్–షోరూమ్) ఉంటుంది. దీని డిజైన్ యూరోపియన్ మాక్సీ స్కూటర్ల నుండి ప్రేరణ పొందింది. ఇందులో పెద్ద విండ్‌స్క్రీన్, వెడల్పాటి



ముందు భాగం, సౌకర్యవంతమైన లెగ్‌రూమ్ ఉన్నాయి. ఆఫీస్ బ్యాగులు, ఇతర అవసరమైన వస్తువులను నిల్వ చేయడానికి సీటు కింద 24.6 లీటర్ల పెద్ద స్టోరేజ్ స్పేస్ ఉంటుంది. ఇది లీటర్‌కు 48 నుంచి 50 కిలోమీట్ల వరకు మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఇది మెరుగైన పనితీరును అందించే 124ుఎ సింగిల్–సిలిండర్ ఇంజన్‌తో పనిచేస్తుంది. ఇది 8.58ూా పవర్, 10.2 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల నగర ట్రాఫిక్‌లో దీనిని నడపడం సులభం అవుతుంది. దీని ఉన్నత శ్రేణి మోడళ్లలో ఇప్పుడు 4.2–అంగుళాల కలర్ ుఖీ డిస్‌ప్లే, బ్లూటూత్ టర్న్–బై–టర్న్ నావిగేషన్, కీలెస్ ఇగ్నిషన్ వంటి ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ఈ స్కూటర్ లీటరుకు సుమారు 55 నుండి 59 కిలోమీటర్ల మంచి మైలేజీని ఇస్తుంది. అందువల్ల ఇది రోజువారీ ఉపయోగం కోసం ఒక పొదుపైన ఎంపిక.

బెర్గ్మాన్ స్ట్రీట్ 125: ఇది చాలా సరసమైన 'మాక్సీ–స్టైల్' స్కూటర్. దీని ధర రూ. 1.02 లక్షల నుండి రూ. 1.13 లక్షల మధ్య (ఎక్స్–షోరూమ్) ఉంటుంది. దీని డిజైన్ యూరోపియన్ మాక్సీ స్కూటర్ల నుండి ప్రేరణ పొందింది. ఇందులో పెద్ద విండ్‌స్క్రీన్, వెడల్పాటి ముందు భాగం, సౌకర్యవంతమైన లెగ్‌రూమ్ ఉన్నాయి. ఆఫీస్ బ్యాగులు, ఇతర అవసరమైన వస్తువులను నిల్వ చేయడానికి సీటు కింద 24.6 లీటర్ల పెద్ద స్టోరేజ్ స్పేస్ ఉంటుంది. ఇది లీటర్‌కు 48 నుంచి 50 కిలోమీట్ల వరకు మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఇది మెరుగైన పనితీరును అందించే 124ుఎ సింగిల్–సిలిండర్ ఇంజన్‌తో పనిచేస్తుంది. ఇది 8.58ూా పవర్, 10.2 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల నగర ట్రాఫిక్‌లో దీనిని నడపడం సులభం అవుతుంది. దీని ఉన్నత శ్రేణి మోడళ్లలో ఇప్పుడు 4.2–అంగుళాల కలర్ ుఖీ డిస్‌ప్లే, బ్లూటూత్ టర్న్–బై–టర్న్ నావిగేషన్, కీలెస్ ఇగ్నిషన్ వంటి ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ఈ స్కూటర్ లీటరుకు సుమారు 55 నుండి 59 కిలోమీటర్ల మంచి మైలేజీని ఇస్తుంది. అందువల్ల ఇది రోజువారీ ఉపయోగం కోసం ఒక పొదుపైన ఎంపిక.

# మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధరలు! తెలుగు రాష్ట్రాల్లో లేటెస్ట్ రేట్లు ఇవే

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో కనిపిస్తున్న అనిశ్చిత పరిస్థితులు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై నెలకొన్న అంచనాలు, డాలర్ మారకం విలువలో మార్పుల ప్రభావంతో పసిడి ధరలు మరోసారి పైకి కదిలాయి. దీంతో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లో బంగారం కొనుగోలు చేసే వారికి స్వల్ప భారం పడుతోంది.తాజా ధరల ప్రకారం 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,32,850గా నమోదైంది. నిన్నటితో పోలిస్తే 10 గ్రాములపై దాదాపు రూ.550 పెరుగుదల నమోదైంది. అదే సమయంలో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ.1,44,930కు చేరగా, గత ధరతో పోలిస్తే సుమారు రూ.600 వరకు పెరిగింది.దేశంలోని ఇతర ప్రధాన నగరాలైన



ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నైల్లో కూడా ఇదే తరహా స్వల్ప పెరుగుదల కనిపించింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో ఆగస్టు డెలివరీ గోల్డ్ కాంట్రాక్టులు దాదాపు 0.4 శాతం లాభంతో ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధరలు స్థిరంగా కొనసాగుతున్నప్పటికీ, భౌగోళిక ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక పరిస్థితులపై ఉన్న ఆందోళనలు ఇన్వెస్టర్లను బంగారం వంటి సురక్షిత పెట్టుబడుల వైపు ఆకర్షిస్తున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.వెండి ధరల్లో మాత్రం పెద్దగా మార్పులు కనిపించలేదు. తెలుగు రాష్ట్రాల్లో ఒక గ్రాము వెండి ధర రూ.235గా ఉంది. 100 గ్రాముల వెండి రూ.23,516కు విక్రయిస్తుండగా, కిలో వెండి ధర రూ.2,35,000 నుంచి రూ.2,45,000 మధ్య కొనసాగుతోంది. స్థానిక పన్నులు, తయారీ ఛార్జీలు, నగరాన్ని బట్టి ధరల్లో స్వల్ప వ్యత్యాసం ఉండొచ్చని వ్యాపారులు పేర్కొంటున్నారు.బంగారం ధరలు గత కొన్ని రోజులుగా హెచ్చుతగ్గులకు లోనవుతున్న నేపథ్యంలో కొనుగోలు చేయాలనుకునే వారు రోజువారీ ధరలను పరిశీలించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఆభరణాల కొనుగోలులో బంగారం ధరతో పాటు మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ వంటి అదనపు ఖర్చులు కూడా ఉంటాయని గుర్తుంచుకోవాలని చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు, డాలర్ బలపడటం లేదా బలహీనపడటం, కేంద్ర బ్యాంకుల వడ్డీ రేట్ల నిర్ణయాలు రానున్న వెండి ధరల దిశను ప్రభావితం చేసే ప్రధాన అంశాలుగా ఉండే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# వావ్.. డీమార్ట్ కంటే తక్కువ ధరలు.. ఈ స్టోర్లలో సూపర్ ఆఫర్స్.. నెలకు మస్త్ పైసల్ ఆదా..



ఇంటికి కావలసిన నిత్యావసర సరుకులు అనగానే మనదేశంలో అందరికీ ముందుగా గుర్తొచ్చేది డిమార్ట్. తక్కువ ధరలకే నాణ్యమైన సరుకులు దొరుకుతాయనే నమ్మకంతో ప్రతి నెలా అక్కడ క్యూ లైన్లలో నిలబడటం అలవాటైపోయింది. అయితే మారుతున్న డిజిటల్ యుగంలో ఆ పరిస్థితి వేగంగా మారుతుంది. మార్కెట్లోకి వచ్చిన పలు కొత్త టెక్నాలజీ యాప్‌లు, మోడరన్ రిటైల్ విభాగాలు ఇప్పుడు డిమార్ట్‌కు గట్టి సవాలు విసురుతున్నాయి. ధరల విషయంలో పోటీ పడటమే కాకుండా కస్టమర్ల సమయాన్ని ఆదా చేసే సరికొత్త వెసులుబాట్లను అందిస్తున్నాయి.

ఆన్‌లైన్ స్టోర్స్‌షాపింగ్ రంగంలో ప్రస్తుతం పెను సంచలనం సృష్టిస్తున్నవి క్విక్ కామర్స్ యాప్‌లు. ఆర్డర్ చేసిన పది నుంచి పదిహేను నిమిషాల వ్యవధిలోనే ఇంటి తలుపు తట్టే బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వంటి యాప్‌లు, నిత్యావసర ఉత్పత్తులపై ప్రత్యేకమైన క్రాష్ డీల్స్‌ను ఆఫర్ చేస్తున్నాయి. సమయం ఆదా కావడంతో పాటు రవాణా ఖర్చులు కూడా మిగులుతుండటంతో చాలా మంది వీటివైపు మొగ్గు చూపుతున్నారు. మరోవైపు జియో మార్ట్ ఏకంగా ఎంఆర్‌పీపై 40 శాతం వరకు ఆఫర్లు ఇస్తూ, ఉచిత డెలివరీతో డిమార్ట్‌కు గట్టి పోటీనిస్తోంది. నాణ్యమైన ఆర్గానిక్ సరుకుల కోసం బిగ్ బాస్కెట్ తమ ప్రైవేట్ లేబుల్ ఉత్పత్తులపై మంచి డిస్కౌంట్లు ఇస్తుండగా.. అమెజాన్ ఫ్రెష్ , ఫ్లిప్‌కార్ట్ గ్రాసరీ పండుగలు, నెలాఖరు ఆఫర్లు, బ్యాంక్ క్యాష్‌బ్యాక్‌లతో కస్టమర్లను ఆకట్టుకుంటున్నాయి.ఆఫ్‌లైన్ స్టోర్స్‌కేవలం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లే కాకుండా నేరుగా వెళ్లి కొనుగోలు చేసే ప్రత్యక్ష స్టోర్లలోనూ అనేక ప్రత్యామ్నాయాలు వచ్చాయి. విశాల్ మెగా మార్ట్‌లో కిరాణాతో పాటు దుస్తులు, హోమ్ అప్లయన్స్ డిమార్ట్ కంటే తక్కువ ధరలకే దొరికే సందర్భాలు ఉన్నాయి. అలాగే రిలయన్స్ స్మార్ట్ బజార్ నిర్వహించే ఒకటి కొంటే ఒకటి ఉచితం ఆఫర్లు మధ్యతరగతి జేబుకు పెద్ద ఊరటనిస్తున్నాయి. ఇక పెద్ద ఎత్తున బల్క్ కొనుగోళ్లు చేసే కుటుంబాలకు మెట్రో హోల్‌సేల్ వంటి చోట్ల దక్కే హోల్‌సేల్ రేట్లు డిమార్ట్ ధరల కంటే తక్కువగా ఉంటున్నాయి.స్మార్ట్ షాపింగ్ఒకప్పుడు తక్కువ ధర అనగానే డిమార్ట్ ఒక్కటే మార్గం అనుకునే పరిస్థితి ఇప్పుడు లేదు. వినియోగదారులు షాపింగ్ చేసే ముందు ఆన్‌లైన్ యాప్‌లలో లభించే కార్డ్ ఆఫర్లు, ఉచిత డెలివరీ కూపన్లతో పాటు ఆఫ్‌లైన్ ఆఫర్లను పోల్చి చూసుకుంటే.. సమయంతో పాటు ప్రతినెల వేల రూపాయల బడ్జెట్‌ను సులువుగా ఆదా చేసుకోవచ్చు.

సోమవారం, జూలై 27, 2026
ప్రజావాణి
తెలుగు డైలీ
15

## బిగ్‌బాస్‌లోకి గోదావరి అమ్మాయి



స్రవంతి పేపకాయల.. ఈ పేరు గురించి ప్రత్యేక చెప్పక్కర్లేదు. ప్రస్తుత సోషల్ మీడియా ప్రపంచంలో తన రీల్స్, కంటెంట్ వీడియోలతో విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించుకుంది ఈ గోదావరి అమ్మాయి. ఇటీవల కొద్దిరోజులుగా ఆమె పేరు నెట్టింట మారుమోగుతుంది. తాజాగా తన లైఫ్ గురించి ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చింది.సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ ఉన్నవారిలో స్రవంతి పేపకాయల ఒకరు. గోదావరి అమ్మాయి అంటూ తన రీల్స్, వీడియోస్ ద్వారా నెట్టింట ఒక్కసారిగా సెన్సేషన్ అయ్యింది. అటు వెబ్ సిరీస్, సినిమాల్లో ఇప్పుడిప్పుడే అవకాశాలు అందుకుంటుంది. అలాగే పలు టీవీ, ఓటీటీ షోలలో పాల్గొని తన మాటలతో, కామెడీ టైమింగ్ తో మరింత పాపులర్ అయ్యింది. తాజాగా స్రవంతి పేపకాయల ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తన లైఫ్, పర్సనల్ విషయాల గురించి పంచుకుంది. తన జర్నీ, సినిమా అవకాశాలు, కంటెంట్ క్రియేషన్, బిగ్ బాస్ రియాల్టీ గురించి ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చింది.సదరు ఇంటర్వ్యూలో మీకు బిగ్ బాస్ ఆఫర్ వచ్చిందా అని అడగ్గా.. "లేదండి.. ఆ బిగ్ బాస్ టైంలో నాకు వేరే షూటింగ్ ఉందండి. ఒకవేళ మధ్యలో ఏమైనా పిలిస్తే ఒక రోజు వెళ్తాను. నాకు ఆఫర్ వచ్చింది " అంటూ చెప్పుకొచ్చింది. మొత్తానికి తనకు బిగ్ బాస్ ఆఫర్ వచ్చిందని.. కానీ ప్రస్తుతం తాను సినిమాలు, వెబ్ సిరీస్ పై దృష్టిపెట్టినట్లు తెలిపింది.స్రవంతి పెపకాయల.. ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో స్వతంత్రంగా వినోదాత్మక రీల్స్ , షార్ట్స్ చేస్తూ ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నారు. తన రీల్స్ ,వీడియోలలో ఆంటీ, పనిమనిషి, వార్డెన్ వంటి వివిధ విశేషంగా అలరించారు.

## డైరెక్టర్ లవర్ చెప్పిందని నా సీన్స్ తగ్గించేశారు.



పూనమ్ కౌర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చేసింది కొన్ని సినిమాలే అయినా తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటుంది పూనమ్ కౌర్. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో చేసిన కొన్ని కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. తన సినీ జీవితానికి సంబంధించిన అనేక తెలియని కోణాలను, వ్యక్తిగత ఆకాంక్షలను పంచుకుంది పూనమ్ కౌర్. నటన రంగంలోకి అనుకోకుండా వచ్చినట్లు తెలిపిన పూనమ్, తన అసలు లక్ష్యాలు, బాలీవుడ్‌లో ఎదురైన చేదు అనుభవాలు, ప్రముఖులతో సమావేశాలు, ఒక సినిమా గురువుతో జరిగిన విచిత్ర సంభాషణ గురించి పంచుకుంది. పూనమ్ కౌర్ మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే సినిమాలపై పెద్దగా ఆసక్తి చూపలేదని తెలిపింది. తన తల్లి పడిన కష్టాలను చూసి, కపిల్ సిబల్ లేదా రామ్ జేత్ మలానీ వంటి ప్రభావవంతమైన లాయర్‌గా మారాలని కలలు కన్నానని ఆమె తెలిపింది.ఒకానొక సందర్భంలో తాను నివసిస్తున్న భవనం తన తండ్రిది అని, ఆయన మరణానంతరం తన తల్లి ఆస్తి కోసం ఏడేళ్లపాటు పోరాడారని గుర్తుచేసుకుంది. లాయర్ కావడానికి ఎన్ఐఎఫ్‌టీ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ), నాల్సార్ (నేషనల్ అకాడమీ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్) ప్రవేశ పరీక్షలు రాశానని, నాల్సార్‌లో అవకాశం వస్తే సినిమా వైపు వచ్చేదాన్ని కాదని ఆమె స్పష్టం చేశారు. నటనను తాను కేవలం "పార్ట్-టైమ్ జాబ్" లాగానే చూశానని చెప్పుకొచ్చింది. అలాగే పూనమ్ కౌర్ బాలీవుడ్‌లో తన మొదటి సినిమా అనుభవాన్ని పంచుకుంది. ఒక పెద్ద ఖాన్ బంధువు తీస్తున్న సినిమాలో హీరోయిన్‌గా అవకాశం వచ్చింది.అయితే, షూటింగ్ సమయంలో తనకు జరిగిన అవమానాలను ఆమె చెప్పుకొచ్చింది. కావాలనే తన సన్నివేశాలను తగ్గించడం, తన మేకప్‌ను మార్చడం, ఒక ప్రత్యేక నటి (దర్శకుడి ప్రియురాలు)కి అనుకూలంగా వ్యవహరించడం వంటివి జరిగాయని ఆమె తెలిపింది. పది రోజుల షూటింగ్ ఆగిపోయిన తర్వాత, దర్శకుడి తీరును నిరసిస్తూ ఆమె ఆ సినిమా నుంచి బయటకు వచ్చేశా.. ఆ సినిమా వివేక్ అగ్నిహోత్రికి చెందినదని ఆమె తెలిపింది. ఆ సమయంలో

## పెళ్లిపై తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా చెప్పిన నందిని రెడ్డి..



తెలుగు సినీ దర్శకురాలు నందిని రెడ్డి ఓ ఇంటర్వ్యూలో తన సినీ కెరీర్, వ్యక్తిగత జీవితంపై అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన మొదటి సినిమా అలా మొదలైంది స్క్రిప్ట్ చెప్పే సమయం నుంచి విడుదలకు దాదాపు ఆరేళ్ల సమయం పట్టిందని, ఈ కాలం తన జీవితంలో అత్యంత కష్టమైన దశ అని ఆమె పేర్కొన్నారు. తన స్నేహితులు డాక్టర్లుగా స్థిరపడి, ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న సమయంలో తాను మాత్రం సినిమా కోసం పోరాడాల్సి వచ్చిందని, అప్పుడప్పుడు తాను తప్పు చేశానా అని కూడా అనిపించేదని నందిని రెడ్డి గుర్తుచేసుకున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడినప్పుడు, స్నేహితులు బిల్లులు కట్టేవారని, తాను పాకెట్ మనీ కోసం వరల్డ్ స్పేస్ కంపెనీలో రేడియో జాకీగా పనిచేసినట్లు తెలిపారు. అప్పుడు నెలకు 20,000 రూపాయలు వచ్చేదని, వాటితో తన టూ-వీలర్ పెట్రోల్ ఖర్చులు పోగా, కొంత మిగిలేదని వివరించారు. అలా మొదలైంది సినిమా కోసం మొదట 5 లక్షల రూపాయలు రెమ్యునరేషన్‌గా ఇచ్చారని, తరువాత తమిళ రైట్స్ అమ్ముడయ్యాక 20 లక్షలు అదనంగా లభించాయని ఆమె చెప్పారు. ఈ డబ్బుతో తన తల్లి పదేళ్ల పాత అప్పును తీర్చినట్లు నందిని రెడ్డి తెలిపారు. అప్పట్లో రౌడీ షీటర్లు ఇంటికి వచ్చి బెదిరించేవారని, సినిమా రిలీజ్ అయిన తర్వాత డబ్బు ఇస్తానని నమ్మకంగా చెప్పి వారిని పంపించేసి, సినిమా హిట్ అయ్యాక నిర్మాత దాము గారి నుంచి డబ్బు తీసుకొని అప్పు తీర్చినట్లు వివరించారు.


## ఇప్పుడు అమ్మ నా పక్కన ఉంటే బాగుండేది.





యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ జంటగా నటించిన లేటేస్ట్ మూవీ చెన్నై లవ్ స్టోరీ. జూలై 24న థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన నేపథ్యంలో శ్రేయాస్ మీడియా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో కథానాయిక శ్రీ గౌరీ ప్రియ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. ఈ విజయం తనకెంతో ప్రత్యేకమని, కొంత భావోద్వేగంగా ఉన్నానని ఆమె తెలిపారు. తన దివంగత తల్లిని గుర్తుచేసుకుంటూ, తన సక్సెస్ తన తల్లి చూసుంటే ఎంతో సంతోషించేవారని పేర్కొన్నారు. అయితే, తన తల్లి తనను చూస్తోందని, ఆమె ఆశీస్సుల వల్లే ఈ పేరు వచ్చిందని గౌరీ ప్రియ అన్నారు. తల్లిదండ్రుల మద్దతు లేకుండా తాను ఏదీ సాధించలేనని, తన తండ్రికి కూడా కృతజ్ఞతలు తెలిపారు."ఇంతటి మంచి పేరు, సక్సెస్ వస్తున్న ఈ సమయంలో మా అమ్మ నా పక్కన ఉండి ఉంటే ఎంతగానో సంతోషించేది. నన్ను ఇలా చూసి ఉంటే ఎంత బాగుండేదో అని చుట్టుపక్కల అందరూ అంటున్నారు. కానీ నాకు తెలుసు.. నా అమ్మ ఎప్పటికీ పైనుంచి నన్ను చూస్తూ ఆశీర్వదిస్తూనే ఉంటుంది" అంటూ భావోద్వేగానికి గురైంది.ఒక అమ్మాయి ప్రేమిస్తే ఎలా ఉంటుందో, ఆమె ప్రేమ గెలిచినా, విఫలమైనా ఆ కోణం నుండి సినిమాను చూపించాలనే ఆలోచన చేసినందుకు రచయిత సాయి రాజేష్‌కి, అలాగే తనను ఎంపిక చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అందమైన కథను అద్భుతంగా డైరెక్ట్ చేసిన రవి నంబూరికి హ్యాట్సాఫ్ చెప్పారు. సహనటుడు కిరణ్ అబ్బవరం గురించి మాట్లాడుతూ, ఒక ప్రేమకథలో రెండు పాత్రల మీద రెండున్నర గంటలు కథను నడిపించడం కష్టమైన విషయమని, కానీ కిరణ్ అద్భుతంగా నటించారని కొనియాడారు. కిరణ్‌లో ఒక మంచి స్నేహితుడిని కనుగొన్నానని, తనను ఎప్పుడూ జాగ్రత్తగా చూసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. సిరి, పూజ, మహేందర్, నవీన్, త్రిగుణ్ సహా చిత్ర యూనిట్‌లోని ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. చివరగా, ఒక తెలుగు అమ్మాయిగా, తన కెరీర్‌లో ఇంత తొందరగా ఇంత మంచి కథ, పాత్ర లభించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని శ్రీ గౌరీ ప్రియ అన్నారు.

## అలాంటి హీరో ఇప్పుడు ఇండస్ట్రీలో అతనొక్కడే..





సినీ నటుడు జగపతి బాబు సినిమాలకు గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రస్తుతం సహాయ నటుడిగా సెకండ్ ఇన్నింగ్స్ లో దూసుకుపోతున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన సుదీర్ఘ కెరీర్, ముఖ్యంగా "రెండో ఇన్నింగ్స్" విజయాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించారు. సినీ పరిశ్రమలో ప్రచారంలో ఉన్న "సెంటిమెంట్లు" అనే భావనను ఆయన ఖండించారు. ఒక నటుడు సినిమాలో ఉంటే అది హిట్ అవుతుంది లేదా ఫ్లాప్ అవుతుంది అని నమ్మడం "రబ్బిష్" అని అన్నారు. జూనియర్ ఎన్టీఆర్ అరవింద సమేత చిత్రంలో తన బసిరెడ్డి పాత్ర గురించి బహిరంగంగా ప్రశంసించిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, ఎన్టీఆర్ నిజాయితీని మెచ్చుకున్నారు. అలాంటి ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇచ్చే హీరోలు చాలా తక్కువని అన్నారు. తన "రెండో ఇన్నింగ్స్"లో లెజెండ్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల ద్వారా విలన్‌గా తాను గుర్తింపు పొందడానికి కారణం, తనను సినిమాలో పెట్టుకోవడం వల్ల కాదని, లక్కీగా బోయపాటి శ్రీను తనకు ఆ క్యారెక్టర్ ఇవ్వడం, ఆ క్యారెక్టరైజేషన్‌లో దమ్ము ఉండటమేనని స్పష్టం చేశారు. ప్రతిదీ తాత్కాలికమేనని, సినీ విజయం ఎల్లప్పుడూ ఒకే నటుడిపై ఆధారపడదని ఆయన చెప్పారు.విలన్‌గా విజయాలు సాధించిన తర్వాత, ఇప్పుడు ప్రధాన పాత్రల్లోకి తిరిగి రావాలనే ఆకాంక్షపై ప్రశ్నించగా, అది ధైర్యం కాదని, తనకంటూ ఒక "నీష్" (చిన్న మూల) వెతుక్కుంటున్నానని వివరించారు. ఎప్పుడూ హీరోల మీద ఆధారపడకుండా, తన మీద తాను ఆధారపడాలని కోరుకుంటున్నానని, అలాంటి చిన్న సినిమాల్లో "హీరో" కాకుండా "మోర్ లీడ్ క్యారెక్టర్" చేయాలని ఆశిస్తున్నానని తెలిపారు. వదలా వంటి చిత్రాల ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకోవాలని చూస్తున్నానని, అయితే క్యారెక్టర్ రోల్స్‌ను కూడా తాను వదులుకోనని అన్నారు. "ఏది వదలను" అంటూ, మంచి కథ, బలమైన కాన్సెప్ట్ ఉన్న పాత్రలకే తన ప్రాధాన్యత అని చెప్పారు.ఈ ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలు, హింస, మరణం వంటివి నేడు కేవలం "ఎంటర్టైన్మెంట్" అయిపోయాయని విచారం వ్యక్తం చేశారు. మనుషుల మధ్య గ్రీడ్, ఈగో, పవర్ కోసం జరిగే పోరాటాలు, చావులను కూడా ప్రజలు నవ్విస్తూ చూస్తున్నారని అన్నారు. నిజమైన బాధ కన్నా యాక్టింగ్ ఎక్కువైందని, ప్రతి ఒక్కరూ యాక్టర్స్‌గా మారిపోయారని ఆయన గమనించారు. సినిమా రంగంలో కూడా వయొలెన్స్, థ్రిల్లర్లు, మర్డర్లు వంటి నెగటివిటీ ఎక్కువగా చూపిస్తున్నారని, అందమైన సినిమాలు, గొప్ప సినిమాలు తక్కువగా వస్తున్నాయని చెప్పుకొచ్చారు.

## ఆ స్టార్ హీరోయిన్ ఈ సీరియల్ నటి వదినా..



బుల్లితెరపై సీరియల్స్ ద్వారా తనదైన ముద్ర వేసిన నటి సుజిత. తెలుగు, తమిళం భాషలలో పలు సీరియల్స్ చేసిన ఆమె.. వదినమ్మగా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. ఇందులో తన సహజ నటనతో కట్టిపడేసింది. నిజానికి సుజిత.. చైల్డ్ ఆర్టిస్టుగా సినిమాల్లోకి అడుగుపెట్టింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన పసివాడి ప్రాణం సినిమాలో బాలనటిగా కనిపించింది. ఆ తర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించింది. చిరంజీవి నటించిన జై చిరంజీవా మూవీలో చిరు చెల్లిగా కనిపించింది. ప్రస్తుతం తమిళంలో పలు సీరియల్స్ చేస్తూ బిజీగా ఉంది. కానీ ఇప్పుడు సుజిత బ్యాగ్రౌండ్ గురించి సోషల్ మీడియాలో తెగ చర్చ నడుస్తుంది. ఆమె అన్న ఇండస్ట్రీలో ఫేమస్ డైరెక్టర్ అని మీకు తెలుసా.. ?.. అవును.. సుజిత అన్న పేరు సూర్య కిరణ్. ఇటీవలే సూర్య కిరణ్ అనారోగ్య సమస్యలతో మరణించారు.
దర్శకుడు సూర్య కిరణ్ భార్య ఒకప్పటి హీరోయిన్ కళ్యాణి. వీరిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కానీ కొన్నేళ్లకే ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకున్నారు. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సుజిత మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే తన అన్నా, వదిన విడిపోయారని తెలిపింది సుజిత. విడాకుల తర్వాత కళ్యాణి సినిమాలకు, సోషల్ మీడియాకు దూరంగా ఒంటరిగా ఉంటున్నారు. కానీ ఒకప్పుడు తెలుగులో ఆమె ఫేమస్ హీరోయిన్. 2000వ దశకంలో హోమ్లీ హీరోయిన్

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com